అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 20-09-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 262 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 14 పేజీలు వెల : 6.50



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఆనంద్‌మహీంద్రా

దేశానికే ఆదర్శం స్కిల్ యూనివర్సిటీ

రాష్ట్ర ప్రభుత్వం తరఫున

రూ.100 కోట్లు కేటాయింపు

నిధుల లోటు లేకుండా కార్పస్ ఫండ్ ఏర్పాటు

పారిశ్రామికవేత్తలదే కీలక భాగస్వామ్యం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ సీఎం విజన్ బాగుంది : ఆనంద్ మహీంద్రా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"ఇంజినీరింగ్ చదివి నైపుణ్యం లేక లక్షలాది మంది సంబంధం లేని వృత్తిలో అరకొర జీతాలతో పని చేస్తున్నారు. చిన్న చిన్న ఉద్యోగాల కోసం సాంకేతిక పట్టభద్రులు తన వద్దకు వచ్చిన సందర్భాలనేకం. ఈ నేపథ్యంలో పరిశ్రమల అవసరాలకు సరిపడే నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దాలనే ఆలోచనలోంచి పుట్టిందే "తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ" ఇందుకోసం 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు కేటాయించాం. దీన్ని దేశానికి ఆదర్శంగా తీర్చి దిద్దే గొప్ప పనిలో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. యూనివర్సిటీ బోర్డుతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, చైర్మెన్ ఆనంద్ మహీంద్రాతో కలిసి హైదరాబాద్‌లోని సచివాలయంలో సమావేశమై భవిష్యత్ ప్రణాళికపై చర్చించారు. యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన యూనివర్సిటీకి నిధుల కొరత లేకుండా పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నామనీ, తమ వంతు సహకారం అందించాలని కోరారు. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి ముందుకొచ్చే వారు, తమ కంపెనీల పేర్లను లేదా దాతల ...13లో

పకడ్బందీగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 5లో..

దౌత్యం వెనుక..!

ఊతమిస్తున్న మోడీ పర్యటనలు | విస్తరిస్తున్న అదానీ సామ్రాజ్యం

ప్రధాని పర్యటనలు, ఆతిథ్యాల తర్వాత వ్యాపార ఒప్పందాలు

తాజాగా కెన్యా, బంగ్లాలో ఎదురు దెబ్బలు



మోడీ ఏ దేశంలో పర్యటించినా లేదా ఏ దేశ అధినేతకు స్వదేశంలో ఆతిథ్యం ఇచ్చినా ఆ వెంటనే కుబేరుడైన అదానీకి వ్యాపార ప్రయోజనాలు చేకూరుతున్నాయి. ప్రధాని దౌత్యం అదానీ సామ్రాజ్య విస్తరణకు ఇతోధికంగా ఉపయోగపడుతోంది. కెన్యా, బంగ్లాదేశ్‌లో ఎదురు దెబ్బలు తగులుతున్నప్పటికీ అదానీ చలించడం లేదు. మోడీ ప్రధాని అయ్యేంత వరకూ విదేశాలలో కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితమైన అదానీ ఇప్పుడు తన వ్యాపారాన్ని బహుముఖంగా విస్తరించుకుంటూ ముందుకు దూసుకుపోతున్నారు. దీనిపై విశ్లేషణ...

న్యూఢిల్లీ : నైరోబీ విమానాశ్రయ నిర్వహణ బాధ్యతలను 30 సంవత్సరాల పాటు అదానీ గ్రూపునకు కట్టబెట్టేందుకు ఉద్దేశించిన ప్రతిపాదిత ఒప్పందాన్ని కెన్యా హైకోర్టు గత వారం సస్పెండ్ చేసింది. మన దేశం వెలుపల అదానీ గ్రూప్ చేపట్టిన తొలి ఎయిర్‌పోర్ట్ వెంచర్ ఇదే. అంతర్జాతీయ విమానాశ్రయ రంగంలో అడుగు పెట్టాలని ఉవ్విళ్లూరుతున్న అదానీ గ్రూపునకు కోర్టు ఆదేశాలు ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. ప్రధాని నరేంద్ర మోడీ దౌత్య యత్నాల అడుగు జాడలను అనుసరిస్తూ వ్యాపార విస్తరణకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోంది. మోడీ ఏ దేశంలో పర్యటించినా లేదా ఆ దేశ నాయకత్వంతో చర్చలు జరిపినా ఆ తర్వాత కొద్ది నెలలకే అదానీ ప్రాజెక్టుల ప్రకటన వెలువడుతోంది. అది పొరుగు దేశమైనా, దూర దేశమైనా...

కెన్యాలో బ్రేక్

ఉదాహరణకు గత సంవత్సరం డిసెంబరులో కెన్యా ప్రధాని మన దేశాన్ని సందర్శించారు. మూడు నెలల తర్వాత...అంటే ఈ ఏడాది మార్చిలో నైరోబీ విమానాశ్రయం ఆధునీకరణ, విస్తరణకు అదానీ గ్రూప్ ప్రతిపాదన సమర్పించింది. జూన్‌లో కెన్యా అధికారులు జాతీయ వైమానిక విధానంలో మార్పులు చేశారు. వాటి ఫలితంగా విమానాశ్రయ పెట్టుబడి ప్రణాళికకు ఆమోదం లభించింది. దీనిని వ్యతిరేకిస్తూ కెన్యా మానవ హక్కుల కమిషన్, బార్ అసోసియేషన్ న్యాయ పోరాటం మొదలు పెట్టాయి. లాభాలు ఆర్జిస్తున్న వ్యూహాత్మక జాతీయ విమానాశ్రయాన్ని ప్రైవేటు సంస్థకు అప్పగించడం సహేతుకం కాదని వాదించాయి. పైగా ఎలాంటి పోటీ బిడ్డింగ్ నిర్వహించకుండానే రహస్యంగా ఈ తంతు నడిపించారని కోర్టు దృష్టికి ...13లో

టాంజానియా టూ వియత్నాం

టాంజానియా నుంచి వియత్నాం వరకూ అదానీ ప్రాజెక్టుల విస్తరణ వెనుక మోడీ దౌత్యం స్పష్టంగా కన్పిస్తోంది. 2017 మార్చిలో మలేసియా ప్రధాని నజీబ్ తన్ రజాక్ భారత్ వచ్చి ప్రధాని మోడీతో రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాల వృద్ధి పైన, భారతీయ సంస్థల వ్యాపార అవకాశాల పైన చర్చించారు. నెల రోజుల ...13లో

ప్రజాస్వామ్యానికి ప్రమాదం

సమాఖ్య వ్యవస్థకు దెబ్బ

ఒకే దేశం ఒకే ఎన్నికను వ్యతిరేకించండి : సీపీఐ(ఎం) పిలుపు



న్యూఢిల్లీ : ఒక దేశం ఒకే ఎన్నిక పేరుతో మోడీ ప్రభుత్వం ముందుకు తెస్తున్న ప్రమాదకరమైన ఎత్తుగడను ప్రజాస్వామ్యం, బహుళత్వం, సమాఖ్యవాదం వంటి వాటికి విలువనిచ్చే పార్టీలన్నీ గట్టిగా వ్యతిరేకించడంతోబాటు, ఐక్యంగా తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పార్టీ పొలిట్‌బ్యూరో గురువారం నాడిక్కడ ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కోవింద్ కమిటీ సిఫారసులను కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. ఇదే గనుక అమలు జరిగితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థ దెబ్బతినిపోతుంది. లోక్‌సభ ఎన్నికతో పాటు నిర్వహించేందుకు వీలుగా కొన్ని శాసన సభల ఆయుష్షును కుదించేలా ఈ ప్రతిపాదనలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఒక వేళ కుప్పకూలితే, అసెంబ్లీని రద్దు చేస్తారు. అప్పుడు ఆ అసెంబ్లీ మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. ఇవన్నీ కూడా రాజ్యాంగంలో నిర్దేశించిన ఐదేండ్ల పదవీ కాలానికి తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రజల హక్కును కాలరాయడమే. అదీకాక, మిగిలిన పదవీకాలానికి సదరు అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలన్న సిఫారసు పలుసార్లు ఎన్నికల నిర్వహణను నివారించడమే ఈ కొత్త పథకం ఉద్దేశమని ఏదైతే ఊదరగొడుతున్నారో అ లక్ష్యాన్నే ఇది దెబ్బతీస్తుంది. మధ్యంతర ఎన్నిక తర్వాత, ఐదేండ్ల పదవీ కాలం ముగింపులో మరోసారి ఎన్నికలు నిర్వహించాల్సి వుంటుందని ఈ కొత్త పథకం చెబుతోంది. అన్ని పంచాయతీలు, మున్సిపల్ సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన సమాఖ్యవాదంపై దాడి తప్ప మరొకటి కాదు. ఇది విపరీతమైన కేంద్రీకరణకు దారితీయడమే గాక, వికేంద్రీకరించబడిన స్థానిక సంస్థల నిర్ణయాధికారాన్ని హరిస్తుంది. పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనేది రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశం. రాష్ట్రాలకు గల ఆ హక్కును ఇది నిరాకరించజూస్తున్నది. భారతదేశానికి గల అపారమైన వైవిధ్యం, వివిధ రాష్ట్రాల్లో వుండే విభిన్నమైన పరిస్థితుల దృష్ట్యా ఇది పూర్తిగా అసంబద్ధమైన ప్రతిపాదన అని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. ఒక దేశం- ఒకే ఎన్నిక అనే భావన ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ మానస పుత్రిక. ఒకే ఒక్క నాయకుడి ఆధ్వర్యంలో నిరంకుశ యూనిటరీ రాజ్యం ఏర్పడాలన్నదే దీని అసలు ఉద్దేశమని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించే ఎలాంటి ప్రయత్నాన్నైనా సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రజాస్వామ్యం, బహుళత్వం, సమాఖ్యవాదం వంటి వాటికి విలువిచ్చే పార్టీలన్నీ ముందుకొచ్చి ఈ ప్రమాదకర ఎత్తుగడను ఐక్యంగా తిప్పికొట్టాలని పొలిట్‌బ్యూరో కోరింది.

ఫెడరల్ స్ఫూర్తిని బలహీనపరుస్తుంది

'జమిలీ'పై కేరళ ముఖ్యమంత్రి పినరయి 5లో..

దాని వెనుక రహస్య ఎజెండా ఉన్నదని విమర్శ

సంఘ్ కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపు

హైడ్రాతో పేదల ఇండ్లు కూల్చొద్దు

వారికి ప్రత్యామ్నాయం చూపాకే నిర్ణయం తీసుకోవాలి

అక్రమ నిర్మాణాల కూల్చివేతలను స్వాగతిస్తున్నాం

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ తేవాలి :

వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

హైడ్రా చట్టం చేయాలి : సారంపల్లి



మాట్లాడుతున్న సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చెరువులు, నాలా స్థలాలతోపాటు బఫర్‌జోన్, ఎల్‌టీఎల్ పరిధిలో చేపట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేయడాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. అయితే ఆ పేరుతో పేదల ఇండ్లను కూల్చొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'చెరువులు, నాలాలను కాపాడే పేరుతో హైడ్రా పేదలను రోడ్డున పడేయొద్దు- పేదల ఆస్తులకు ప్రత్యామ్నాయం చూపాలి' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నర్సిరెడ్డి మాట్లాడుతూ పేదలకు నష్టం ...6లో

కరెంటు చార్జీల భారం తప్పదా?

డిస్కాంల ఆదాయ వ్యయాల మధ్య లోటు రూ.14,222 కోట్లు

- సబ్సిడీల ద్వారా 13,022 కోట్లను సమకూర్చండి
- మిగతా రూ.1,200 కోట్లను పూడ్చుకునేందుకు చార్జీల సవరణ తప్పదు
- ఈఆర్సీకి విద్యుత్ పంపిణీ సంస్థల నివేదిక
- ప్రజలపై భారాలు తప్పవంటున్న నిపుణులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో త్వరలో కరెంటు చార్జీలు భారీగా పెరగనున్నాయా? తద్వారా ఇటు గృహ వినియోగదారులపైనా, అటు పరిశ్రమలపైనా భారాలు తప్పవా? అంటే అవుననే అంటున్నాయి విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కాంలు) నివేదికలు, ప్రతిపాదనలు. మొత్తం మూడు కేటగిరీల్లో చార్జీలను సవరించాలంటూ డిస్కాంల నుంచి ఈఆర్సీకి ప్రతిపాదనలు రావడంతో.. త్వరలోనే విద్యుత్ చార్జీలు పెరగడం ఖాయమనే వాదనలు వినబడుతున్నాయి. ఫలితంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలపై భారాలు పడే అవకాశాలున్నాయి. అయితే మరికొద్ది నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కరెంటు చార్జీల పెంపునకు అనుమతిస్తుందా? లేదా? అన్నది చూడాలి. ఒకవేళ చార్జీలను పెంచితే ప్రతిపక్షాలకు మంచి ఆయుధం దొరికినట్టే. రేవంత్ సర్కార్ కొలువుదీరిన నాటి నుంచి సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు కావటం లేదనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. ముఖ్యంగా రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాల విషయంలో ప్రభుత్వం కొంత అప్రతిష్ట పాలైంది. వీటి విషయంలో రైతులు అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలో ...6లో

పోలీసులకు చిక్కిన జానీ మాస్టర్



గోవాలో అరెస్ట్ 13లో..

టెల్కోలకు షాక్

ఏజీఆర్ బకాయిలు

చెల్లించాల్సిందే : సుప్రీం

కట్టాల్సింది రూ. లక్ష కోట్లకుపైనే



13లో..

దళితులపై దమనకాండ

బీహార్‌లో ఇండ్లు తగలబెట్టిన పెత్తందార్లు

పాట్నా : దళితులపై దమనకాండ ఆగటం లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే కాదు. సంకీర్ణంతో కొలువుదీరిన రాష్ట్రాల్లోనూ అరాచకాలు కొనసాగుతున్నాయి. తాజాగా బీహార్‌లో దళితులపై దారుణం చోటుచేసుకుంది. వారు ...3లో

అక్టోబర్ 2 నుంచి బడులకు దసరా సెలవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల రెండో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలకు దసరా సెలవులుంటాయి. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ అకడమిక్ ...13లో

ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన!

బాత్రూంలోకి వెళ్లినప్పుడు వీడియో తీసేందుకు ప్రయత్నించాడని విద్యార్థినుల ఆరోపణ 5లో..

చర్యలు తీసుకున్న ప్రిన్సిపాల్‌పైనే యాజమాన్యం వేటు

తప్పు చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్ మళ్లీ విధుల్లోకి..

సెయింట్ థామస్ స్కూల్‌లో ఘటన



ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తదితరులు

సాయుధ రైతాంగ పోరాట ఫలితమే

స్వేచ్ఛ పట్ల విశ్వాసం

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి 6లో..



'వీర తెలంగాణ' నాటికను ప్రదర్శిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

ఉత్తేజ భరితంగా తెలంగాణ సాయుధ పోరాట పాటకు

పరిపరిదండాలు

చరిత్రను ఎలుగెత్తుతూ అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ సాగిన కళా ప్రదర్శనలు

ఆలోచింపజేసిన వీరతెలంగాణ వీధినాటిక...ప్రత్యేక ఆకర్షణగా చైతన్య శరధి దాశరథి 6లో..

త్యాగాలవాకిళ్లు, తెలుగు పీపుల్స్ స్ట్రగుల్ ఫర్ ల్యాండ్ అండ్ డ్రీమ్స్ పుస్తకాల ఆవిష్కరణ



బైక్‌ర్యాలీలో సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎస్.వీరయ్య, డీజీ నరసింహారావు, శ్రీనివాస్ తదితరులు

నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులే

సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య 13లో..

ట్యాంక్‌బండ్ మగ్దూమ్ మొహియుద్దీన్ విగ్రహం నుంచి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విగ్రహం వరకు బైక్ ర్యాలీ

ఒకే దేశం- ఒకే ఎన్నికపై కేబినెట్ నిర్ణయమేంది?

- ప్రజలను బీజేపీ తప్పుదోవ పట్టిస్తున్నది : ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'ఒకేదేశం-ఒకే ఎన్నిక'పై కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని దేశ ప్రజలకు వెల్లడించాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ ఎన్నికపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిద్ ఇచ్చిన నివేదికలో అసలు వాస్తవాలే లేవని చెప్పారు. ఎన్నిక విధానంపై దేశంలో ఎవరితో సంప్రదించారో చెప్పాలని ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈఎన్నికపై దేశ ప్రజలకు కేంద్రం ఒక స్పష్టతనివ్వాలని కోరారు. జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి వస్తే 18 సవరణలు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాల్లో ఒకేసారి ఎన్నికలను నిర్వహించలేకపోతున్నామనీ, దేశమంతా ఒకేసారి ఎన్నికల నిర్వహణ ఎలా సాధ్యమని నిలదీశారు. లోక్‌సభలో 362 ఎంపీలు, రాజ్యసభలో 164 ఎంపీల మద్దతు ఇవ్వాల్సిన అవసరముందని చెప్పారు. 14 రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా దీనికి మద్దతునివ్వాలని కోరారు. దేశ ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. 'ఒకే దేశం -ఒకే ఎన్నిక అని చెప్పేందుకు ఈజీగా, వినేందుకు బాగుంది' తప్ప ఆచరణలో అది సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. పెద్దనోట్ల రద్దుపై బీజేపీ ప్రభుత్వం ఇదే విధంగా తొందరపాటు నిర్ణయం తీసుకున్నదనీ, దాని వల్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. ప్రపంచంలో 194 దేశాలున్నాయనీ, కేవలం10 దేశాల్లోనే జమిలి ఎన్నికలు నడుస్తున్నాయని చెప్పారు. లోక్‌సభ పదవీ కాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 83, అసెంబ్లీ పదవీ కాలాన్ని నిర్ణయించే ఆర్టికల్ 172లో మూడేసి సెక్షన్లను ప్రధానంగా సవరించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

హామీల మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

వాకాటి కరుణకు అంగన్ వాడీ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం, ఐసీడీఎస్ మంత్రి, ఐసీడీఎస్ డైరెక్టర్ ఇచ్చిన హామీల మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలనీ, అందు కోసం కొత్త జీవో తక్షణం విడుదల చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునిత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, కోశాధికారి పి.మంగా, ఉపాధ్యక్షులు డి.సునీత, రాష్ట్ర నాయకులు బి.లలిత, బాబాయ్, కె.నర్సమ్మ, ఎస్.లక్ష్మిలు ఐసీడీఎస్ మంత్రి సీతక్క, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. జీవో నెంబర్ 10 ప్రకారం తక్కువ డబ్బులు చెల్లించి ఇంటికి పంపించే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. వరంగల్ జిల్లా ఆర్యా తండాలో మూడవ తరగతి ప్రారంభం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

త్వరలోనే జీవో జారీ చేస్తామని వాకాటి కరుణ చెప్పగా, యూనియన్ నాయకులు జీవో చాలా ఆలస్యమవుతున్నదనీ, 65 ఏండ్లు నిండి ఇంటికి వెళ్లిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

కొత్త జీవో రాక కోసం ఎదురు చూస్తున్న సమయంలో పాత జీవో ప్రకారమే అకౌంట్లలో డబ్బులు వేయడంతో మరింత ఆందోలనకు గురి చేస్తున్నదని తెలిపారు. ఇప్పుడు తక్కువ డబ్బులు పడిన వారికి కొత్త జీవో వచ్చాక మిగిలిన డబ్బులు ఇస్తారా? అని ప్రశ్నించారు. కొత్త జీవో వచ్చాక మిగిలిన డబ్బులు చెల్లిస్తామని కరుణ హామీ ఇచ్చారు. ఐసీడీఎస్ స్వతంత్రంగా ఉంటుందనీ, ప్లే స్కూల్ లాంటిది పెట్టాల్సి వస్తే అంగన్‌వాడీ టీచర్లతోనే నడుపుతామని స్పష్టం చేశారు.

వచ్చే నెలాఖరులోగా నిర్మాణ పనులు ప్రారంబించాలి

- సీఎస్ శాంతి కుమారి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాలల పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ పాఠశాలల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనల ప్రక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూముల కేటాయింపుపై చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్ర బ ుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, బి వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

23న కూరగాయల పెంపకంపై శిక్షణ

- ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మీన్ బాషా వెల్లడి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇంటి ఆవాసాలపై కూరగాయల పెంపకంపై ఈనెల 22న శిక్షణ ఇవ్వనున్నట్టు ఉద్యాన శాఖ డైరెక్టర్ ఎస్. యాస్మీన్ బాషా వెల్లడించారు. కూరగాయల పెంపకంపై ఆసక్తి గల వారికి అర్బన్ ఫామింగ్ పథకం ద్వారా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ఉద్యాన శిక్షణా కేంద్రం రెడ్‌హిల్స్ నాంపల్లి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

కులగణనపై కాంగ్రెస్‌కు నీతులా?

- అధ్యక్ష, ప్రతిపక్ష నేత పదవులను బీసీలకు ఇస్తారా : కేటీఆర్‌కు విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కులగణన విషయంలో కాంగ్రెస్‌కు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీ మంత్రి కేటీఆర్‌కు సూచించారు. బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రతిపక్ష నేత పదవులను బీసీలకు ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్‌లో కీలక పదవులను అనుభవిస్తూ...బీసీలకు అధ్యక్ష పదవి ఇచ్చిన తమకు నీతులు చెబుతావా? అని ప్రశ్నించారు. గురువారం హైదరాబాద్ అసెంబ్లీలోని సీఎల్పీ మీడియా హాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీసీ కుల గణనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, తమకు డెడ్‌లైన్ పెట్టేంత సీన్ కేటీఆర్‌కు లేదని స్పష్టం చేశారు. కులగణనపై తమ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ సర్కారు కట్టుబడి ఉందని చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్షుడిగా కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఉన్నారనీ, మూడు పదవులు ఆ కుటుంబానికేనా? బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT HYDERABAD

O.S. NO. 5071 OF 2023

Between :
ICICI Bank Limited ...Plaintiff
And
Surya Imports and Exports and Another ...Defendants

To,
1. Surya Imports & Exports, Flat No. 2A, Sai Savitri Apartment, Central Excise Colony, Bagh Amberpet, Near Andhra Bank, Hyderabad-500013, Rep. by its Proprietor Goli Surya Kumar
2. Mr. Goli Surya Kumar, S/o. Venkata Satyanarayana Murthy, R/o. Flat No. 2A, Sai Savitri Apartment, Central Excise Colony, Bagh Amberpet, Near Andhra Bank, Hyderabad- 500013

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of money against you before the court of the Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyderabad and the same is posted for your appearance on 23-10-2024. Therefore you are hereby directed to appear before the said court on 23-10-2024 either in person or through an advocate at 10:30 A.M. or else the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
(R.RAJENDRA PRASAD)
Advocate

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

O.A 585 / 2024

BETWEEN:
Union Bank of India, Represented by its Chief Manager, Asset Recovery Branch (ARB), Vijayawada, Krishna District. ...Applicant
AND:
1.Mr. Padala Sai Kiran
2. Mrs. Chopparapu Usha Rani ....Defendants

To,
1) **Mr. Padala Sai KIran,** S/o. Jagannadha Rao, residing at Door No. 40-26-48/3, Sri Ramnagar 1st lane, Benz Circle, Vijayawada-8, Krishna District, Andhra Pradesh and Permanent address Door No. 553/A4, phase5, Janapriya Apartments, Miyapur, Hyderabad, Telangana State-49. **(D1)**
2) **Mrs. Chopparapu Usha Rani,** W/o. Padala Sai Kiran, residing at Door No. 40-26-48/3, Sri Ramnagar 1st lane, Benz Circle, Vijayawada-8, Krishna District, Andhra Pradesh and Permanent address Door No. 553/A4, phase5, Janapriya Apartments, Miyapur, Hyderabad, Telangana State-49. **(D2)**

PAPER PUBLICATION SUMMONS

Whereas the applicant has instituted an application under section 19 of The Recovery of debts due to banks and Financial Institutions Act, 1993 (copy enclosed) against you for Recovery of sum mentioned therein together with current and future interest and other relief's. You are here by summoned to appear and file written statement before this Honourable Tribunal at 10.30 am or at such time immediately thereafter according to the convenience of the Tribunal on **29/10/2024** to answer the claim.

You are directed to collect the OA BOOK on you appearance before the Tribunal.

If you intend to file any documents, you may file the same with a list along with the written statement.

You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.

Take Notice that, in case of default, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Tribunal on this the 19th September 2024 At Visakhapatnam

Signature of the Officer,
Authorised to issue Summons.
Debts Recovery Tribunal
Visakhapatnam

తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
GHMC
వెటరినరీ సెక్షన్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి

టెండర్ ప్రకటన

క్రింద పేర్కొన్న పనులు/ సేవల కొరకు డిప్యూటీ డైరెక్టర్ (వెటరినరీ), సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి వారిచే www.eprocurement.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి.
నిట్ సంఖ్యలు : 03-05/VET/SBZ/GHMC/24 పని యొక్క పేరు : 1) సికింద్రాబాద్ జోన్,జిహెచ్ఎంసి లో ఎబిసి/ఎఆర్ కార్యక్రమం కొరకు ఔషధాలు మరియు వ్యాక్సిన్ సరఫరాకు, (7) నెలల వ్యవధికి., అనగా.. సెప్టెంబర్-2024 నుంచి మార్చి-2025 వరకు, 2024-2025 సంవత్సర కాలానికి. 2) సికింద్రాబాద్ జోన్,జిహెచ్ఎంసి లో ఎబిసి/ఎఆర్వి కార్యక్రమం కొరకు ఫీడ్ మరియు ఇతర పదార్థాల సరఫరాకు, (7) నెలల వ్యవధికి., అనగా.. సెప్టెంబర్-2024 నుంచి మార్చి-2025 వరకు, 2024-2025 సంవత్సర కాలానికి. 3) సికింద్రాబాద్ జోన్,జిహెచ్ఎంసి లో ఎబిసి/ఎఆర్ కార్యక్రమం కొరకు సర్జికల్ ఐటంలు మరియు ఇతర మెటీరియల్స్ సరఫరాకు, (7) నెలల వ్యవధికి., అనగా.. సెప్టెంబర్-2024 నుంచి మార్చి-2025 వరకు, 2024-2025 సంవత్సర కాలానికి **అంచనా వ్యయం :** 1) రూ.30,02,128/-, 2) రూ.38,80,088/-, 3) రూ.30,05,590/- **తేది & సమయం :** 20-09-2024 ఉ.10.30 గం. నుంచి 23-09-2024 సా.05.00 గం. వరకు **పేరు & అధికారి చిరునామా, సెల్ నెం.** : డా॥ కె.చక్రపాణి రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, వెటరినరీ సెక్షన్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి, మొబైల్ నెం. 9989930358

DIPR R.O.No.4300-PP/CL/ADVT/1/2024-25, Dt:19.09.2024 సం/-డిప్యూటీ డైరెక్టర్

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda
నల్లకుంట బ్రాంచ్ : 2-1-460/1, యూనివర్సిటీ రోడ్డు, నల్లకుంట, హైదరాబాద్-500044.
Phone:040-2760 6235, 2766 8010
E-mail: vjnaku@bankofbaroda.com

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

ఏదైతే, ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యాక్ట్,2002 (54ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తోపాటు చదవదగిన రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఋణగ్రహీతయైన **శ్రీ రాము మద్దిపూర్, తండ్రి: రామ చందర్** వారికి తేది:18-06-2024 నాటికి బకాయి ఉన్న మరియు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.**46,85,595.22/-** (రూపాయలు నలభై ఆరు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల తొంభై ఐదు మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) భవిష్య వడ్డీతో పాటుగా తేది:17-06-2024 నుంచి కాంట్రాక్చువల్ వడ్డీ రేటుతో పాటుగా ఖర్చు, చార్జీలు, వ్యయాలను కలుపుకొని నోటీసు ముట్టిన తేది నుంచి **60రోజుల్లోపు** తిరిగి చెల్లించాలని కోరుతూ **19-06-2024 తేదీన డిమాండ్ నోటీసు** పంపించడం జరిగింది.

ఋణగ్రహీత బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా, ఇందుమూలంగా ఋణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి సాధారణంగా దిగువ పేర్కొన్న అధీకృత అధికారి సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఆస్తిని **19, సెప్టెంబర్, 2024** తేదీన తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఋణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్13 సబ్‌సెక్షన్ 8 ప్రకారం [illegible]

స్థిరాస్తికి సంబంధించిన వివరాలు :

ఆస్తికి సంబంధించి మున్సిపల్ నెం.16-11-16/ఎం/4/ఎ యొక్క దక్షిణ భాగం, ప్లాట్ నెం.4ఎ, సర్వే నెం.77 యొక్క భాగం, విస్తీర్ణం 154చ.గ. లేదా 128.74చ.మీ. (మొత్తం విస్తీర్ణం 330చ.గ.) ఓగలగూడ, మూసారాంబాగ్, హైదరాబాద్, తెలంగాణ మరియు హద్దులు: ఉత్తరం: ఇంటి నెం.16-11-16/ఎం/4ఎ యొక్క ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.1, తూర్పు:ఇంటి నెం.16-11-16/ఎం/4బి, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

తేది: 19-09-2024
ప్రదేశం:హైదరాబాద్
చీఫ్ మేనేజర్/ అధీకృత అధికారి

LOYOLA ACADEMY
Old Alwal, Secunderabad-500 010.
A Catholic Christian Minority Institution (Co-Education)
AUTONOMOUS -Approved by AICTE - Affiliated to Osmania University

TS - ICET-2024 COUNSELLING CODE - LOYL/LOYLSF
ADMISSION NOTIFICATION FOR CATEGORY (B) SEATS 2024 - 25

Course	Intake	Course	Intake
MBA	54	M.Sc. Food Technology & Management	06
MCA	18	M.Sc. Food Science & Nutrition	06
		M.Sc. Organic Chemistry	06
		M.Sc. Biotechnology	06
		M.Sc. Data Science	06

The admissions will be made as per TSCHE & OU guidelines
Please contact our college on or before 05-10-2024 between 9:00AM to 4:00 PM on working days Contact No: 040 – 27862363, 27860077.

Dt. 19.09.2024
Sd/-
PRINCPAL

ఫారం నెం.ఐఎన్‌సి-28
(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30కి అనుసరించి)
కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసును ఒక రాష్ట్రం నుండి మరొకదానికి మార్చుట కొరకు ప్రకటన
కేంద్ర ప్రభుత్వం రీజియనల్ డైరెక్టర్ సౌత్-ఈస్ట్ రీజియన్, హైదరాబాద్‌వారి సమక్షంలో
[illegible]

Glamatic Pharmaceuticals Private Limited

తేది: 18-09-2024
ప్రదేశం: కోలికటా
(DIN: 07991728)

यूनियन बैंक / యూనియన్ బ్యాంక్
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) : మెస్సర్స్ సత్య ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ అదవి శ్రీనివాసరావు, తండ్రి : నారాయణమూర్తి, డి.నెం. 27-12-38, ఆలీబాగ్ వీధి, గోల్డెన్ పెవిలియన్ హోటల్ ప్రక్కన, గవర్నర్‌పేట, విజయవాడ – 520002. **అదవి శ్రీనివాసరావు,** తండ్రి : నారాయణమూర్తి, డి.నెం. 1240/102, అనూటెక్స్ దగ్గర, భవానీ నగర్, మల్కాజ్‌గిరి రంగారెడ్డి జిల్లా - 500047. **అదవి శ్రీనివాసరావు,** డి.నెం. 20-3/1-93, జి.ఎఫ్-3, శివసదనం, అయోధ్యానగర్, విజయవాడ – 520003. **శ్రీమతి నంబూరి వెంకట పద్మజ,** భర్త : నంబూరి రమేష్‌బాబు, డి.నెం. 16-11-14, పాపరాజుతోట, రామస్తూపం దగ్గర, చీరాల టౌన్, ప్రకాశం జిల్లా. **శ్రీమతి నంబూరి వెంకట పద్మజ,** భర్త : నంబూరి రమేష్‌బాబు, డి.నెం. 16-11-14, తిమ్మసముద్రం పోస్టు, నగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి నంబూరి వెంకట పద్మజ గారికి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-05-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 29-08-2017**వ అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా [illegible]

09-05-2017 [illegible]

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్ -ఏ : గుంటూరు జిల్లా, పెదకాకాని గ్రామ పంచాయితీ, డి.తా.నెం. 10ఎ, ప్లాట్ నెం. 146 [illegible] **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు **దక్షిణం :** ప్లాట్ నెం. 145, **పడమర:** ప్లాట్ నెం. 167, **ఉత్తరం :** ప్లాట్ నెం. 147

తేది : 09-09-2024
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫారం నెం.14
(రెగ్యులేషన్ 33(2) చూడండి)
రికవరీ ఆఫీసర్-I/II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (డిఆర్‌టి 1)
3వ అంతస్తు, త్రివేడి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001

డిమాండ్ నోటీసు

డెట్స్ & బ్యాంక్రప్టసీ చట్టం, 1993లోని రికవరీ యొక్క సెక్షన్స్ 25 నుండి 28 మరియు ఆదాయ పన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూలు యొక్క రూల్ 2 క్రింద ప్రకటన

ఆర్‌సి/184/2024 02-08-2024

ఇండియన్ బ్యాంక్
వర్సెస్
కృష్ణ ఎంటర్‌ప్రైజెస్ పాయల్

టు,
(సిడి 1) కృష్ణా ఎంటర్‌ప్రైజెస్
పాయల్ దమానీ
అజయ్ దమానీ
ఫ్లాట్ నెం 4, బ్లాక్ నెం 6, హెచ్ఐజి-1, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ 500044.
ఫ్లాట్ నెం 4, బ్లాక్ నెం 6, హెచ్ఐజి-1, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ 500044.
ఇక్కడ కూడా: ఇ.నెం.4-5-709, కుత్బిగూడ, కుత్బిగూడ మస్జిద్ ఎదురుగా, బాడీచౌడి, హిమాయత్ నగర్, హైదరాబాద్-500027.
(సిడి 2) శ్రీమతి పాయల్ దమానీ, భర్త అజయ్ దమాని, వయసు మేజర్, వృత్తి: వ్యాపారం, ఇ.నెం.4-5-709, కుత్బిగూడ, కుత్బిగూడ మస్జిద్ ఎదురుగా, బాడీచౌడి, హిమాయత్ నగర్, హైదరాబాద్-500027.
(సిడి 3) శ్రీ.అజయ్ దమాని, తండ్రి మధో దాస్ దమాని, వయసు మేజర్, వృత్తి: వ్యాపారం, ఇ.నెం.4-5-709, కుత్బిగూడ, కుత్బిగూడ మస్జిద్ ఎదురుగా, బాడీచౌడి, హిమాయత్ నగర్, హైదరాబాద్-500027.
ఇందుమూలంగా గమనించాల్సిందేమనగా మీరు (ఉమ్మడిగా మరియు సమిష్టి/ పూర్తి/ లిమిటెడ్) బకాయిగా ఉన్న మొత్తం రూ.180010 [illegible]

[illegible]

రికవరీ అధికారి
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, హైదరాబాద్ (డిఆర్‌టి-1)

Orchasp Limited
ORCHASP
CIN: L72200TG1994PLC017485
19 & 20, Moti Valley Trimulgherry, Secunderabad - 500015. Telangana. Tel: +91-40-4776 6123 / 6124
Email id: secretarial@orchasp.com website: www.orchasp.com

30వ వార్షిక సర్వసభ్య సమావేశంమరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఆర్చాస్ప్ లిమిటెడ్ కంపెనీ యొక్క వాటాదారుల 30వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) తేది **30,సెప్టెంబర్, 2024, సోమవారం ఉదయం గం.10-30 నిమిషాలకు** వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ఏజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా నిర్వహించబడును. నోటీసులో పేర్కొన్నట్లు వ్యాపార నిర్వహణకు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ), భారత ప్రభుత్వం మరియు సెబీ (ఉమ్మడిగా "సంబంధిత సర్క్యులర్లుగా పేర్కొనబడును) జారీచేయబడిన జనరల్ సర్క్యులర్ నెంబర్లు 14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020 మరియు జనరల్ సర్క్యులర్ నెం.20/2020 తేది.05 మే, 2020 మరియు ఇతర వర్తించు సర్క్యులర్లతో చదవగలదు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015తో చదవదగిన జారీ చేసిన సర్క్యులర్స్‌కు అనుగుణంగా నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా 30వ ఏజిఎం నిర్వహించబడును. విసి/ఓఎవిఎం సౌకర్యం ద్వారా మాత్రమే సభ్యులంతా ఏజిఎంలో పాల్గొనాలి. విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనే సభ్యులంతా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్103 ప్రకారం కోరమ్ ద్వారా పరిగణించి లెక్కన్ చేయబడతారు ("యాక్ట్").

అసాధారణ మరియు ప్రత్యేక వాణిజ్య నిర్వహణలో భాగంగా సమావేశానికి సంబంధించిన నోటీసుతో పాటుగా కంపెనీ యొక్క 31, మార్చి, 2024తో ముగిసిన 2023-24 వార్షిక నివేదికను ఆడిట్ చేసిన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్ (స్టాండ్‌అలోన్ మరియు కన్‌సాలిడేటెడ్), ఆడిటర్స్, డైరెక్టర్ యొక్క నివేదిక, మేనేజ్‌మెంట్ డిస్కషన్ మరియు అనాలిసిస్ రిపోర్టు మరియు కార్పొరేట్ గవర్నెన్స్ రిపోర్టులను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా కంపెనీ/ డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్న ఇ-మెయిల్స్‌కు పంపడం జరిగింది. ఏజిఎం నోటీసుతో పాటు పైన పేర్కొన్న కంపెనీ యొక్క దస్తావేజులను కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.orchasp.com లో మరియు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com లో మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ (సిడిఎస్ఎల్) వెబ్‌సైట్ www.evotingindia.comలో అందుబాటులో ఉన్నాయి.

కంపెనీల చట్టం ,2013లోని సెక్షన్108తో పాటు చదవదగిన కంపెనీల(మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్20 మరియు సవరించబడిన సెబీ (ఎల్&ఓడిఆర్) రెగ్యులేషన్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం మరియు ఎంసిఏ సర్క్యులర్స్ ప్రకారం సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా:

1) ఏజిఎం నోటీసులో పేర్కొన్న విధంగా వాణిజ్య నిర్వహణ అంతా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే అనగా రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా సిడిఎస్ఎల్ సహకారంతో నిర్వహించబడును.

2) కంపెనీలో సభ్యులుగా మారినవారు మరియు ఏజిఎం నోటీసును ఎల్రక్ట్రానిక్ విధానం ద్వారా పొందినవారు మరియు కటాఫ్ తేదీ నాటికి కంపెనీలో వాటాలున్నవారు ఏజిఎం నోటీసులో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా రిమోట్ ఇ-ఓటింగ్‌లో మరియు ఇ-ఓటింగ్‌లో పాల్గొని ఓటు నమోదు చేయవచ్చును.

3) విసి/ ఓఎవిఎం ద్వారా ఏజిఎంకు హాజరయ్యే సభ్యులు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా కంపెనీ యొక్క ప్రతిపాదనపై ఓటు నమోదు చేయనివారంతా ఏజిఎం సమావేశంలో ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేయవచ్చును.

4) ఏజిఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసిన సభ్యులు విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎంలో పాల్గొనవచ్చును కానీ మరోసారి ఓటు నమోదు చేసేందుకు అవకాశం ఉండదు.

5) సభ్యులకు పంపించిన వార్షిక సర్వసభ్య సమావేశానికి సంబంధించిన నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.orchasp.com లో కూడా అందుబాటులో ఉన్నది.

6) ఇ-ఓటింగ్‌కు సంబంధించి సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే ఇ-ఓటింగ్ వ్యవస్థకున్న [illegible] తరుచుగా అడిగిన ప్రశ్నలను ("ఎఫ్ఏక్యూ") పరిశీలించాలి మరియు ఇ-ఓటింగ్ మాన్యుయేల్‌ను సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ www.evotingindia.comవెబ్‌సైట్‌లో సంప్రదించాలి లేదా టోల్‌ఫ్రీ నెంబర్: 1800-21-09911 వద్ద సంప్రదించాలి. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఫిర్యాదుల కోసం శ్రీ నితిన్ కుందర్ (022-62343626) లేదా అశ్వారి కలోఖె (022-62343624) లేదా శ్రీ రాకేష్ దాల్వీ,మేనేజర్ (022-62343611), మేనేజర్, సిడిఎస్ఎల్, 25వ ఫ్లోర్, ఎ-వింగ్, మారాథాన్ ఫ్యూచరెక్స్, మఫత్లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, లోయర్ పారెల్ (ఈస్ట్), ముంబయి- 400 013 లేదా helpdesk.evoting@cdslindia.com ఇ-మెయిల్‌కు అన్ని పనిదినాల్లో సంప్రదించవచ్చును.

7) ఏజిఎం నోటీసులో ఇ-ఓటింగ్‌లో పాల్గొనేందుకు అనుసరించాల్సిన పద్ధతులను సభ్యులు జాగ్రత్తగా చదువుకోవాల్సిందిగా కోరడమైనది.

8) సభ్యులంతా దిగువ సూచనలను గమనించాల్సిందిగా కోరడమైనది:

1	ఇ-మెయిల్ ద్వారా నోటీసు బట్వాడా పూర్తయిన తేది	6,సెప్టెంబర్,2024
2	రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం తేదీ మరియు సమయం:	శుక్రవారం, 27,సెప్టెంబర్,2024 ఉ.గం.10-00
3	రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేదీ మరియు సమయం: ఈ తేదీ మరియు సమయం తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు	ఆదివారం, 29,సెప్టెంబర్,2024, సా.గం.5-00
4	ఇ-ఓటింగ్ కోసం సభ్యుల యొక్క అర్హత నిర్ధారణ కోసం కటాఫ్ తేదీ	20,సెప్టెంబర్,2024
5	వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం)	సోమవారం, 30,సెప్టెంబర్,2024, ఉ.గం.10-30కు వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("ఓఎవిఎం")

బోర్డు ఆదేశాల మేరకు
for **Orchasp Limited**
సం/-
పి.చంద్రశేఖర్
మేనేజింగ్ డైరెక్టర్& సిఎఫ్ఓ,
DIN: 01647212

తేది:05-09-2024
ప్రదేశం : హైదరాబాద్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4బి/1, 5వ అంతస్తు, అరికె గల్లేరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ ఋణగ్రహీత/ సహ-ఋణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (ఋణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టు పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత మరియు సహ-ఋణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే"** మరియు **"ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏమేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 07-10-2024**న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏమేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏమేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు **07-10-2024**న **మ.2.00 గం.**లకు విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54- 15/4బి/1, 5వ అంతస్తు, అరికె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **05-10-2024**న **సా.5.00గం.**ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	ఋణ ఖాతా నెం. మరియు బ్రాంచ్	ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
5.	TCHHL04 53000100 162338, TCHIN04 53000100 171215 & TCHHF04 53000100 177567	శ్రీ. తన్నీరు అనిల్ కుమార్ శ్రీమతి తన్నీరు కవిత	ఋణ ఖాతానెం.TCHHL0453000100162338 క్రింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి మొత్తం రూ.3396502/- మరియు ఋణ ఖాతానెం.TCHIN0453000100171215 క్రింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి మొత్తం రూ.133811/-మరియు ఋణ ఖాతానెం.TCHHF0453000100177567 క్రింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి మొత్తం రూ.2567402/- సరాసరి మొత్తం: రూ.6097715/- & 21-09-2023	రూ. 62,50,000/- (రూపాయలు అరవై రెండు లక్షల యాభై వేలు మాత్రమే)	రూ. 6,25,000/- (రూపాయలు ఆరు లక్షల ఇరవైఐదు వేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.4103/2021 ఆధారంగా శ్రీ.తన్నీరు అనిల్ కుమార్ పేరునగల రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా, వనస్థలిపురం పరిధిలోని తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తొర్రూరు గ్రామంలోని సర్వే నెం.లు 400, 401 మరియు 402 లోని (పూర్తి ప్లింత్ ఏరియా 1202 చ.అ.ల లో) 601 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా మరియు 601 చ.అ.ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా కలిగియున్న 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ప్లాట్ నెం.97 వెస్ట్ పార్ట్ లోగల ఇల్లు (గ్రౌండ్ ఫ్లోర్ +1) మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.97 ఈస్ట్ పార్ట్, పడమర: ప్లాట్ నెం.98, ఉత్తరం: ప్లాట్ నెం.90, దక్షిణం: 25 అ.ల వెడల్పు రోడ్డు.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది. విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం [illegible]

గమనిక: ఇ-వేలం 07-10-2024న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య 10 నిమిషాల పొడిగింపుతో https://bankauctions.in/ ద్వారా చేపట్టబడును. [illegible]

https://www.tatacapital.com/property-disposal.html

ప్రదేశం: తెలంగాణ
తేది: 20-09-2024
సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూపీఎస్సీ విజిల్‌బ్లోయర్

కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల భరతం పడుతున్న అజ్ఞాతవ్యక్తి

- వాస్తవాలు, విశ్లేషణలు, గణాంకాలతో లోపాలు, లొసుగులను బయటపెడుతూ.. అభ్యర్థులకు వాస్తవికతను తెలియజేస్తున్న 25 ఏండ్ల యువకుడు
- 'ఎక్స్' వేదికగా సాహస పోరాటం
- ఉక్కిరిబిక్కిరవుతున్న కోచింగ్ వ్యవస్థ
- బెదిరింపులకు, కాళ్లబేరానికి దిగుతున్న వైనం

భారత్‌లోని అత్యంత కఠినమైన, ప్రతిష్టాత్మకమైన పరీక్షల్లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే ఎగ్జామ్స్ ఒకటి. ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతాధికారులుగా ఎంపికై, సేవ చేయాలనే ఆశ, లక్ష్యం దాదాపు డిగ్రీ పూర్తైన ప్రతి ఒక్కరికీ ఉంటుంది. డిగ్రీ పూర్తయిన వెంటనే ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాల్లోని టాప్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను ఆశ్రయిస్తుంటారు. ముఖ్యంగా, ప్రతి ఏడు వచ్చే యూపీఎస్సీ ఫలితాల్లో ఎంపికైన అభ్యర్థులను చూసి వీరు ప్రేరణ పొందుతుంటారు. ఎన్ని కఠిన పరిస్థితులు ఎదురైనా, చివరి ప్రయత్నం వరకూ కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అనుకుంటారు. అయితే, ఇలా లక్ష్యసాధన సిద్ధించేది కొంత మందికేననీ, లక్షలాది మంది యువత కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, హాస్టళ్లు, పుస్తకాలకే లక్షలాది రూపాయలను కష్టపెడుతున్నాయని ఢిల్లీలోని ముఖర్జీనగర్‌లో ఉండేటువంటి యూపీఎస్సీ విజిల్‌బ్లోయర్ వాదన. వీటన్నిటికీ కారణం.. కోచింగ్‌సెంటర్లు చెప్పే మాటలేనని అంటున్నాడు ఆ అజ్ఞాతవాసి.



న్యూఢిల్లీ : జార్ఖండ్‌కు చెందిన సదరు అజ్ఞాతవ్యక్తి.. ఢిల్లీలోని యూపీఎస్సీ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్స్ హబ్ అయిన ముఖర్జీనగర్‌లో ఉంటాడు. ఈయన నాలుగు సార్లు యూపీఎస్సీ పరీక్షను అటెంప్ట్ చేశాడు. అందరిలాగే ఎంతో ఆశతో యూపీఎస్సీని సాధించాలని వచ్చిన సదరు యువకుడు కొత్త అవతారమెత్తాడు. ముఖర్జీనగర్ కోచింగ్ పరిశ్రమను భరతం పట్టే ఒక విజిల్‌బ్లోయర్‌గా మారాడు. తన వివరాలేవీ బయటకు రాకుండా జాగ్రత్తపడుతూ తన పోరాటాన్ని 'ఎక్స్' వేదికగా కొనసాగిస్తున్నాడు.

సోషల్ మీడియా వేదికగా ఈయన బహిర్గతం చేస్తున్న అంశాల పట్ల ఆందోళనలో ఉన్న అగ్ర కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల సీఈఓలు అజ్ఞాతవ్యక్తిని పట్టుకోవటానికి తీవ్రంగానే శ్రమిస్తున్నారు. సర్వీసులో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లు సైతం ఆయనతో మాట్లాడాలనీ, విలువైన సమాచారాన్ని, పత్రాలను అందించి నిజాలను బయటపెట్టేలా చేయాలనుకోవటం గమనార్హం. విద్యార్థులు కూడా తమ సమస్యలను ఏకరువు పెట్టాలనుకుంటున్నారు.

'ఎక్స్' వేదికగా పోరాటం

ఆ వ్యక్తి ఎవరో కూడా సరిగ్గా తెలియనప్పటికీ.. ఆయన నిర్వహించే ఎక్స్ హ్యాండిల్ 'యూపీఎస్సీ కే లూటరే హై సబ్ ఢిల్లీ మే (యూపీఎస్సీ లూటర్స్ ఆఫ్ ఢిల్లీ)'ను మాత్రం యూపీఎస్సీ అభ్యర్థులు, విద్యార్థులు ఫాలో అవుతున్నారు. యూపీఎస్సీ, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, ఎంపికవుతున్న అభ్యర్థులు, వారి నేపథ్యం, కొంత మంది ప్రముఖ అధ్యాపకులు అభ్యర్థులను ప్రభావితం చేస్తున్న తీరు.. ఇలా దాదాపు ఏడాది నుంచి అన్ని అంశాల పైనా పోస్ట్‌లను పెడుతున్నాడు సదరు అజ్ఞాతవ్యక్తి. "కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, టీచర్లు అభ్యర్థులను తప్పుదారి పట్టిస్తున్నాయి. ఇందులో.. పరీక్షల్లో విజయం సాధించి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూ యెన్సర్లుగా మారినవారి హస్తం కూడా ఉన్నది. యూపీఎస్సీ ఆశా వాహులను ప్రతి ఒక్కరూ దోపిడీ చేస్తున్నారు. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లకు తమ కోర్సులను అమ్మాలనుకుంటాయి. టీచర్లు పాపులర్ కావాలనుకుంటారు. ఇందుకోసం వారు అభ్యర్థులకు నకిలీ ప్రేరణను కల్పిస్తారు. ఎంపికైన అభ్యర్థులు కూడా ఇదే విధంగా చేస్తారు. ఐఏఎస్ అధికారులు కావటం కోసం ప్రతిదీ ఆశావాహులు వదులుకుంటారు. కానీ, వారిని 'కస్టమర్లు'గానే ట్రీట్ చేస్తారు. మమ్మల్ని(అభ్యర్థులను) ఎవరూ లెక్క చేయరు" అని సదరు వ్యక్తి తెలిపాడు.

'అప్రమత్తత అవసరం'

ప్రకటనల్లో కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, టీచర్లు ఇచ్చే ప్రకటనలు, సందేశాలు చూసి అభ్యర్థులు మోసపోతున్నారని ఆ వ్యక్తి అన్నాడు. దీంతో దేశ యువత తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నదని అంటున్నాడు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాడు. యూపీఎస్సీ పరీక్షను రాయటానికి ఆరు సార్లు ఉన్న అవకాశాన్ని మూడు సార్లకు కుదించాలనీ, వయసును కూడా 26 ఏండ్లకు తగ్గించాలని ఆ అజ్ఞాత వ్యక్తి సూచిస్తున్నాడు. ఇకనైనా కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, కొందరు టీచర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పే మాటల పట్ల అప్రమత్తత అవసరమని సూచిస్తున్నాడు. కాగా, ఈ అజ్ఞావ్యక్తి ఒంటరి పోరాటానికి కొందరు బాసటగా నిలుస్తుంటే, అనేక మంది అభ్యర్థులను ఆలోచనకు గురి చేస్తున్నాయి.

బెదిరింపులు.. లీగల్ నోటీసులు.. లంచాలు

ఇక టార్గెట్ చేసే విషయంలో ఎవరనేది ఈయన చూడడు. ఎంతటిస్థాయి వారినైనా విమర్శిస్తూ, పోస్ట్‌లను పెడుతుంటాడు. ఈ క్రమంలో తనకు మద్దతుగా మెసేజ్‌లతో పాటు బెదిరింపులు, పరువునష్టం కేసులూ వచ్చాయని వివరించాడు. కోచింగ్ సంస్థల నుంచి లీగల్ నోటీసులు వచ్చాయని పేర్కొన్నాడు. అయితే, ఈ విషయాలకు తానేమీ భయపడబోననీ, తాను రాస్తున్నది ప్రజలు చదువుతున్నారన్నదే వారి(కోచింగ్ సంస్థలు) భయమని అన్నాడు. కొన్ని సంస్థలు తనకు లంచం కూడా ఇవ్వజూపినా.. తాను మాత్రం లొంగలేదని వివరించాడు.

నిరసన గొంతుకగా నిలిచిన 'ఎక్స్' అకౌంట్

"తొలుత ఈ పేజీని నేను ఒక్కడినే ప్రారంభించాను. ఆ తర్వాత నలుగురైదుగురు నాకు తోడయ్యారు. అయితే, మేము మా గుర్తింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలి" అని అజ్ఞాత వ్యక్తి వివరించాడు. ఈ ఏడాది జులైలో రాజిందర్‌నగర్ బేస్‌మెంట్‌లో వరద సంభవించి ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మరణించిన విషయం విదితమే. దీనిపై నిరసనగళాన్ని వినిపించే ఆయుధంగానూ ఇతని 'ఎక్స్' ఖాతా ఆ సమయంలో ఉపయోగపడటం గమనార్హం. ఆ సమయంలో చనిపోయిన అభ్యర్థికి సంబంధించిన ఒక చిన్న ఘటనను వివరిస్తూ చేసిన పోస్ట్‌కు ఏడు లక్షల మంది కంటే ఎక్కువ మందిని రీచ్ అయింది. 7,500 లైక్‌లు, 2600 రీపోస్ట్‌లు కూడా వచ్చాయి. ప్రస్తుతం అతని ఎక్స్ అకౌంట్‌కు 21వేల కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు కలిగి ఉండటం గమనార్హం.


ఇంగ్లీషు మీడియం నేపథ్యం.. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నుంచే ఎక్కువ

హిందీ మాధ్యమం కంటే ఇంగ్లీషు మీడియం నుంచి వచ్చినవారే ఎక్కువ మంది యూపీఎస్సీని ఏలుతున్నారని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్ఎన్ఏఏ) సమాచారాన్ని ఉటంకిస్తూ అతని ఎక్స్ హ్యాండిల్ ఒక పోస్ట్‌ను చేసింది. హిందీ మీడియం వారి సక్సెస్ రేటు తక్కువగా ఉన్నదని వివరించాడు. ఇక రాష్ట్రాల యూనివర్సిటీల కంటే జేఎన్‌యూ, డీయూ, ఐఐటీలు వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నుంచి వచ్చినవారే సివిల్స్‌కు ఎంపికవుతున్నట్టు పేర్కొన్నాడు. ఆంగ్ల భాషపై పట్టు చాలా అవసరమనీ, తాను తన స్వంత ఊరికి వెళ్లినపుడు తన బంధువులకు ఇదే చెప్పానని వివరించాడు.

---

21 నుంచి అమెరికాలో మోడీ పర్యటన

ట్రంప్‌తో భేటీ వుందా ?



న్యూఢిల్లీ : ఈ నెల 21 నుండి 23వరకు ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. ఆ సమయంలో ప్రధాని షెడ్యూల్ వివరాలను విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ గురువారం మీడియాకు వెల్లడించారు. క్వాడ్ సదస్సుకు హాజరవడం కోసం ప్రధాని మోడీ నేరుగా డెల్వర్‌లోని విల్మింగ్టన్‌కు వెళతారని మిస్రీ తెలిపారు. అంతకుముందు ఐక్యరాజ్య సమితి సదస్సుకు హాజరయ్యేందుకు న్యూయార్క్ వెళతారు. అక్కడ ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. టెక్ సిఇఓలతో సమావేశాలు జరుపుతారు.

వివిధ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ పర్యటనా సమయంలో మోడీ, తాను భేటీ అవుతామని రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. కానీ మిస్రీ దానికి సంబంధించి ఎలాంటి ధృవీకరణ ఇవ్వలేదు. అమెరికాలో పలు సమావేశాలకు మోడీ హాజరుకావాల్సి వుందని,అయితే అవన్నీ నిర్ధారణ అయిన తర్వాత తాను మరిన్ని వివరాలు ఇవ్వగలనని మిస్రీ తెలిపారు.

దళితులపై దమనకాండ

(మొదటిపేజీ తరువాయి)

నివసిస్తున్న కాలనీలో పెత్తందార్లు విధ్వంసం సృష్టించారు. నవాడా జిల్లా, ముఫస్సిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణనగర్ గ్రామంలో ఈ ఘటన జరిగింది. అయితే దీని వెనుక ల్యాండ్ మాఫియా శక్తులే ఉన్నాయని, వారే ఈ దారుణానికి ఒడిగట్టారని స్థానికులు చెబుతున్నారు. ఇండ్లకు నిప్పుపెట్టడంతో పాటు గాల్లో పలు రౌండ్లు కాల్పులకూ దుండగులు తెగబడినట్టు తెలుపుతున్నారు. భూవివాదాల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్టు తమ ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు చెప్పారు. దుండగలను పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టినట్టు, ఇప్పటి వరకూ మొత్తం 15 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో భారీగా పోలీసులను మోహరించారు.



సీనియర్ పోలీసు అధికారులు గ్రామంలోనే మకాం వేశారు. నవాడా జిల్లా ఎస్పీ అభినవ్ ధీమాన్ ఈ ఘటన గురించి మాట్లాడుతూ బుధవారం రాత్రి 7:15 గంటల సమయంలో తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. ప్రాణనష్టం జరిగినట్టు సమాచారం లేదని, ప్రధాన నిందితుడు నందు పాశ్వాన్‌తో సహా 11 మందిని అరెస్టు చేశామని చెప్పారు. గురువారం మరో నలుగురిని అరెస్టు చేశారు. అలాగే మూడు దేశీయ పిస్టల్స్, కొన్ని ఖాళీ కాట్రిడ్జ్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటనపై ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఘటనా స్థలాన్ని సందర్శించి, ఈ కేసు విచారణను స్వయంగా పర్యవేక్షించాలని అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (శాంతిభద్రతలు) అను ఆదేశించారు. ఈ ఘటనను ప్రతిపక్షాలు కూడా తీవ్రంగా ఖండించాయి. 'మోడీ, నితీశ్ పాలనలో బీహార్‌లో మంటలు చెలరేగుతున్నాయి.

కోల్‌కతా జూనియర్ వైద్యుల

ఆందోళన విరమణ

కోల్‌కతా: హత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన కోల్‌కతా వైద్య విద్యార్థులు ఆందోళన విరమించారు. శనివారం నుంచి విధుల్లో చేరుతామని ప్రకటించారు. రెండు రోజుల క్రితం సీఎం మమతా బెనర్జీ నివాసంలో జూనియర్ వైద్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లకు మమత అంగీకరించారు. కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను బదిలీ చేశారు. నూతన కమిషనర్‌గా మనోజ్ కుమార్ వర్మను నియమించారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెల్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి పోస్టుల నుంచి తొలిగించనున్నట్టు ప్రకటించారు. అనంతరం రెండో విడతగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్‌తో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లలో ప్రభుత్వం చాలా వాటిని నెరవేర్చడంతో వైద్య విద్యార్థులు ఆందోళన బాట వీడారు.

సందీప్ ఘోష్ పేరు తొలగించిన మెడికల్ కౌన్సిల్

ఆర్‌జి కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ పేరును పశ్చిమ బెంగాల్ మెడికల్ కౌన్సిల్ తన రిజిస్టర్ల నుంచి గురువారం తొలగించింది. ఆర్‌జి కర్ ఆసు పత్రిలో హత్యాచారం కేసులో వివిధ ఆరోపణ లతో సందీప్ ఘోష్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ నెల 14న హత్యాచారం కేసులో సీబీఐ సందీప్ ఘోష్‌ను సీబీఐ అరెస్టు చేసింది. అంతకు ముందు ఆసుపత్రిలో ఆర్థిక అక్రమాల కేసులో అరెస్టు చేసింది. ఈ నెల 6న సందీష్ ఘోష్‌కు మెడికల్ కౌన్సిల్ షోకాజ్ నోటీసు జారీ చేసింది. నోటీసు జారీ చేసిన 13 రోజుల తరువాత కూడా సందీష్ ఘోష్ నుంచి ఎలాంటి వివరణ రాకపోవ డంతో తమ కౌన్సిల్ నిర్వహించే మెడికల్ ప్రాక్టీసనర్ రిజిస్టర్ నుంచి సందీష్ ఘోష్ పేరు తొలగిస్తున్నట్టు బెంగాల్ మెడికల్ కౌన్సిల్ గురువారం ఒక ప్రకటనలో తెలి పింది. బెంగాల్ మెడికల్ చట్టం 1914లోని సెక్షన్ 25(ఎ), సెక్షన్ 37(3) ప్రకారం సందీప్ ఘోష్ పేరు తొలగించినట్టు స్పష్టం చేసింది.

భరత్ జైన్..

ప్రపంచ సంపన్న యాచకుడు

నికర విలువ రూ.7.5 కోట్లు మాత్రమే..!

ముంబయిలో రూ.1.2 కోట్ల విలువ చేసే ఫ్లాట్

40 ఏండ్లుగా భిక్షాటన

ముంబయి : ప్రపంచ సంపన్న యాచకుడిగా భరత్ జైన్(54) నిలిచాడు. ఆయన నికర విలువ రూ.7.5 కోట్లు. దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో నివసిస్తున్న భరత్ జైన్.. గత 40 ఏండ్లుగా యాచిస్తున్నాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ రైల్వే స్టేషన్ (సీఎస్ఎంటీ), ఆజాద్ మైదాన్ వంటి కీలక ప్రదేశాల్లో ఆయన యాచిస్తూ ఉంటాడు. ఆయన రోజువారి సంపాదన రూ.2000 నుంచి రూ.2500 మధ్య ఉంటుంది. పూర్తి అంకితభావంతో పని చేసే ఒక ఉద్యోగిలానే, ఆయన రోజుకు పది నుంచి 12 గంటలు శ్రమిస్తుంటాడు. ఈ క్రమంలో ఆయన సెలవులు కానీ, విరామాలు కానీ ఏవీ తీసుకోకపోవటం గమనార్హం.

భరత్ జైన్‌కు ముంబయిలోని పరెల్‌లో రూ.1.2 కోట్లు విలువ చేసే ఒక 2బీహెచ్‌కే ఫ్లాట్ కూడా ఉన్నది. ఆయన తన భార్య, ఇద్దరు కుమారులు, సోదరుడు, తండ్రితో కలిసి నివసిస్తుంటాడు. ఆయన తన ఇద్దరు కుమారులను ఒక పేరున్న కాన్వెంట్ స్కూల్‌లో చేర్పించాడు. వారు తమ విద్యనూ పూర్తి చేశారు. ఆయన ఇతర కుటుంబసభ్యులు ఒక స్టేషనరీ స్టోర్‌ను నడుపుతున్నారు. థానేలో భరత్ జైన్‌కు రెండు దుకాణాలు ఉన్నాయి.

యాచించటాన్ని ఆయన ఆస్వాదిస్తాడనీ, తన జీవనశైలిని వదులుకోవాలనుకోడని భరత్‌జైన్ కుటుంబీకులు తెలిపారు. తాను భిక్షాటనను అవసరంగా కాకుండా ఇష్టంతో చేస్తానని భరత్ జైన్ చెప్పటం గమనార్హం. తాను దురాశపరుడిని కాననీ, తరచూ ఆలయాలకు, చారిటీలకు డబ్బును దానం చేస్తానని తెలిపాడు. యాచకులలో సంపన్నుడిగా ఇంతమేర పోగుచేసుకున్నది భరత్ జైన్ ఒక్కడు మాత్రమే కాదు. ఈ జాబితాలో చాలా మందే ఉన్నారు. వీరిలో శంభాజీ కలే (రూ.1.5 కోట్లు), లక్ష్మిదాస్ (రూ.1 కోటి) వంటి వారు భిక్షాటనతో కోటీశ్వరులయ్యారు.



నేటినుంచి ఐసెట్ తుదివిడత కౌన్సెలింగ్

22 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఐసెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. గురువారం ఆన్‌లైన్‌లో ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉంటుందనీ, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించేందుకు అవకాశముందని తెలిపారు. శనివారం ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని వివరించారు. శనివారం నుంచి ఈనెల 22 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని పేర్కొన్నారు. 25న సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఇతర వివరాల కోసం https://tgicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

23న యూట్యూబ్ ఛానల్స్ అక్రెడిటేషన్లపై రౌండ్‌టేబుల్ కె శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'యూట్యూబ్ ఛానల్స్-అక్రిడిటేషన్లు' అనే అంశంపై 23న రౌండ్ టేబుల్ సమావేశాన్నిబేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్‌లో నిర్వహించనున్నట్టు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇచ్చేందుకు విధివి ధానాలు, అనుసరించాల్సిన నియమ నిబంధనలు సమావేశంలో చర్చించనున్నట్టు పేర్కొన్నారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపు, తదితర అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు. ఎడిటర్లు, సీనియర్ జర్నలిస్టులు,సమావేశంలో పాల్గొని తగిన సూచనలు ఇవ్వాలని కోరారు.

రోజూ ఓ సాహసమే..

వ్యవసాయం కోసం వాగు దాటాల్సిందే..

వాగు అవతల 300 ఎకరాల్లో సాగు

- శివసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు
- ఏడేండ్లుగా ఇవే తిప్పలు
- డ్రమ్ముల పడవల్లో ప్రయాణం
- బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరుతున్న రైతులు

వికారాబాద్ జిల్లా నాగసముందర్ రైతుల క'న్నీటి' కష్టాలు



నవతెలంగాణ-తాండూరు

అక్కడ పంట సాగు చేయడం సాహసంతో కూడుకున్న పనే. ఆ పంట పొలాలకు చేరాలంటే భగీరథ ప్రయత్నం చేయాల్సిందే. వాగు అవతల ఉన్న పంట పొలాలకు వెళ్లేందుకు నిత్యం వాగులో రైతులు యుద్ధమే చేస్తున్నారు. ఏడేండ్లుగా ఇవే కష్టాలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. డ్రమ్ములతో పడవలు తయారు చేసుకుని వాగు దాటాల్సిన పరిస్థితి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ రైతులు పడవ ప్రయాణం సాగిస్తున్నారు. ఇదంతా వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలోని నాగసముందర్ గ్రామ రైతులు పడుతున్న కష్టాలు. వాగుపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలని అనేక సార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో గ్రామసమీపంలోని కాక్రవేణి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. నాగసముందర్ రైతుల వాగు కష్టాలపై కథనం.

యాలాల మండలంలోని నాగసముందర్ గ్రామానికి చెందిన 70 కుటుంబాలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. నాగసముందర్ గ్రామం మీదుగా కాక్రవేణి నది ప్రవహిస్తోంది. ఈ నదికి అవతలి వైపు ఉన్న ప్రాంతంలో రైతులు వ్యవసాయం చేస్తారు. సుమారు 300 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. వరి, పత్తి, కంది, పల్లి, వివిధ పంటలు సాగవుతాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో శివసాగర్ ప్రాజెక్టులో బ్యాక్ వాటర్ నిండింది. దాంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాగు అవతలున్న పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

డ్రమ్ము పడవల్లో ప్రయాణం

నిత్యం వాగు దాటేందుకు ఇబ్బందులు పడుతున్నా రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు రైతులు వినూత్న ఆలోచనతో డ్రమ్ము పడవను తయారు చేసుకున్నారు.

ప్రస్తుతం ఈ పడవలోనే రైతులు పొలాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నారు. తక్కువ మంది మాత్రమే ఈ డ్రమ్ము పడవలో ప్రయాణం చేసే వీలు ఉంది. అయితే వాగులో ప్రయాణించే సమయంలో ఎప్పుడూ ఏం జరుగుతుందో అని ఆందోళనతోనే రైతులు ఉన్నారు.

ఈ సమస్య తీరాలంటే పాలకులు స్పందించి వాగుపై బ్రిడ్జి లేదా నడిచేందుకు వీలుగా ట్రాక్ అయినా నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

నాయకులు ఆలోచన చేయాలి



రైతుల కష్టాలు తీర్చేందుకు ప్రభుత్వం వాగుపై బ్రిడ్జి నిర్మిస్తే బాగుంటుంది. రోజూ వ్యవసాయం కోసం నీటిలో తడుస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులందరికీ చెబుతున్నా తమకష్టాలు తీరుస్తామని మాట ఇస్తారు.. గెలిచినాక పట్టించుకోరు. ఇప్పటికైనా రైతుల పక్షాన నాయకులు ఆలోచన చేయాలి. మా కష్టాలను తీర్చాలి.

- చంద్రయ్య, రైతు


ట్రాక్ ఏర్పాటు చేయాలి



వాగుపై రైతులు నడిచేందుకు ట్రాక్ ఏర్పాటు చేయాలి. వర్షాకాలంలో పంటల సాగు కోసం వాగు దాటక తప్పడం లేదు. రోజూ నీటిలో తడుస్తూ వెళ్తున్నాం. ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతోందో అనే ఆందోళన కలుగుతోంది.

- వీరేందర్, యువ రైతు

కష్టాలు తప్పడం లేదు



పంటల సాగు కోసం రోజూ కష్టాలు తప్పడం లేదు. వర్షాలతో పంటలు నీట మునుగుతున్నాయి. అదేవిధంగా సాగు చేసుకునేందుకు పొలానికి వెళ్లాలన్నా వాగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. రైతుల మేలు కోసం ట్రాక్ లేదా బ్రిడ్జి ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- రుస్తుం, రైతు

ఉక్రెయిన్‌కు భారత ఆయుధాలు !

- దారిమళ్లించిన యురోపియన్ దేశాలు
- రష్యా నిరసనలు, పట్టించుకోని భారత్

న్యూఢిల్లీ : భారత ఆయుధ తయారీదారులు విక్రయించిన ఫిరంగి గుళ్లను యురోపియన్ వినియోగదారులు ఉక్రెయిన్‌కు మళ్ళించారు. ఈ విషయంలో రష్యా నుండి నిరసనలు వ్యక్తమైనా వాణిజ్య కార్యకలాపాలు నిలుపుచేసేందుకు భారత్ ప్రయత్నించలేదని 11మంది భారత, యురోపియన్ ప్రభుత్వ అధికారులు, రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. వాణిజ్యపరంగా అందుబాటులో వున్న కస్టమ్స్ డేటాను విశ్లేషించి రాయిటర్స్ కూడా దీనిపై విశ్లేషణ చేసింది. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దతుగా ఇలా ఆయుధాలు బదిలీ చేయడమనేది ఏడాదికి పైగా సాగుతోందని కస్టమ్స్ డేటాలో వెల్లడైంది. భారత ఆయుధ ఎగుమతుల నిబంధనల ప్రకారం ఎవరైతే కొనుగోలు చేస్తారో వారే ఆయుధాలను ఉపయోగించాల్సి వుంటుంది. ఒకవేళ అనధికారికంగా ఆయుధ బదిలీలు జరిగితే భవిష్యత్తులో ఆ అమ్మకాలను రద్దు చేసే ప్రమాదముంటుంది. ఈ విషయాన్ని క్రెమ్లిన్ రెండుసార్లకు పైగానే భారత్ వద్ద ప్రస్తావించింది. జులైలో విదేశాంగ మంత్రి జై శంకర్, రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్‌తో భేటా సందర్భంగా కూడా ఈ అంశం ప్రస్తావనకు వచ్చిందని ముగ్గురు భారతీయ అధికారులు తెలిపారు. కాగా ఇలా ఆయుధ బదిలీల గురించి సమాచారం బయటకు రావడం ఇదే తొలిసారి. దీనిపై తలెత్తిన ప్రశ్నలకు రష్యా, భారత్ విదేశాంగ, రక్షణ మంత్రిత్వశాఖలు స్పందించలేదు. ఉక్రెయిన్‌కు భారత ఆయుధాలను పంపించిన యురోపియన్ దేశాల్లో ఇటలీ, చెక్ రిపబ్లిక్‌లు వున్నాయని ప్రభుత్వ కంపెనీ అయిన యంత్ర ఇండియాకి చెందిన మాజీ ఎగ్జిక్యూటివ్ ఒకరు వెల్లడించారు. కాగా ప్రస్తుత పరిస్థితులను భారత ప్రభుత్వం పర్యవేక్షిస్తోందని ఆయన చెప్పారు. అయితే యూరప్‌కు సరఫరాను నిలిపివేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. రాయిటర్స్ ఇంటర్వ్యూ చేసిన 20మందికి పైగా వ్యక్తుల ఇంటర్వ్యూలో కూడా ఇదే విషయాలు వెల్లడయ్యాయి. కాగా ఈ మొత్తం వ్యవహారంపై స్పందించడానికి వైట్‌హౌస్ తిరస్కరించింది.

సంపాదకీయం

'జమిలి'తో...!




జమిలితో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది, ఒక ప్రతిపాదన ఎవరైనా చేస్తే దాని మంచిచెడ్డలను చర్చించి మెజారిటీ అభిప్రాయం ప్రకారం తీసుకొనే నిర్ణయం లేదా చర్యే ప్రజాస్వామ్యం. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన ఏ సంస్థలకైనా ఇదే సూత్రం. కానీ అలాంటి ప్రక్రియ లేకుండానే ముందుగానే ఒక నిర్ణయం తీసుకొని దాన్ని ఎలా అమలు జరపాలో సూచించండి అంటూ ఒక కమిటీని వేసి, దానికి మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు, పార్టీలతో చర్చించి ఒక బిల్లును పెట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అదే జమిలి ఎన్నికల అంశం. ఇదేమి ప్రజాస్వామ్యం? ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ 2023 సెప్టెంబరు రెండున తీసుకున్న నిర్ణయం ప్రకారం మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీని వేశారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకుగాను ఆ సమస్యను పరిశీలించి సిఫార్సులు చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని వేసినట్లు న్యాయశాఖ తీర్మానంలో ఉంది. దాని అర్థం ఏమిటి ముందే తీసుకున్న నిర్ణయాన్ని ఎలా అమలు జరపాలో చెప్పమని కోరటమే కదా? కోవింద్ కమిటీ అదే చేసింది, దానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది.

> ప్రపంచంలో జమిలి ఎన్నికలు జరుగుతున్నవి మూడే మూడు దేశాలు, స్వీడన్, బెల్జియం, దక్షిణాఫ్రికా. ఈ మూడు చోట్లా దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయి.మరి ఈ విధానాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు. ఇటీవల ఎన్నికలు జరిగిన దక్షిణాఫ్రికాలో 64లక్షలు (40శాతం) ఓట్లు తెచ్చుకున్న పార్టీకి 200కు గాను 73 సీట్లు వస్తే కేవలం 29వేలు తెచ్చుకున్న పార్టీకి ఒక సీటు వచ్చింది. ఇది కదా ప్రజాస్వామ్యమంటే! కానీ మనదేశంలో జరుగుతున్నదేమిటి ? పార్టీలు తెచ్చుకున్న ఓట్లకు సీట్లకు పొంతన ఉంటోందా?

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం లేదా గేలిచేయటం తప్పితే ఇంత చేసిన తరువాత బిల్లు పెట్టటానికి పార్టీలను అడిగేదేమిటి? అవి చెప్పేదేమిటి? మీ అభిప్రాయాలను చెప్పండంటూ కోవింద్ కమిటీ పార్టీలకు లేఖ రాసింది. అన్ని పార్టీలు దానికి తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా సమర్పించాయి.వాటిలో వ్యతిరేకతను వ్యక్తం చేసినవి, భిన్నాభిప్రాయాలు వెల్లడించినవీ ఉన్నాయి. వాటిని పరిగణనలోకి తీసుకోకుండానే సిఫార్సులు చేసినట్లు తీరుతెన్నులు వెల్లడిస్తున్నాయి. అందుకే అనేక పార్టీలు తమ వ్యతిరేకతను పునరుద్ఘాటించాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో జమిలి ఎన్నికలు జరిగాయి.రాజ్యాంగంలో ఎక్కడా వాటికి సంబంధించి నిర్దిష్ట ఆదేశమేమీ లేదు.అందుకే రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందని కోవింద్ కమిటీ కూడా చెప్పింది. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఆరెస్సెస్ పెద్దలు ముందుకు తెచ్చిన నినాదాన్ని అమలు చేసేందుకు పూనుకున్నారు. 2047నాటికి దేశాన్ని అభివృద్ధి చెందినదిగా మార్చాలనుకుంటున్నామని ఆ దిశగా తీసుకుంటున్న పెద్ద చర్యలలో ఇదొకటని బీజేపీ పెద్దలు నమ్మబలుకుతున్నారు. దీన్నే మోకాలికి బోడిగుండుకు ముడిపెట్టడం అంటారు.జమిలి ఎన్నికలు మేలని 1999లోనే లా కమిషన్ అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి ఇది సర్వరోగ నివారణి జిందా తిలిస్మాత్ అనుకుంటే నరేంద్ర మోడీ అధికారానికి వచ్చిన వెంటనే దీన్ని ఎందుకు ముందుకు తేలేదు?

ప్రపంచంలో జమిలి ఎన్నికలు జరుగుతున్నవి మూడే మూడు దేశాలు, స్వీడన్, బెల్జియం, దక్షిణాఫ్రికా. ఈ మూడు చోట్లా దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరుగుతున్నాయి.మరి ఈ విధానాన్ని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు. ఇటీవల ఎన్నికలు జరిగిన దక్షిణాఫ్రికాలో 64లక్షలు (40శాతం) ఓట్లు తెచ్చుకున్న పార్టీకి 200కు గాను 73 సీట్లు వస్తే కేవలం 29వేలు తెచ్చుకున్న పార్టీకి ఒక సీటు వచ్చింది. ఇది కదా ప్రజాస్వామ్యమంటే! కానీ మనదేశంలో జరుగుతున్నదేమిటి? పార్టీలు తెచ్చుకున్న ఓట్లకు సీట్లకు పొంతన ఉంటోందా? 2019లో బీజేపీకి వచ్చిన ఓట్లు 37.36శాతమైతే సీట్లు 55.8శాతం, అదే 2024లో ఓట్లు 36.56శాతం కాగా సీట్లు 44శాతం వచ్చాయి. మైనారిటీ ఓట్లతో అధికారాన్ని పొందింది.డబ్బు ప్రమేయం లేకుండా ఎందుకు చేయరు ? ఎన్నికల విధానాన్ని ఎందుకు సంస్కరించరు?

అధికార యంత్రాంగం సమయం, డబ్బు వృధాను అరికట్టటానికి ఒకేసారి ఎన్నికలని మరొక పాట పాడుతోంది. కోవింద్ కమిటీ చేసిన సూచనలలో ఏ కారణంతోనైనా ఒక ప్రభుత్వం పడిపోతే జరిగే ఎన్నికలు ఐదేండ్లలో మిగిలిన కాలానికి మాత్రమే అన్నది ఒకటి. సంక్షోభంతో ఐదేండ్లలో ఎన్నిసార్లు పతనమైతే అన్ని సార్లు జరుపుతుందా? హాస్యాస్పద ప్రతిపాదనకాకపోతే మరేమిటి ? జనాభా లెక్కలతో కలిపి బీసీ కులగణన జరపాలని కోరితే దానికి బీజేపీ ససేమిరా అంటున్నది.కావాలంటే రాష్ట్రాలు లెక్కించుకోవచ్చు అన్నది. అప్పుడు సిబ్బంది సమయం, డబ్బు దండగకాదా ? జమిలి ఎన్నికల వాదన దీనికి ఎందుకు వర్తించదు? జమిలి ఎన్నికల చర్చ జరుగుతుండగానే దాని స్ఫూర్తిని దెబ్బతీసేదిగా కేంద్ర ఎన్నికల సంఘం గతంలో ఒకేసారి జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలను ఈసారి విడదీసింది. మరోవైపు జమిలిని వ్యతిరేకించే పార్టీలకు నీతులు చెబుతుందా? పదేండ్ల మోడీ విఫల పాలన మీద జనం దృష్టిని మళ్లించేందుకు తప్ప జమిలి ఎన్నికలు మరొక మేలుకు కాదన్నది స్పష్టం. జనాభిప్రాయాన్ని తుంగలో తొక్కి నిరంకుశంగా ఏదో ఒక సాకుతో జమిలిని రుద్దితే హమ్ భీ దేఖేంగే(మనమూ సంగతి చూద్దాం) అని పాలకులకు పాఠాలు చెప్పేందుకు జనం సిద్ధపడటం తప్ప చేసేదేముంది!



విప్లవ సంచారి


లౌకికవాదం లాల్‌సలాం అని
వెక్కి వెక్కి ఏడ్చింది
బక్క బతుకుల బంధువు ఏదని
దిక్కు దిక్కు విలపించింది.
కామ్రేడ్ ఏచూరి..సీతారాం ఏచూరి
విప్లవాలను భుజాన వేసుకుని
తిరిగిన సంచారి

అధ్యయనానికి ఊపిరులూదిన
మా ఎర్రని రేడా
శ్రమజీవులకు అండగా నిలబడిన
వేగుచుక్కవి నీవేగా
విద్యార్థి సంఘాలలో
నిర్మాణానికి ఆద్యుడవు
అసంఘటిత రంగాలెన్నింటినో
కూడగట్టిన బాధ్యుడవు

మేధస్సుకు ప్రతిరూపం ఏదని
సదస్సులన్నీ వెలవెలబోయే
కమ్యూనిస్టు భావాల యశస్సు
నేల కూలెనని విలవిలలాడే
చట్ట సభలన్నీ
చట్టం ఒరిగిన తీరున దు:ఖించే
నీవు నడిపిన స్ఫూర్తి బాటను
ఆర్తితో కొనియాడే..

- శేషగిరి, 9573824946

ఆర్యుల రాకను భాషాశాస్త్రం బలపర్చింది



డాక్టర్ దేవరాజు మహారాజు


కొన్ని కొన్ని పదాలు ఎటునుంచి ఎటు వెళ్లాయనేది ఆరా తీయగలిగితే మన ఇతిహాస ఘట్టాలు కొన్ని బయటపడుతూ ఉంటాయి. ఆర్యుల రాకను భాషా శాస్త్రం బలపరుస్తోంది. అదెలాగో పరిశీలిద్దాం! క్రీ.పూ.ఆరవ శతాబ్దంలో ఇరాన్‌లో 'హఖీమని' వంశం ఒకటి ఉండేది. ఆ వంశంలో ప్రసిద్ధుడు మొదటి డేరియాస్.ఆయన సెప్టెంబర్ 550–అక్టోబర్ 436 BCE సాధారణ శకానికి ముందు కాలంలో సుమారు 64 ఏండ్లపాటు జీవించాడు. ఈ హఖీమని వంశాన్ని అఖియమినిడ్ వంశం అని కూడా అంటారు. ఆ పదాన్ని అనుసరించుకుంటే– 'స్నేహితుని హృదయంలో ఉండేవారు' అని చెప్పుకోవచ్చు. డేరియస్ ద గ్రేట్‌గా చరిత్రలో నమోదయిన ఈ చక్రవర్తి (Emperor) అతి విశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఆయన రాజ్యం ఇరాన్ నుండి మన సింధూ ప్రాంతం వరకు విస్తరించింది. ఇక్కడ చెప్పుకోవాల్సిన ముఖ్యమైన విషయమేమంటే ఈ ఇరాన్ వంశం వారే తాము 'ఆర్యపుత్రుల'మని గర్వంగా చెప్పుకునేవారు. ఈ విషయం వారి శిలాశాసనాల ద్వారా తెలిసింది. వీరే భారతదేశంలోకి ప్రవేశించారన డానికి చారిత్రక ఆధారాలు దొరికాయి. ఈ హఖీమని వంశం వారు మన భారతదేశంలోకి వచ్చినపుడు కొన్ని విషయాలు చూసి ఆశ్చర్యపోయారు. ఇక్కడ భారతదేశంలో బావులున్నాయి. అక్కడ వారి అరబ్ ప్రాంతంలో లేవు. ఇక్కడ ఏనుగులున్నాయి. వారి ప్రాంతంలో లేవు. ఇక్కడ మనదేశంలో పెద్దపెద్ద చింతచెట్లున్నాయి. వారి ప్రాంతంలోలేవు. ఇవన్నీ వారికి సంభ్రమాశ్చర్యాలు కలిగించే విషయాలయ్యాయి.

అరబ్ దేశాల వారు నీటికొరకు వర్షాల మీద ఆధారపడతారు. వర్షాలు పడ్డప్పుడు పర్వతాల నుండి ప్రవా హంగా వచ్చే నీటిని నిలువ చేసుకుని జాగ్రత్తగా వాడుకుంటారు. మనకు ఇక్కడ సింధూ నాగరికత నాటినుండే బావులున్నాయి. అందువల్ల ఇక్కడి వారికి అవి కొత్తకాదు. ఇరాన్ వారికి కొత్త వర్షం కురిపించే దేవుడు ఇంద్రుడు అనే భావన ఉందికదా? అది వారి పుగార్ కొయి శిలాశాసనాలలో ఉంది. అయితే వారు ఇంద్రుణ్ణి 'ఇందర్' అన్నారు. ఇందర్ అన్నా నీరే, సముందర్ (సముద్రం) అన్నా నీరే. బందర్ గాహ్ అంటే సముద్రపు ఒడ్డు. అంటే బందర్ కూడా నీటికి సంబంధించిన మాటే, ఇక్కడ బందర్ అంటే కోతి కాదు. (బహుశా, మన తెలుగు రాష్ట్రంలో ఉన్న బందరుకు కూడా పేరు ఆ విధంగానే వచ్చి ఉంటుంది) అందువల్ల ఇక్కడ భారతదేశంలో బావుల్ని చూసి వారు, వాటిని ఇంద్రాగార్ (ఇంద్ర–ఆగార్) అని అన్నారు. ఆగార్ అంటే ఖజానా. బావులంటే నీటి ఖజానాలని వారు భావించారు. ఇంద్రాగార్ అపభ్రంశమై అనేక రకాలుగా మార్పులు చెందింది.ఉత్తర భారతదేశంలో చాలాచోట్ల బావులను బోజ్‌పురి ఇంకా ఇతర ప్రాంతీయ మాండలికాల్లో ఇనారా/ఇనార్/ఇందారా అని అంటున్నారు.ఇవన్నీ ఇంద్రాగార్‌కు మారు రూపాలే (వికృతి)

తొలిసారి హఖీమని వంశం వారు భారతదేశంలో ఏనుగులను చూసి 'హస్తీమృగ' అన్నారు. హస్తం ఉన్న జంతువు అని అర్థం.తొండాన్ని వారు చేయిగా భావించారు. అలాంటి అవయవం మరే జంతువుకు లేదు.ఇరాక్, ఇరాన్ ప్రాంతాలలో ఏనుగులు ఉండవు గనక అది వారికి ఒక చిత్రమైన ప్రాణి (మృగహస్తీన్) మృగ అని ఎందుకు అన్నారంటే– మృ అంటే మట్టి గ అంటే గమనం. మట్టి మీద తిరిగేవి. మనిషితో పాటు భూమి మీద సంచరించేవన్నీ మృగాలే. చెట్లమీద తిరిగే కోతులను శాఖామృగ అని అన్నారు. అలాగే ఖగ–ఖ అంటే ఆకాశం. గ అంటే గమనం. ఆకాశంలో విహరించేవి. పక్షులు అలాగే చూడండి.భూగోళానికి ఎదురుగా ఉన్నది. ఖగోళం అని అంటు న్నాం కదా? ఇది మట్టి గోళమయితే, అది ఆకాశగోళమని అర్థం. వాడుకలో ఏనుగు 'హాథీ (చేయగలది) అయిపోయింది.

ఇరాన్ ప్రాంతంలో ఖర్జూర (తమరే) చెట్టు తప్ప, చింతచెట్లు ఉండవు. ఆర్యులు మొదటిసారి ఇంత పెద్ద చెట్టు చూసి విస్మయ చకితులయ్యారు. దాని పండు రుచిచూస్తే తియ్యగా, పుల్లపుల్లగా ఉంది. అది వారికి ఖర్జూరం లాగా అనిపించింది. అందుకే 'తమరే ఐ హిండ్' (ఇండియా ఖర్జూరం) అని పేరు పెట్టారు. ఖర్జూర ఫలాలను వారు తమరే అని పిలుస్తారు కాబట్టి. తమరే ఐ హిండ్ అన్నారు. ఇరాన్ ప్రాంతం నుండి ఇంగ్లీషు వారు ఆ పదాన్ని తీసుకుని 'టామర్–ఇండ్' (ఇండియా ఖర్జూరం) అని అన్నారు. ఆ పదమే వాడుకలో టామరిండ్' (TAMAR-IND) అయ్యింది.

దేశంలోకి ఆర్యులు చొరబడ్డాక, వారు చేస్తూ వచ్చిన అరాచకాలకు లెక్కలేదు. అయితే కొన్ని విషయాలు ఇక్కడ చర్చించుకుందాం! చాలామంది ఇంటి ముఖద్వారానికి గుమ్మడికాయ కట్టుకుంటారు. ఎందుకూ? దిష్టి తగల కుండా అని చెపుతారు. దిష్టి అనేది నమ్మకం మాత్రమే. అది నిరూపణ కాలేదు. అది ఒక మూఢనమ్మకంగా కొనసాగుతోంది. అసలు ఆచారం ఎలా మొదలైంది? అని గతంలోకి వెళ్లి చూస్తే వళ్లు గగుర్పొడిచే నిజం బయట పడుతుంది. శృంగ వంశం వారు (185–72 BCE) బౌద్ధాన్ని నాశనం చేయడం ప్రారంభించారని మనకు తెలుసు. బౌద్ధ భిక్షుల తలలు నరికి తెచ్చిన వారికి పుష్యమిత్ర శృంగుడు (185–149 BCE) బహుమానాలు అందించే వాడని కూడా మనకు తెలుసు. ఆ సాంప్రదాయాన్నే ఆ తర్వాత వచ్చిన వైదిక మతాభిమానులైన రాజులు కొన సాగించారు. వీరి ఆగడాలు తట్టుకోలేక ప్రాణాలు కాపాడుకోవడానికి బౌద్ధులు చుట్టుపక్కల దేశాలకు పారి పోయారు. అదంతా మళ్లీ వేరే విషయం. ఆ సమయం నుండే తాము ఒక బౌద్ధ భిక్షువు తల నరికామని గర్వంగా ప్రకటించుకోవడానికి కొందరు తమ ఇండ్ల ముఖద్వారాలకు తల ఆకారంలో ఉండే గుమ్మడికాయను కట్టుకునేవారు. తాము తమ పాలకుల దృష్టిలో పడాలనీ, వారి గుర్తింపు పొందాలనీ తాపత్రయపడేవారన్నమాట! ఆ విధంగా అది ఒక ఆనవాయితీ అయ్యింది. తలలు నరకడమనే హింసాత్మకమైన కారణాన్ని కప్పిపుచ్చడానికి ఆర్య బ్రాహ్మణులు దిష్టిని ప్రవేశపెట్టారు. ఇతరుల దిష్టి తగలకుండా తమ ఇంటి గుమ్మానికి గుమ్మడికాయ కట్టుకోవాలన్న ఒక మూఢాచారాన్ని వారు ప్రచారం చేశారు. అదే ఇప్పటికీ కొనసాగుతూ ఉంది. ఈ కాలానికి అవసరం లేనివి పాటించడం అవసరమా? అన్నది సమకాలీనంలో మనం ఆలోచించుకోవాలి కదా?



గతంలో కొన్ని వందల యేండ్ల క్రితం రాజులు, జమిందారులు, దేశ్‌ముఖులు, సమాజంలోని ప్రముఖులు వేటకు వెళ్లేవారు. వారు వేటలో చంపిన జంతువుల గుర్తులు అంటే జింక చర్మాలు, దుప్పికొమ్ములు వగైరా తెచ్చి దివాన్ ఖానాలోనో, ముందు హాల్లోనో డాబుగా ప్రదర్శించుకునేవారు. పులిగోరు లభిస్తే దాన్ని బంగారు గొలుసుకు అమర్చి, ఒక మెడల్‌లా మెడలో ధరించేవారు. ఇంటికొచ్చిన అతిధులు తమ ఘనతను గుర్తించాలని అలా చేసేవారు. అదే పద్ధతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది కదా? ఎవరైనా, ఏదో ఒక విషయంలో విజయం సాధిస్తే, దానికి సంబంధించిన సర్టిఫికేట్ లేదా ఫొటో, డ్రాయింగ్ రూంలో పెట్టుకుంటున్నాం కదా?అలాగేనన్నమాట! ఒకా నొకప్పుడు బౌద్ధ భిక్షు తలనరికామని గర్వంగా చెప్పుకోవడానికి సంకేతంగా ఇంటి గుమ్మానికి గుమ్మడికాయ కట్టు కునేవారు. లక్షలాది బౌద్ధ సన్యాసుల రక్తంతో ఈనేల ఇంకిపోయిందని గుర్తుచేస్తున్నట్టుగా ఉంది– ఇంటి ముఖ ద్వారానికి వేలాడుతున్న గుమ్మడికాయ!

బౌద్ధుల కాలంలో సిద్ధార్థుడి తల్లి మహామాయ శిల్పాల్ని ఆనాటి శిల్పులు చెక్కుకున్నారు. ఆ మహా మాయ శిల్పంలో ఆమె పద్మాసనంపై కూర్చుని ఉంటుంది. రెండు వైపుల నుండి రెండు ఏనుగులు తొండాలు ఆర్చిలాగా ఎత్తి ఆమె మీద నీళ్లు పోస్తుం టాయి. అంటే అభిషేకమన్నమాట! మహా మాయ కాళ్ల దగ్గర పెద్ద కాడలున్న పువ్వులు చెక్కి ఉంటాయి. పూర్తిగా ఆ శిల్పాన్ని కాపీకొట్టి, వైదిక మతస్థులు శ్రీలక్ష్మి చిత్రపటానికి రూపకల్పన చేసుకున్నారు. లక్ష్మీదేవి చిత్రపటాలు కానీ, పెయింటింగ్స్ కానీ 120 ఏండ్లకు ముందు లేవు. అంతకు ముందు లక్ష్మీదేవి ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు–మహామాయ శిల్పంలోలాగే లక్ష్మీదేవి పద్మాసనంపై కూర్చుని ఉంటుంది. దూరం నుండి రెండు ఏనుగులు చెంబులతో లక్ష్మీదేవి మీద నీళ్లపోస్తుంటాయి. ఆ విధంగా విదేశీ ఆర్య బ్రాహ్మణులు ఒక పెద్ద కుంభకోణం చేసి మొత్తం భారతదేశాన్ని మోసం చేశారు. మీరు ఎప్పుడైనా హిందూ దేవీ దేవతల ఆలయాలకు వెళ్లినపుడు ముఖద్వారానికి పైన మహామాయ శిల్పం కనిపిస్తుంది. జాగ్రత్తగా పరిశీలించండి, తెలుస్తుంది. ఎందుకంటే తొలి శిల్పులు బౌద్ధులు, మొదట కట్టబడ్డవి బౌద్ధారామాలు. వాటిని శివాలయాలు, విష్ణు ఆల యాలుగా మార్చుకున్నారనడానికి నూటికి నూరుశాతం ఆధారాలు కనిపిస్తున్నాయి. 120 ఏండ్లకు ముందు లక్ష్మీదేవి శిల్పాలు, పెయింటింగ్స్, చిత్రపటాలు ఏవైనా ఉన్నాయని వైజ్ఞానిక పద్ధతుల ద్వారా నిరూపిస్తే, తప్పదు మనం ఒప్పుకోవాల్సిందే– కానీ, వాళ్లు ఆ పని చేయలేరు. కారణం అవి లేనేలేవు గనక!

> చాలామంది ఇంటి ముఖద్వారానికి గుమ్మడికాయ కట్టుకుంటారు. ఎందుకూ? దిష్టి తగల కుండా అని చెపుతారు. దిష్టి అనేది నమ్మకం మాత్రమే. అది నిరూపణ కాలేదు. అది ఒక మూఢనమ్మకంగా కొనసాగుతోంది. అసలు ఆచారం ఎలా మొదలైంది? అని గతంలోకి వెళ్లి చూస్తే వళ్లు గగుర్పొడిచే నిజం బయట పడుతుంది. శృంగ వంశం వారు (185-72 BCE) బౌద్ధాన్ని నాశనం చేయడం ప్రారంభించారని మనకు తెలుసు. బౌద్ధ భిక్షుల తలలు నరికి తెచ్చిన వారికి పుష్యమిత్ర శృంగుడు (185-149 BCE) బహుమానాలు అందించే వాడని కూడా మనకు తెలుసు. ఆ సంప్రదాయాన్నే ఆ తర్వాత వచ్చిన వైదిక మతాభిమానులైన రాజులు కొన సాగించారు. వీరి ఆగడాలు తట్టుకోలేక ప్రాణాలు కాపాడుకోవడానికి బౌద్ధులు చుట్టుపక్కల దేశాలకు పారి పోయారు. అదంతా మళ్లీ వేరే విషయం. ఆ సమయం నుండే తాము ఒక బౌద్ధ భిక్షువు తల నరికామని గర్వంగా ప్రకటించుకోవడానికి కొందరు తమ ఇండ్ల ముఖద్వారాలకు తల ఆకారంలో ఉండే గుమ్మడికాయను కట్టు కునేవారు. తాము తమ పాలకుల దృష్టిలో పడాలనీ, వారి గుర్తింపు పొందాలనీ తాపత్రయపడేవారన్నమాట!

బుద్ధుని తల్లి మహామాయ కోసం కట్టుకున్న పద్దెనిమిది మందిరాలను 'అష్టాదశ శక్తి పీఠాలు'గా మార్చు కున్నారు. అలాగే బుద్ధుడి పన్నెండు మందిరాలను 'జ్యోతిర్లింగాలు'గా మార్చుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆ చిట్టా చాలా పెద్దదే అవుతుంది. శ్రీలంకలోని మహామాయను కూడా హిందూ దేవతగా మార్చుకుని "శక్తిమాత మట్టెలుండే చోటు" అని ప్రచారం చేసుకుంటున్నారు.

ఇలాంటిదే మరో విషయం ఉంది. ఆలయ నిర్మాణ వైశిష్ట్యం గూర్చి గొప్పగా చెపుతారు. పూజారులు ఉచ్చరించే వేద మంత్రాలు గాలీ, వెలుతురూ చొరబడని గర్భగుడిలోని నాలుగు గోడల్ని తాకి–మధ్యలో ఉన్న దేవతా విగ్రహాన్ని లేదా శివలింగాన్ని తాకి, ఒక శక్తి ఉత్పన్నమౌతుందనీ, అది బయటికి వచ్చి భక్తుల మీద ప్రస రించి పాజిటివ్ ఎనర్జీ అందిస్తుందనీ–సూడోసైన్స్ ప్రచారం చేస్తున్నారు. ఇలా మాటలు చెప్పేవారు ఉట్టి మాటలు కట్టి పెట్టి–వైజ్ఞానిక పరికరాలు ఉపయోగించి నిరూపించాల్సి ఉంటుంది. దాంతో వారు మూర్ఖులు కారు. వైజ్ఞానిక అవగాహన ఉన్నవారేనని మనం నమ్మడానికి అవకాశం ఉంటుంది.

బ్రాహ్మణార్యులు ప్రతి విషయంలో మోసం చేస్తూనే వచ్చారు. బుద్ధుడి జన్మస్థలమైన లుంబినిని అశోకుడు దర్శించాడనీ, అక్కడ ఒక స్థూపం నిర్మించాడని చరిత్ర చెపుతోంది. ఇప్పటికీ ఆ స్థూపం అక్కడ ఉంది. స్థూపం దగ్గర ఉన్న ఫలకం మీద "దేవానాం పియ పియ దస్సి' అని రాసి ఉంది. 'పియదస్సి' అంటే అశోకుడు. దేవతలకు ప్రియమైన రాజు. అశోకుడు King Piyadassi The belved of Gods అని. అర్థం మార్చి ప్రచారం చేశారు! అసలైతే, ఆఫ్ఘనిస్తాన్ నంచి ఇక్కడ దక్షిణ భారతదేశం దాకా ఉన్న లక్షలాది అశోక స్థంబాల మీదగానీ, అశోకుని శిలా శాసనాలలో గానీ, చారిత్రక గ్రంథాలలో గాని ఎక్కడా ఇతర దేవీ దేవతల పేర్లు కనబడవు. ఇక్కడ దేవా అంటే బుద్ధ దేవుడనే అర్థం. పాలిభాషలో వాళ్లు దేవ– అని రాసుకున్నారంటే, అది బుద్ధ దేవుడిని ఉద్దేశించి రాసుకున్నదే! అందువల్ల 'దేవానం పియ పియదస్సి' అంటే బుద్ధ దేవుడికి ప్రియమైన రాజు ఆశోకుడుగా మనం అర్థం చేసుకోవాలే తప్ప – అక్కడ ఇతర దేవీదేవతల ప్రసక్తి ఉన్నట్టు కాదు. ఇతర దేవతలకు ప్రియమైన రాజు అని వైదిక మతస్థులు చెసింది కేవలం దుష్ప్రచారమే!

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

శాపమౌతున్న విధాన నిర్ణేతల నిర్లక్ష్యం



జి.తిరుపతయ్య
9951300016

నియామకాలలో జరుగుతున్న స్కాములు, రిక్రూట్మెంట్లలో చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, పోటీ పరీక్షల కోసం నడుస్తున్న కోచింగ్ సెంటర్లలో జరుగుతున్న ప్రమాదాలు మనల్ని పట్టి పీడిస్తున్న రోగాలు కావు, అవి రోగపు లక్షణాలు. ఉపాధి కల్పన పట్ల పరిపాలనలో జరుగుతున్న అశ్రద్ధకు అవి ఆనవాళ్లు. ఇప్పటికీ నిరుద్యోగం రాచపుండై కూర్చున్నది. మరింత నిర్లక్ష్యం చేస్తే అది క్యాన్సర్‌ను మించిన మహమ్మారిగా మారుతుంది. రాజస్థాన్ రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ అధికారి ఒక సబ్ ఇన్స్పెక్టర్ పోస్ట్‌కు సంబంధించిన రాత పరీక్ష పేపర్‌ను తన కుమారుడి కోసం లీక్ చేశాడు. జార్ఖండ్‌లో 583 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులకు 4.4 లక్షల మంది అప్లయ్ చేశారు. ఉద్యోగాన్ని పొందడానికి 0.1శాతం మాత్రమే అవకాశాలన్నమాట! కేవలం 10–12 రోజులే వ్యవధి గలిగిన ఈ ఉద్యోగానికి సంబంధించిన వ్యాయామ పరీక్షలో పదకొండు మంది యువకులు ప్రాణాలు కోల్పోయారు. 2018లో ఉత్తరప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఐదవ తరగతి విద్యార్హత నిబంధనతో వెలువడిన ఒక ప్యూన్ ఉద్యోగ నోటిఫికేషన్‌కి 3700 మంది పిహెచ్‌డి డిగ్రీ కలిగిన వాళ్లు అప్లయ్ చేశారు. ఇప్పుడు అక్కడి పరిస్థితి మరింత దయనీయంగా ఉన్నదని టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఒక కథనాన్ని రాసింది. ఇలా అనేక ఉద్యోగాలకు మించిన అర్హతతో అభ్యర్థులు పోటీ పడటం గతంలోనూ జరిగినప్పటికీ, అది అలాగే కొనసాగడం విచారకరం.

కోవిడ్ తర్వాత ఉపాధి పని పద్ధతులలో ఏర్పడిన మార్పులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం పెరిగిన నేపథ్యంలో, ప్రయివేటు సెక్టార్ స్థిరమైన ఉపాధి కల్పనలకు మొహం చాటేస్తున్న పరిస్థితులలో ఇలాంటి నియామకాలన్నీ బతుకు పోరాటానికి చేసే యుద్ధాల్లా తయారయ్యాయి. గత పదిహేనేండ్ల పాటు ఎంతో ఊరించిన సాఫ్ట్‌వేర్ రంగం కారిపోయిన తేనె తుట్టేలా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పట్ల ఆసక్తి అభ్యర్థులకు పెరిగిపోయింది. సరళీకరణ విధానాల తర్వాత అవినీతి వ్యవస్థీకృతమై పని జరగడానికి అందరిని మేనేజ్ చేసినట్లే పరీక్షల్లో సఫలీకృతం కావడానికి దొడ్డిదారిని వెతకడం చాలామందికి తప్పుగా అనిపించడం లేదు. అందుచేతనే పేపర్ లీకేజీల సంఖ్య దొడ్డి దారి నియామకాలూ బాగా పెరుగుతున్నాయి. కేంద్రం ఒక సమగ్ర విధానానికి నీళ్లొదిలి లేటరల్ ఎంట్రీ పేరున నేరుగా ప్రధాన స్థాయిల్లో నియామకాలు చెపడుతున్నప్పుడు మిగతా వాళ్లు కూడా తాము చేసేది తప్పు కాదని భావిస్తారు. నైపుణ్యం గల అనుభవజ్ఞులను కేబినెట్ సెక్రెటరీ స్థాయిల్లో నియమించుకోవాలంటే దానికి పార్లమెంటు చట్టాల ద్వారా విధివిధానాలు రూపొందించుకుంటే ఆశ్రిత పక్షపాతానికి అవకాశముండదు, అది అందరికీ ఆదర్శమౌతుంది.

దేశ రాజధాని న్యూఢిల్లీలో రావుస్ అకాడమీలో ఐఏఎస్ కోచింగ్ తీసుకుంటున్న ముగ్గురు వరద నీరు కోచింగ్ సెంటర్ పార్కింగ్ సెల్లార్‌లోకి చేరడంతో అందులో మునిగిపోయి చనిపోయారు. దీని ద్వారా స్పష్టమవుతున్నది ఏమిటంటే? భారత విద్యా విధానం డిగ్రీ పట్టాల ద్వారా ఉద్యోగార్హతలను మాత్రమే ఇస్తుంది, దానికి కావలసిన నైపుణ్యాన్ని తమకు తామే అభ్యర్థులు వెతుక్కోవాలి, పెంచుకోవాలి. కోచింగ్ సెంటర్లన్నీ ఏ మాత్రం ప్రభుత్వ నియంత్రణ లేని కారణంగా పూర్తిగా లాభాపేక్షతో నడుస్తుండడంతో అక్కడ కూడా ప్రయోజనం పొందలేని వాళ్లు తమకు తామే భారమై వెనుతిరుగుతున్న పరిస్థితులున్నవి. దేశంలోని మొత్తం ఉద్యోగార్థులలో 88శాతం మందికి కావలసిన నైపుణ్యాలు లేవని యాజమాన్యాల సమాఖ్య బహిరంగంగా ప్రకటించింది. ఉద్యోగాన్ని పొంది ట్రైనింగుల్లోనే వెనుదిరుగుతున్న వారూ గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. కేంద్రం గత బడ్జెట్లో నైపుణ్యాభివృద్ధి ప్రస్తావన చేసింది. దానికోసం పరిమిత సంఖ్యకు ఆర్థిక సహాయతను ప్రకటించింది. ఈ ప్రయత్నం కొంత మందికి తాత్కాలికి ఉపశమనాన్ని ఇస్తది. శాశ్వత పరిష్కారానికి, పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కాకపోయినా, ప్రయివేటు పబ్లిక్ భాగస్వామ్యంలోనైనా ఉపాధి సంసిద్ధతకు తూగే విద్యార్హతలను పెంపొందించి సంధానించే సమగ్ర మౌలిక వసతులు, యంత్రాంగం అవసరం.

భారతదేశంలోని మొత్తం కార్మికులలో 65 శాతం మంది 35 ఏండ్లవయసు లోపల ఉన్నారు. ఇందులో కేవలం రెండు శాతం మాత్రమే నైపుణ్యం గల (స్కిల్డ్) వారు ఉంటే, ప్రతి ఇద్దరిలో ఒకరు ఏ రకమైన ఉద్యోగానికి పనికిరారు. 2030 కల్లా 90 మిలియన్ల కొత్త ఉద్యోగాలు ఏర్పడనున్నాయి, ఇందులో 70 శాతం మంది సహాయక కార్యక్రమాల్లో మాత్రమే నిమగ్నమవుతారని మాకెన్సీ అనే మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ సంస్థ ఒక రిపోర్టుని ఇచ్చింది. ఇవన్నీ రవాణా, గిడ్డంగుల నియంత్రణ, గిగ్ ఇండస్ట్రీ(స్విగ్గీ, జొమాటో, అర్బన్ క్లాప్, సహాయక) మొదలగు వాటిల్లోనే ఉండే అవకాశం ఉందని కూడా తెలిపింది. ఇవన్నీ స్థిరమైన ఉపాధి కిందకు రావు, ఆదాయ భద్రతకు కూడా నోచుకోవు. కార్పొరేట్ విద్యా విధానం అభ్యర్థుల భవిష్యత్తును "నా ఘర్‌కా నా ఘట్‌కా" చేసింది. మంచి చదువులతో ఉన్నత ఉద్యోగాలాకు అర్హుల్ని చేయలేదు. స్వయం ఉపాధి చేసుకునే స్వతంత్రతనూ పొందనివ్వలేదు. వ్యాపార ధోరణి ఎక్కువైనచోట కొన్ని ర్యాంకులకే పరిమితమై మిగతా వారందరినీ పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఓమోస్తరు నైపుణ్యాలు ఉన్న విద్యార్థులు కూడా వెనుకబడిపోతూ ఏమాత్రం ఉద్యోగానికైనా సరితూగే స్కిల్ పొందలేకపోతున్నారు.



విజయవాడ నగరంపై విరుచుకుపడిన వరద విలయతాండవాన్ని పరిశీలించడానికి వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు చేరిన విన్నపాలలో అత్యధికం "ఏదైనా స్థిరమైన ఉపాధి కల్పించండి" అని మొరపెట్టుకున్నవే అని స్వయాన వారే పత్రికా ముఖంగా తెలిపారు. స్థిరమైన ఉపాధి లేమి నేటి ప్రధాన సమస్య. దేశం మొత్తం మీద 6.5 శాతమే నిరుద్యోగమని అధికారికంగా ప్రకటించినప్పటికీ వాస్తవంలో అది చాలా ఎక్కువ. రాష్ట్రాల పరంగా చూసినప్పుడు కొన్ని ప్రధాన రాష్ట్రాలలో తప్ప అంతటా 15 నుండి 25శాతం వరకు నిరుద్యోగం తాండవిస్తున్నది. జమ్ము కాశ్మీర్‌లో 24.8శాతంగా ఉన్నది. మారుతున్న పరిస్థితులలో ఊడిపోతున్న ఉద్యోగాలు ఒకవైపు కలవరపెడుతుంటే ప్రభుత్వాల అనాలోచిత చర్యలు పరిస్థితిని అధ్వానపరుస్తున్నాయి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ద్వారా ప్రతి కంపెనీ ప్రతి ఏటా తమ లాభాల్లో రెండు శాతం మేర ఖర్చు చేసి వెనుకబడిన ప్రాంతాలలో వెనుకబడిన వారికి చేయూతనిచ్చే కార్యక్రమాలను చేయాలని నిబంధన ఉన్నది. దీనికి నీళ్లొదిలి సి.ఎస్.ఆర్ నిధులను ఉపాధి కల్పనకు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వమే కార్పొరేట్ కంపెనీలకు వెసులుబాటు నిచ్చింది.ఇది పూర్తిగా అనాలోచిత చర్య.

> రాజకీయ లక్ష్యాలు అధికార పీఠం కోసం మాత్రమే పరితపిస్తున్నప్పుడు ప్రజా జీవితాల్లో సహాయక కార్యక్రమాలు తప్ప దూరదృష్టి గల పునాదులు నామమాత్రంగానే కనిపిస్తాయి. దేశంలో ప్రతి ఐదు రోజులకు ఒక శతసహస్ర కోటీశ్వరుడు పుట్టుకొస్తున్నారంటే దానికి వేల రెట్లు ప్రజలు పేదలుగా మారుతున్నట్టేనని గతంలోనే ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు తేల్చేశాయి. సామాన్యులు బిలియనీర్లు కావాలని కోరుకోవట్లేదు గానీ బికార్లు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అయితే నిరుద్యోగ సమస్యను ముంచుకొస్తున్న ముప్పుగా భావించకపోతే మూల్యం మరీ

ఉపాధి కల్పన దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిది. దానిని సహాయ కార్యక్రమాల స్థాయికి దిగజార్చకూడదు. సరైన పాలసీ విధానాలను అవలంబిస్తే విరివిగా అందుబాటులో ఉన్న కార్మికులను ఉపయోగించుకొని త్వరితగతిన అభివృద్ధి సాధించవచ్చు కానీ రాజకీయ లక్ష్యాలు అధికార పీఠం కోసం మాత్రమే పరితపిస్తున్నప్పుడు ప్రజా జీవితాల్లో సహాయక కార్యక్రమాలు తప్ప దూరదృష్టి గల పునాదులు నామమాత్రంగానే కనిపిస్తాయి. దేశంలో ప్రతి ఐదు రోజులకు ఒక శతసహస్ర కోటీశ్వరుడు పుట్టుకొస్తున్నారంటే దానికి వేల రెట్లు ప్రజలు పేదలుగా మారుతున్నట్టేనని గతంలోనే ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు తేల్చేశాయి. సామాన్యులు బిలియనీర్లు కావాలని కోరుకోవట్లేదు గానీ బికార్లు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అయితే నిరుద్యోగ సమస్యను ముంచుకొస్తున్న ముప్పుగా భావించకపోతే మూల్యం మరీ భారమౌతుంది. ■

మెయిల్ @ నవతెలంగాణ

శిశుసంరక్షణ నిలయాలు ఏర్పాటు చేయాలి

దక్షిణ భారతదేశంలో బొగ్గు గనులున్న ఏకైక సంస్థ సింగరేణి.ఇది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటుంది. ఇంధనం, విద్యుత్తుకు అవసరమయ్యే బొగ్గును సరఫరా చేస్తుంది. సంస్థ పరంగా, ఇతరత్రా దాదాపు రెండువేలకు పైగా మహిళా ఉద్యోగులు ఇందులో పనిచేస్తున్నారు కానీ మహిళలకు ప్రత్యేకంగా అవసరమయ్యే విశ్రాంతి గదులు, శిశు సంరక్షణ నిలయాలు (క్రెచ్‌లు) కల్పించబడలేదు. ఫలితంగా వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శిశు సంరక్షణ నిలయాలు లేకపోవడం వల్ల పిల్లల ఆలనా పాలన కోసం వారు పరితపిస్తుంటారు. పిల్లల మీద ధ్యాసతో విధులకు సరైన న్యాయం చేయడం లేదని వాపోతున్నారు. మాట మాట్లాడితే 'ఆకాశంలో సగం..మన మహిళాలోకం' అని చెప్పే నేతలు వారికి కనీస అవసరాలను కూడా కల్పించలేకపోతున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెబుతోంది. కానీ చట్టాల్లో రూపొం దించిన వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. ఫ్యాక్టరీస్ అండ్ మైన్స్ ప్రకారం మహిళలకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులు, శిశు సంరక్షణక నిలయాలు ఏర్పాటు చేయాలని పేర్కొంది. అయినప్పటికీ సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సింగరేణిలో పనిచేసే మహిళలు, ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చొరవ చూపాల్సిన అవసరమున్నది.

- దండంరాజు రాంచందర్ రావు

ఫెడరల్ స్ఫూర్తిని బలహీనపరుస్తుంది

'జమిలీ'పై కేరళ ముఖ్యమంత్రి పినరయి

- దాని వెనుక రహస్య ఎజెండా ఉన్నదని విమర్శ
- సంఘ్ కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపు



తిరువనంతపురం : 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం దేశ సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తుందని తెలిపారు. దేశంలో జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం తీసుకున్న నిర్ణయం వెనుక రహస్య ఎజెండా ఉన్నదని విమర్శిం చారు. 'సమాఖ్య వ్యవస్థను తటస్థం చేసేందుకు, కేంద్రానికి విశేషాధికా రాలు కట్టబెట్టేందుకు రహస్య అజెండాను రూపొందించారు' అని పినరయి మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్ పెట్టారు.

భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వైవిధ్యాన్ని నాశనం చేసేందుకే ఒకే ఎన్నిక నినాదాన్ని అందిపుచ్చుకున్నారని పినరయి తెలిపారు. 'దేశంలో ప్రస్తుతం ఉన్న ఎన్నికల రాజకీయాలను అధ్యక్ష తరహాకు మార్చేందుకు సంఘ్ పరివార్ రహస్య ప్రయత్నం చేస్తోంది. ప్రతి రాష్ట్రంలో పరిస్థితులు, నేపథ్యం భిన్నంగా ఉంటాయి. వాటినిపరిశీలించకుండా, రాష్ట్రాలలో తలెత్తుతున్న రాజకీయ అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం లేదా ప్రజల తీర్పును బేఖాతరు చేసి కేంద్ర పాలనను రుద్దడం వంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తాయి. భారతీయ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను అణచివేసేందుకు సంఘ్ పరివార్ చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశంలోని ప్రజాస్వామ్య సమాజం ముందుకు రావాలి' అని పినరయి విజయన్ పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన ..!

విధుల నుంచి తప్పించాలని తల్లిదండ్రుల వినతి

తప్పు చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్ మళ్లీ విధుల్లోకి..



నవతెలంగాణ-పెద్దవూర

పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలికలపై వికృత చేష్టలకు పాల్పడ్డాడు. బాత్రూమ్‌లకు వెళ్లిన సమయంలో వీడియో తీసేందుకు యత్నించాడంటూ విద్యార్థినులు ఆరోపించారు. ఈ క్రమంలో అతన్ని విధుల నుంచి తప్పించాలంటూ తల్లిదండ్రులు పాఠశాల నిర్వాహకులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం వెల్మగూడెంలో ఆక్స్‌ఫర్డ్ మన్యూ రత్ ఎడ్యుకేషన్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. ఆగస్టు 17న ఘటన జరిగితే.. మూడు నాలుగు రోజులుగా తల్లిదండ్రులు పెట్టిన లెటర్ వైరల్ అవుతుండటం గమనార్హం. విద్యార్థినులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..

సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో ఎల్‌కేజీ నుంచి 9వ తరగతి వరకు ఉంది. ఇందులో 480 మంది విద్యార్థులు చదువుతున్నారు. కేరళకు చెందిన ఒక ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినులు తెలిపారు. "బాత్‌రూమ్‌లకు వెళ్లే సమయంలో అక్కడికెళ్లి వీడియో తీసేందుకు యత్నించాడు. బాత్‌రూముల్లోకి తొంగి చూడటం లాంటి వికృత చేష్టలకు పాల్పడుతు న్నాడు" అని విద్యార్థినులు తల్లిదండ్రులకు చెప్పారు. తల్లిదండ్రులు సంతకాలు చేసిన లెటర్‌ను ఆగస్టు 17న ప్రిన్సిపాల్‌కు అందజేశారు. జాన్‌రీన్ అనే టీచర్‌ను తొలగించాలని కోరారు. అనంతరం అప్పటి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయున్ని విధుల నుంచి తప్పించారు. ఈ విషయం తెలుసుకున్న ఆక్స్‌ఫర్డ్ మన్యూ రత్ సొసైటీ ట్రస్ట్ చైర్మెన్ అజయ్ థామస్ అమెరికా నుంచే ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించారు. తప్పు చేశాడని ఎవరిపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారో.. ఆ టీచర్‌నే మళ్లీ విధుల్లోకి తీసుకున్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోలేదని తెలిసింది.

ఈ విషయంపై కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్‌ను వివరణ అడగ్గా.. తాను వచ్చి వారం రోజులే అయిందన్నారు. గతంలో ఏం జరిగిందో తనకు తెలియదని, ప్రస్తుతం ఏడుగురు టీచర్లు బీఈడీ, ఎంఈడీ చేసిన వాళ్లు ఉన్నారని చెప్పారు. మిగతా వాళ్లంతా డిగ్రీ, ఇంటర్ పూర్తి అయినవాళు న్నారన్నారు. ప్రస్తుతం స్కూల్‌లో ఎలాంటి ఇబ్బందులూ లేవని చెప్పారు. ఉపాధ్యాయుడు జాన్‌రిన్‌ను విషయంపై వివరణ కోరగా.. గత ప్రిన్సిపాల్ తనపై కావాలనే నిందలు మోపారన్నారు. తాను బాత్రూముల్లోకి తొంగి చూడలేదన్నారు.

గురుకుల విద్యార్థుల ఆచూకీ లభ్యం

తల్లిదండ్రులకు అప్పగింత : విలేకరుల సమావేశంలో డీఎస్పీ గిరిబాబు



నవతెలంగాణ -దేవరకొండ

నల్లగొండ జిల్లా దేవరకొండలోని తెలంగాణ మైనార్టీ గురుకుల సంక్షేమ పాఠశాల నుంచి మంగళవారం వెళ్లిపోయిన ముగ్గురు విద్యార్థులు దొరికినట్టు డీఎస్పీ గిరిబాబు తెలిపారు. బుధవారం దేవరకొండలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ముగ్గురు విద్యార్థులు కాంపౌండ్ వాల్ దూకి పారిపోయిన విషయంపై ఆ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హనుమంతు అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఆరు స్పెషల్ టీంలతో కలిసి టెక్నికల్ టీం విచారణ చేపట్టింది. పాఠశాల నుంచి వెళ్లిపోయిన విద్యార్థుల్లో పాలకీడు మండలం జాన్‌పహాడ్‌కు చెందిన షేక్ తౌఫిక్ గతంలో ఇబ్రహీంపట్నంలో చికెన్ షాపులో పని చేశాడు. దీంతో ఆ షాపు యజమానిచ్చిన రూ.200తో హైదరాబాద్ వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా బుధవారం రాత్రి 11 గంటలకు వీరిని పోలీసులు గమనించి పట్టుకున్నారు. దొరికిన ముగ్గురు విద్యార్థులను గురువారం దేవరకొండ సీఐ నరసింహులు, ఎస్ఐ అజ్మీర్ రమేష్, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ గౌడ్, సబ్ డివిజన్ ఐదుగురు ఎస్ఐలు టీములుగా ఏర్పడి విద్యార్థులను కనిపెట్టారు. వారిని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు అశోక్ సమయంలో తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన ముగ్గురు విద్యార్థులను 24 గంటలలో పట్టుకున్న పోలీసుల బృందాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, డీఎస్పీ గిరిబాబు అభినందించారు. పాఠశాలకు ఆరు కల్లు ప్యాకెట్లు ఎలా వచ్చాయో విచారణ చేపడతామని తెలిపారు. విద్యార్థులను వెతకడానికి ఎస్పీతోపాటు జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. అదనపు కలెక్టర్ కూడా తమకు సహకరించారని తెలిపారు. సమావేశంలో సీఐ నరసింహులు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఉన్నారు.

వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు!

23న భవన నిర్మాణ కార్మికుల చలో హైదరాబాద్

- ప్రభుత్వమే సంక్షేమ పథకాలు అందించాలి : విలేకర్ల సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల జేఏసీ నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు రక్షణతోపాటు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు భవన నిర్మాణ కార్మిక సంఘాల ఐక్య వేదిక (జేఏసీ) ప్రకటించింది. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ సంఖ్య కలిగిన భవన నిర్మాణ రంగం కార్మికుల సంక్షేమం పట్ల సర్కార్‌కు చిత్త శుద్ధి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ స్కీంను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటంతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుంటుందని తెలిపారు. 'మాది ప్రజా ప్రభుత్వమని పదేపదే చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కార్ మా ఆవేదనను పట్టించుకోకపోతే..ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం' అంటూ హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు, తెలంగాణ ప్రగతిశీల మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మేష్, భవన నిర్మాణ రాష్ట్ర కార్మిక సంఘం(బీఎస్ఆర్‌కేఎస్) రాష్ట్ర అధ్యక్షులు కామెల్ల ఐలన్న, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) నాయకులు అనురాధ, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం(ఎస్‌బీఎన్‌కేఎస్) అధ్యక్షులు కుమార్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అధ్యక్షులు చిన్నారావు పాల్గొన్నారు.

కోటంరాజు మాట్లాడుతూ తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత అంగవైకల్యం, పాక్షిక అంగవైకల్యం సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించే కార్యక్రమానికి ప్రభుత్వం పూనుకుంటుందని చెప్పారు. ఈ నిర్ణయం అమలు ద్వారా కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమంగా కార్మికుల సంక్షేమాన్ని ప్రయివేట్ శక్తులకు దారాదత్తం చేసే కుట్రకు ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని నమ్మబలికి..ఇప్పుడు తన బాధ్యతల నుండి తప్పుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఈ నెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ, సంక్షేమ భవనం ముందు ధర్నా చేస్తామని చెప్పారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు.

హన్మేష్ మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అమలు చేస్తున్న ప్రమాద బీమాను తగ్గించటమేంటని ప్రశ్నించారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలి, ప్రయివేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడే కుట్రకు సర్కార్ కుయుక్తులు పన్నుతున్నదని చెప్పారు. మోడీ సర్కార్ తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్లలో భాగమే ఈ చర్య అని తెలిపారు. ఐలన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఉన్నారని చెప్పారు. అయితే 15.9 లక్షల మంది మాత్రమే బోర్డులో రెన్యూవల్ చేసుకున్నట్టు చూపారన్నారు. మరి మిగతా వారి సంగతేంటని ప్రశ్నించారు.

అనురాధ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగానికి ఎలాంటి సంబంధం లేని గిగ్ వర్కర్స్‌ను కూడా బోర్డులో మెర్జ్ చేస్తున్నట్టు టెండర్ నోటీసులో ప్రకటించారనీ,వారికి ప్రీమియం ఎక్కడ నుంచి చెల్లిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం వల్ల వెల్ఫేర్ బోర్డు నిధులను బిల్డింగ్ కార్మికులకు అందకుండా చేసి కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టి పెద్ద పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టటం కోసమే ప్రభుత్వం టెండర్లకు పిలుస్తున్నదని చెప్పారు.

ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

బీజేపీకి వ్యతిరేకంగా లౌకిక పార్టీలను సమీకరించిన ఏచూరి

- నూతన ఆర్థిక విధానాలను ప్రతిఘటించిన నేత : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- ఇబ్రహీంపట్నంలో సంతాపసభ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీజేపీ, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలను సమీకరించిన ఉద్యమ ధీరుడు ఏచూరి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. నూతన ఆర్థిక విధా నాల ప్రమాదాన్ని ఆరంభంలోనే ప్రతిఘటించా రని, వాటి అమలుకు వ్యతిరేకంగా దేశ ప్రజలను ఉద్యమాల వైపు నడిపించిన నేత ఏచూరి అని అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అంబే ద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాపసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాల వైపు నిలిచారన్నారు. జేఎన్‌యూకు మూడు సార్లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారన్నారు. ఏచూరి పోరాట పటిమను గుర్తించి పుచ్చలపల్లి సుందరయ్య ప్రోత్సహించారని తెలిపారు. దేశంలోని అన్ని రకాల చరిత్రలు, సంస్కృతులపై ఆయనకు పట్టుందన్నారు. అందుకే అనేక భాషల్లో అనర్గళంగా మాట్లాడగలిగేవారని గుర్తు చేశారు. 1990లో అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాలు, ప్రజలపై వాటి ప్రభావం ఎలా ఉంటుందో చాలా వివరంగా చెప్పారన్నారు. బీజేపీ మతోన్మాద పోకడలపై దేశంలోని అన్ని పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఏచూరి కీలకంగా పనిచేశారన్నారు. దేశంలో ప్రస్తుతం తీవ్ర పరిణామాలు జరుగుతున్నాయని, జమిలీ ఎన్నికలు జరగాలని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. దేశ చరిత్రను వక్రీకరించాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బీజేపీ మతం రంగు పూస్తున్నదని విమర్శించారు. భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దొరలు, భూస్వాములు, రజాకార్ల ఆగడాలకు, అణచివేతలకు వ్యతిరేకంగా ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో తిరుగుబాటు చేశారని తెలిపారు. 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన ఘనత ఈ పోరాటానిదన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో మూడు వేల గ్రామాల్లో ప్రజా రాజ్యం స్థాపించారన్నారు. ఆర్థిక దోపిడీ, సామాజిక అణచివేతను సీతారాం ఏచూరి తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ఆ విధానాలకు వ్యతిరేకంగా అనేక పుస్తకాలు, వ్యాసాలు రాశారన్నారు. ఏచూరి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాదయ్య, సామెల్, కవిత, శోభన్, జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ జంగయ్య, ఆలంపల్లి నర్సింహ, ఈ. నర్సింహ, శ్యాంసుందర్, జగన్, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిపక్షాల గ్లోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

రైతు సంక్షేమమే ధ్యేయం : మంత్రి జూపల్లి కృష్ణారావు

పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు : నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్

ప్రజాప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీల గ్లోబెల్స్ ప్రచారాన్ని రైతులు, ప్రజలు నమ్మొద్దని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. బెక్కేరి అనిత చైర్‌పర్సన్‌గా, విజయ్ కుమార్ వైస్ చైర్మెన్‌గా, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రుణమాఫీతో రైతాంగాన్ని రుణ విముక్తి చేశారని తెలిపారు. అధికారం కోల్పోయిన నిరాశలో బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రజాప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. త్వరలో ఎకరానికి ఏడాదికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని, ప్రతి నియోజకవర్గానికీ 3,500 ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. రైతుల ఆదాయం పెంచేందుకు ఎన్ని మార్గాలు ఉన్నాయో కొత్తగా ఎన్నికైన ఈ కమిటీ అధ్యయనం చేసి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా.. పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పదవులు తప్పక వస్తాయని తెలిపారు. రైతు రుణమాఫీలో సాంకేతిక కారణాల వల్ల అందని వారికి ప్రభుత్వం వర్తింపచేస్తుందని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కూల్చే దమ్ము బీఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ మామిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి జై అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రేషన్‌కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహతో కలిసి గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. కొత్త రేషన్ కార్డుల కోసం అక్టోబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. అర్హులందరికీ కార్డులందాలనీ, అదే సందర్భంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డిఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

'జమిలీ' కాదు.. మహిళా కోటా లెక్క తేల్చండి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

- మోడీ విధానాలతోనే మహిళలపై పెరుగుతున్న అకృత్యాలు : ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గవీటి సరళ
- భద్రాచలంలో అట్టహాసంగా ప్రారంభమైన ఐద్వా జిల్లా మూడవ మహాసభ



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

జమిలీ ఎన్నికల పేరుతో మరో కొత్త నాటకానికి తెరలేపిన ప్రధాని మోడీ.. ముందు చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోటా లెక్క తేల్చాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ ఆవరణలో ప్రారంభమైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా మూడవ మహాసభలో ఆమె మాట్లాడారు. మోడీ మూడోసారి అధికారం చేపట్టాక భారత రాజ్యాంగం అత్యంత ప్రమాదంలో పడిందని అన్నారు. ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరల ప్రభావంతో మహిళలు, శిశువులకు పోషకాహారం అందకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రభావంతో గడిచిన పదేండ్లలో ఎంతోమంది మహిళలు, శిశువులు పౌష్టికాహార లోపంతోనే మృత్యువాత పడ్డారని, ఇంకా ఆ ప్రభావం ఉందని తెలిపారు. దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టలేని చేతకాని మోడీ.. రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపుతానని ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. ఉద్యమాల గడ్డయిన భద్రాచలం పట్టణంలో నిర్వహిస్తున్న ఈ మహాసభలో భవిష్యత్ కర్తవ్యాలు నిర్ణయించుకొని రానున్న రోజుల్లో మహిళలు స్వేచ్ఛగా, చైతన్యవంతంగా నిలిచేందుకు కావలసిన పోరాటాలను రూపొందించుకుంటామని స్పష్టం చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా విద్య, ఉపాధి అవకాశాలతో పాటు సమాన పనికి సమాన వేతనం కోసం పలు తీర్మానాలను ఈ మహాసభలో చర్చించనున్నట్టు తెలిపారు. భవిష్యత్తు మహిళా ఉద్యమానికి ఈ మహాసభ దిక్సూచి చూపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మోడీ విధానాలతోనే మహిళలపై దాడులు : రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ

సనాతన ధర్మం పేరుతో బీజేపీ, దాని అనుబంధ సంస్థలు మహిళా స్వేచ్ఛను హరించే కుట్రలు చేస్తున్నాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గవీటి సరళ అన్నారు. మోడీ నియంతృత్వ విధానంతోనే దేశవ్యాప్తంగా రోజురోజుకీ మహిళలు, యువతులపై దాడులు, వివక్ష పెరిగిపోతున్నాయని చెప్పారు. పశ్చిమబెంగాల్లో వైద్య విద్యార్థినిపై అత్యంత పాశవికంగా లైంగికదాడి, హత్య జరిగినా మోడీ నోరు విప్పలేదని, మరోపక్క మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసి హింసిచ్చినా కనీసం ఆ ప్రాంతాన్ని కూడా సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై మోడీకి ఉన్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. మహిళల రక్షణ కోసం తీసుకొచ్చిన చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని, మతం ముసుగులో మహిళలపై అనేక రకాల దాడులకు కాషాయ మూకలు తెగిస్తున్నాయని అన్నారు. మహిళా హక్కులు, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేది ఐద్వా ఒక్కటేనని, అటువంటి మహిళా సంఘం మహాసభలు ఎంతో మంది అమర వీరులు తమ ప్రాణాలను బలిదానం చేసిన భద్రాచలం గడ్డపై నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. మహిళా హక్కులను కాలరాస్తున్న మోడీని గద్దె దించేందుకు మహిళలందరూ ఐక్యమై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనకు మహిళలు ఉద్యమించాలి

ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమసమాజ స్థాపనకు మహిళలు ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణ జ్యోతి పిలుపునిచ్చారు. ఆదిమ సమాజం నుంచి పెట్టుబడిదారీ సమాజం వరకు సామాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. గురువారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కారల్‌మార్క్స్ కాలనీ శ్రామిక భవనంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు వంగాల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఐద్వా జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఐద్వా మహబూబ్‌నగర్ సీనియర్ నాయకులు లక్ష్మీదేవమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం అరుణజ్యోతి మాట్లాడుతూ... ఆకలి సూచిలో భారతదేశం 111వ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం నూటికి 56 శాతం మంది మహిళలు రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పోషకాహారమందక అనేక జబ్బుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్లుగా, కలెక్టర్లుగా, ఇంజనీర్లుగా సైంటిస్టులుగా.. ఇలా అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నా మహిళలపై లైంగిక వేధింపులు నిత్యకృత్యంగా మారడం శోచనీయ మని అన్నారు. ప్రధాని మోడీ 'భేటి బచావో భేటి పడావో' లాంటి నినాదాలు తీసుకొచ్చినా, చట్టాలు చేసినా.. లైంగికదాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. చట్టాలన్నీ ఉన్నవాళ్ల చుట్టాలు గానే మారుతున్నాయని ఆరోపించారు. మరో పక్క మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వాయిదాలు వేస్తూ బీజేపీ ప్రభుత్వం దాటవేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును అమలు చేయాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే మహిళా పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రీతి, నాయకులు ఉషారాణి, రజిత, సౌందర్య, గీత, పులి శ్రీదేవి, జ్ఞానేశ్వరి, వెంకటమ్మ, రాజీరమ్మ, దబ్బెడ సారక్క, కోమల తదితరులు పాల్గొన్నారు.





కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులు

- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరిస్తోన్న బీజేపీ : సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి
- రాఘవపురంలో పీఎన్ఎం శౌర్యయాత్ర

నవతెలంగాణ-మోతె

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, కానీ బీజేపీ నేడు దాన్ని వక్రీకరిస్తోందని సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవపురం గ్రామానికి ప్రజానాట్యమండలి శౌర్యయాత్ర చేరుకుంది. కోరిపెల్లి లింగయ్య జ్ఞాపకార్థం 'వీర తెలంగాణ' వీధి నాటకం ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ ముస్లిం, హిందువులకు మధ్య జరిగిన పోరాటంగా వక్రీకరిస్తోందన్నారు. దీన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. తెలంగాణలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన మహోత్తరమైన పోరాటంలో దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ, ఠాన్ నాయక్ షోయబుల్లాఖాన్ లాంటి ఎందరో వీరులు అశువులుబాసారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డితోపాటు మగ్దుం మొయినుద్దీన్, జవ్వాద్ రజ్వీ, ఆలం ఖుందమీరి, షౌకత్‌ఉస్మాని ముస్లిం నాయకులు కూడా నిజాంపై పోరాటం చేశారని గుర్తుచేశారు. బీజేపీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మహత్తర తెలంగాణ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెళ్లి సైదులు, సూర్యాపేట వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాస్ సాయికుమార్, మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్ రెడ్డి, నాయకులు కిన్నెర పోతయ్య, కాంపాటి శ్రీను, బి.వెంకటేశ్వర్లు, రేపాల వెంకన్న, జంపాల సవ్వరాజ్యం, మణెమ్మ, రవిచంద్ర, సైదులు పాల్గొన్నారు.

కులగణన తరువాతే స్థానిక ఎన్నికలు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు రవీంద్రభారతిలో సన్మానం




నవతెలంగాణ-కల్చరల్

రాష్ట్రంలో కులగణన చేసిన తరువాతే స్థానిక ఎన్నికలు జరుగుతాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలన్నది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఓబీసీ ఎంపీల ఫోరం నిర్వహణలో శుక్రవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించి ఆ వర్గాల పట్ల అధిష్టానం తన నిబద్ధతను చాటుతున్నదన్నారు. మహేష్‌కుమార్ క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ జెండా మోసి ఈ స్థాయికి ఎదిగారని చెప్పారు. మహేష్ కుమార్ నాయకత్వంలో పార్టీ మరింత ముందుకు పోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన వారు పదవులకు వన్నె తెస్తారని అన్నారు. అధ్యక్షత వహించిన మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం బలహీన వర్గాలకు చెందిన ఖర్గేకు, రాష్ట్రంలో మహేష్‌గౌడ్‌కు పార్టీ పగ్గాలు ఇచ్చిందన్నారు. ఇది సోనియా, రాహుల్ గాంధీకి బడుగు, బలహీన వర్గాలపై ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, ఆది శ్రీనివాస్, రాజ్యసభ మాజీ సభ్యులు కేశవరావు, కోదండరెడ్డి, బీసీ సంఘాల జాతీయ నాయకులు జాజుల శ్రీనివాస్, పలు కుల సంఘాల నాయకులు పాల్గొని మహేష్ కుమార్‌గౌడ్‌ను పూల దండలతో సన్మానించారు.

పంటలపై అడవి జంతువుల దాడులు

- పరిహారం కోసం 25న చలో ఢిల్లీ...ధర్నా : తెలంగాణ రైతు సంఘం పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అడవి జంతువులు దాడి చేసి పంటలను నాశనం చేస్తున్నాయని తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్ తెలిపారు. పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. పంటలకు నష్టపరిహారం కోరుతూ ఈనెల 25న చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ధర్నాను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం హైదారాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్ వద్ద తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్, పి.ఆశయ్య, సాంబశివ, రేపాకుల శ్రీనివాస్, మహేందర్‌తో కలిసి ఆయన చలో ఢిల్లీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ పులులు, ఏనుగులు, కోతులు, అడవి పందులు, నెమళ్లు పంటలపై దాడి చేయడంతో తీవ్రంగా పంట నష్ట జరుగుతున్నదని చెప్పారు. అభయ అరణ్యాల సమీపంలో పంటలు పెద్ద ఎత్తున దెబ్బతింటున్నాయన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు దేశంలో పులుల వల్ల 300 మంది, ఏనుగుల వల్ల 2,700 మంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వారికి ఎలాంటి పరిహారం ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోతులు అడవి పందులు, నెమళ్ల వల్ల పంటలనే మార్పిడి చేసుకుంటున్నారని చెప్పారు. వీటిపై దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఈ నెల 25న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరగనున్న ధర్నాలో పాల్గొనాల్సిందిగా కోరారు.

సీఎం సహాయనిధికి సింగరేణి రూ.10.25 కోట్ల విరాళం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధికి సింగరేణి సంస్థ రూ.10కోట్ల 25లక్షల 65వేల 273 విరాళం అందజేసిన సింగరేణి సంస్థ.విరాళాన్ని అందజేసింది. ఆ సంస్థ ఎండీ బలరాం, కార్మిక సంఘాల నేతలు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి చెక్కును అందజేశారు. .సీఎం సహాయ నిధికి సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రూ.2.50 లక్షలు, ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ ప్రెసిడెంట్ ఘట్టమనేని ఆదిశేషగిరి రావు రూ.25లక్షలు అందజేశారు.

ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్

ఆఫీసర్ క్యాడర్ కల్పించాలి

- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ముషీరాబాద్ గోల్కొండ చౌరస్తా వద్ద ఆరోగ్య మిత్రలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ పథకం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఆయుష్మాన్ భారత్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పథకాలకు సంబంధించి ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎంబీఏ, పీజీ, డిగ్రీ అర్హతతో ఆరోగ్యమిత్రలు 24 గంటలు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ సేవలను అత్యంత చేరువ చేస్తూ 16 సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారని చెప్పారు. లక్షల మందికి ఆపరేషన్స్ ఈ పథకంలో జరిగాయని ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం అభినందించిందని గుర్తు చేశారు.

ఇప్పటివరకు ఎన్నో అవార్డులు సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి.. దేశవ్యాప్తంగా మంచి పేరు తీసుకు రావడంలో ఆరోగ్య మిత్రలు ఎంతో కృషి చేశారన్నారు. అయితే, వీరికి ఇస్తున్న వేతనాలు తక్కువగా ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇస్తున్న వేతనంలో సగం రవాణా ఖర్చులకు, మిగతా వేతనం ఇంటి అద్దెకు పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలని, టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు.

విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

కరెంటు చార్జీల భారం తప్పదా?

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు విద్యుత్ చార్జీల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఒకవేళ విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రెవిన్యూ లోటును పూడ్చుకోవడానికి రూ.1,200 కోట్ల ఆదాయం లభిస్తుందని డిస్కాంలు అంచనా వేస్తున్నాయి. అయితే పెంపు ప్రతిపాదనలపై ఈఆర్సీ బహిరంగ విచారణ చేసిన తరువాతే నిర్ణయం వెలువడుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు 90 రోజుల సమయం పడుతుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాతే చార్జీల సవరణ అనేది అమల్లోకి వస్తుందని ఆయా వర్గాలు వివరించాయి. బహిరంగ విచారణతో గృహాలకు వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు స్థిరచార్జీ ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా దాన్ని రూ.50కు పెంచడానికి అనుమతించాలని డిస్కాంలు తమ నివేదికల్లో కోరాయి. అలాగే అన్ని కేటగిరీల పరిశ్రమల నుంచి యూనిట్‌కు రూ.7.65 చొప్పున వసూలు చేసేందుకు అనుమతించాలని కోరాయి. వాటి నుంచి కిలోవాట్‌కు రూ.475 చొప్పున వసూలు చేస్తున్న స్థిరచార్జీని రూ.500కు పెంచాలని అవి ప్రతిపాదించాయి. ప్రభుత్వం గృహజ్యోతి కింద నెలకు 200 యూనిట్లలోపు కరెంటు వాడుకునే గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తోన్న సంగతి విదితమే. మరోవైపు 299 యూనిట్ల వరకు వాడుకునే ఇండ్లకు ఎలాంటి స్థిరచార్జీ పెంపు ఉండదు. రాష్ట్రంలో మొత్తం కోటీ 30 లక్షలకు పైగా ఇండ్లకు కరెంటు కనెక్షన్లు ఉండగా వీటిలో 300 యూనిట్లలోపు వాడుకునేవారు 80 శాతానికిపైగా ఉన్నారు. ఈ నివేదికను 2023 నవంబరు 30 నాటికి ఈఆర్సీకి ఇవ్వాల్సి ఉన్నా అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఇవ్వలేదు. దీంతో 2024 జనవరి చివరి నాటికి ఇవ్వాలని ఈఆర్సీ ఆదేశించినా లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆలస్యమైంది. దాంతో ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు ఆలస్యానికి 21 లక్షల జరిమానాను డిస్కాంల నుంచి ఈఆర్సీ వసూలు చేసింది. ఏఆర్ఆర్‌లు ఇవ్వడంలో జాప్యం చేసినందుకు డిస్కాంల ఈక్విటీలో నెలకు 0.5 శాతం చొప్పున వసూలు చేస్తామని ఈఆర్సీ చెప్పింది. ఇది కూడా డిస్కాంలకు నష్టమేనని తెలుస్తోంది.

న్యాయవ్యవస్థపై నిరాధార ఆరోపణలు తగదు

బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుపై హైకోర్టు ఆగ్రహం





నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

న్యాయవ్యవస్థపై నిరాధార ఆరోపణలు చేయటం క్షంతవ్యం కాదంటూ బీజేపీ పార్లమెంట్ సభ్యుడు ఎం.రఘునందన్‌రావుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మీడియా భేటీల్లో ఇష్టం వచ్చినట్టు ఎలా మాట్లాడతారని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇస్తూ కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఎంపీ రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడుతూ జ్యుడీషియరీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారనీ, ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి జడ్జి లేఖ రాశారు. న్యాయవ్యవస్థ ప్రతిష్టను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన ఎంపీపై విచారణ జరిపి ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ లేఖపై సుమోటోగా విచారణ జరిపేందుకు సీజే అంగీకరించారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. లేఖలోని అంశాలను పరిశీలించిన ధర్మాసనం.. ఎంపీకి నోటీసులు జారీ చేస్తూ విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది.

న్యాయమూర్తి లేఖలో ఏముంది..

'2014లోనే ఎన్ కన్వెన్షన్ కూలగొట్టాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందనీ.. అలాంటప్పుడు అదే అంశంపై మరో న్యాయమూర్తి విచారణ చేపట్టకూడదని ఎంపీ పేర్కొన్నారు. హౌస్ మోషన్ పిటిషన్ వేసిన వారికి స్టే ఎలా ఇస్తారు.. గతంలో ఈ అంశంపై కోర్టు విచారణ చేసిందా? లేదా? అన్న అంశాన్ని పరిశీలించరా.. అని ప్రశ్నించారు. ముందుగా న్యాయమూర్తులు తమ కండ్లకు గంతలు కట్టే రిబ్బన్‌లను తీసేసి, వారి చుట్టూ ఏమి జరుగుతుందో చూసి, ఆ తర్వాత మాత్రమే ఆదేశాలు జారీ చేయాలని న్యాయవ్యవస్థపై తీవ్ర ఆరోపణలు చేశారు. వివిధ కారణాలను తెలుపుతూ న్యాయవాదులు పిటిషన్లు దాఖలు చేయగా కోర్టులు స్టే ఉత్తర్వులు మంజూరు చేస్తున్నాయని మాట్లాడారు. ఒక్కసారి స్టే ఉత్తర్వులు వచ్చిన తర్వాత.. ఆ పిటిషన్లను రిజిస్ట్రీ ఎందుకు విచారణ జాబితాలో చేర్చడం లేదని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి పరిశీలించాలని సూచించారు. జ్యుడీషియరీపై ధిక్కార వ్యాఖ్యలు చేయడంపై విలేకరి ఆందోళన వ్యక్తం చేయగా, అలా చెప్పే హక్కు తనకు ఉందని పునరుద్ఘాటించారు. తన వ్యాఖ్యలను, చర్యలను సమర్థించుకున్నారు. న్యాయమూర్తులు కూడా చట్టాన్ని నేర్చుకోవాలనీ, తెలుసుకోవాలనీ, న్యాయవ్యవస్థపై గౌరవంతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని చెప్పారు. న్యాయవ్యవస్థపై తీవ్ర అసహనం వ్యక్తం చేయటంతో పాటు సమాజం దృష్టిలో అపకీర్తి కలిగేలా ప్రవర్తించారు. తన మనోభావాలను ప్రచారం చేయాలని భావించారు. అంతేకాదు.. వరుసగా ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ, న్యాయవ్యవస్థపై ధిక్కార ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఈ అంశాన్ని ఇలాగే విస్మరించినట్లయితే అది న్యాయవ్యవస్థ ప్రతిష్టకు భంగం కలిగించడమే కాకుండా రూల్ ఆఫ్ లా అమలుకు తీవ్ర ఆటంకం కలిగిస్తుంది' అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

ఈఆర్‌సీకి హైకోర్టు నోటీసులు

మార్చిలో ఇచ్చిన నోటిఫికేషన్ ఖాళీల భర్తీపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్‌సీ)కి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రెండు వారాలు సమయం ఇస్తూ, ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చేనెల 3కు వాయిదా వేసింది. '28 ఉద్యోగాల భర్తీ కోసం మార్చి 8న ఈఆర్‌సీ నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిలో 12 ఆఫీసర్, 16 ఇతర పోస్టులున్నాయి. డిప్యూటీ డైరెక్టర్ (కన్స్యూమర్ అసిస్టెన్స్) పోస్టుకు ఆర్.లక్ష్మారెడ్డిని ఎంపిక చేయడం చట్టవిరుద్ధం. ' అని కోరుతూ హైకోర్టులో పెద్దపల్లికి చెందిన నిరుద్యోగి మూల శ్రీధర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పుల్ల కార్తీక్ గురువారం విచారణ చేపట్టారు. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఈఆర్‌సీని ఆదేశించిన హైకోర్టు విచారణ వాయిదా వేసింది.

ఉత్తేజ భరితంగా తెలంగాణ సాయుధ పోరాట పాటకు

పరిపరిదండాలు

చరిత్రను ఎలుగెత్తుతూ అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ సాగిన కళా ప్రదర్శనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ సాంస్కృతిక రంగంపై చేస్తున్న దాడిని, చరిత్ర వక్రీకరణను, అసత్యప్రచారాలను తిప్పికొడుతూ ప్రజాకవులు, కళాకారులు సాయుధ పోరాట స్ఫూర్తిని ప్రజల్లో రగిలించారు. రెండు మతాల మధ్య కాదు.. దొరలు, పెత్తందారులు, నిజాం రాజు ఆగడాలకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అసలు చరిత్ర అంటూ తమ ఆటపాటల ద్వారా కండ్లకు కట్టేలా చూపారు. తమ పాటలు, నృత్యప్రదర్శనలు, నాటికల ద్వారా సాంస్కృతిక చైతన్యాన్ని కల్పించే ప్రయత్నం చేశారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన 'తెలంగాణ సాయుధ పోరాట పాటకు పరిపరిదండాలు' అనే కార్యక్రమం ఉత్తేజపూరిత వాతావరణంలో జరిగింది. మాటల్లేవ్..ఓన్లీ ఆటాపాటలే అంటూ చైతన్యకళారూపాల ప్రదర్శన నావ కొనసాగింది. ఆ కార్యక్రమంలో ప్రతి ప్రదర్శనా సభికులను ఆలోచింపజేసింది. 'పుల్లలమంటివి కదరా..పులి బిడ్డలమై వచ్చినమురో...' అంటూ ఆనాటి ప్రజలు సంఘటితమై దొరల ఆగడాలను తిప్పికొట్టిన వైనాన్ని కండ్లకు కడుతూ సుద్దాల ఆశోక్ తేజ పాట రోమాలు నిక్కపొడిచేలా సాగింది. 'ఎంత సాహసమైనది తెలంగాణ..ఎర్రజెండా ఎరుపు ఈనేలపైన..' అంటూ తెలంగాణ మట్టిలోనే ఉన్న పోరాటతత్వాన్ని చెబుతూ విమలక్క తన పాట ద్వారా ఉర్రూతలూగించారు. 'పల్లెటూరి పిల్లగాడా..పసులగాసే మొనగాడా పాలు మరిచి ఎన్నాళ్లయిందో...కొలువు కుదిరి ఎన్నాళ్లయిందో' అంటూ చదువుకోవాల్సిన వయస్సులో కన్నీరు కార్చడం, జీతం విషయంలో దొరలు చేసే మోసాలను ఎండగడుతూ ఆనాటి సామాజిక పరిస్థితులను భూదేవి తన పాట ద్వారా వినిపించారు. ఆనంగారి భాస్కర్ రచించిన పీఎన్ఎమ్ అమరవీరుల శౌర్యయాత్ర సాంగ్ ఆకట్టుకున్నది. టీపీఎన్ఎమ్ పల్లెనర్సింహ్మా 'నన్నుగన్న వీర తెలంగాణ ఓయమ్మ..పోరు నడిపిన పోరు గడప' అంటూ ఉర్రూతలూగించారు. 'బిడ్డలో.. మాబిడ్డలో..', 'బండెనక బండి కట్టి..' అంటూ ప్రజాకళామండలి జాని బృందం ఆడిపాడింది. 'ఆగదీ ప్రయాణం..అరుణారుణ ప్రస్థానం..పల్లె నుంచి ఢిల్లీ దాకా పేదతల్లి ఎర్రజెండా ఎగరేసేదాకా ఆగదీ ప్రయాణం...గాయం మనకు కొత్తనా?..కన్నీళ్లు మనకు తెలువదా..?' అంటూ పల్లెనర్సింహ్మా పాడిన పాట ప్రతిఒక్కరినీ పిడికిలి బిగించేలా చేసింది.

మునివేళ్లపై నిలబెట్టిన వీర తెలంగాణ వీధి నాటిక

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన వీరతెలంగాణ వీధినాటిక ఆలోచింపజేసింది. ఆనాటి రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కండ్లకు కట్టినట్టు చూపింది. రెండు మతాల మధ్య సాగిన పోరాటంగా చిత్రీకరిస్తున్న బీజేపీ విషప్రచారాన్ని ఎండగట్టింది. ఆనాడు దొరలు పేదలు భూములను లాక్కోవడం, మహిళలను చెరబట్టడం, నోటికాడి కూడును లాక్కోవడం, తిరగబడ్డ ప్రజలను అణచడానికి దొరలు నిజాం, మిలిటరీ సైన్యం అండను తీసుకోవడం లాంటి ఆనాటి దృశ్యచరిత్రను కండ్ల ముందుంచింది.



అరగంటకుపైగా సాగిన వీరతెలంగాణ వీధినాటిక సభికులను మునివేళ్లపై నిలబెట్టింది. ఆలోచింపజేసింది. చైతన్యాన్ని కలిగించింది.

చైతన్య శరథి దాశరధి నాటిక

ప్రముఖ కవి నందిని సిధారెడ్డి రచించిన చైతన్య శరథి దాశరధి నృత్యరూపకాన్ని ఇందిరా పరుశం బృందం అద్భుతంగా ప్రదర్శించింది. దాశరథి పాత్ర తప్ప మిగతా అంతా ఆడపిల్లలే అందులోని పాత్రలను ధరించడం గమనార్హం. ప్రతి పాత్రధారీ తమ హావభావాలను అద్భుతంగా ప్రదర్శించారు. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ నిజాం నిరంకుశత్వాన్ని దాశరథి ప్రశ్నించిన తీరును నృత్యరూపకం ద్వారా ఆలోచింపజేశారు.

త్యాగాల వాకిళ్లు, ది తెలుగు పీపుల్స్ స్ట్రగుల్ ఫర్ ల్యాండ్ అండ్ బ్రీమ్ పుస్తకాల ఆవిష్కరణ

ఆనంగారి భాస్కర్ రచించిన "త్యాగాల వాకిళ్లు" పుస్తకాన్ని ఎస్వీకే కార్యదర్శి ఎస్.వినయకుమార్, విమలక్క, నవతెలంగాణ పబ్లిషింగ్ ఎడిటర్ కె.ఆనందాచారి, జనరల్ మేనేజర్ వాసు, పీఎన్ఎమ్ రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ్మా, భూపతి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అంబేద్కర్ రచించిన, ట్రై కాంటినెంటల్ సహకారంతో ముద్రించిన "ది తెలుగు పీపుల్స్ స్ట్రగుల్ ఫర్ ల్యాండ్ అండ్ బ్రీమ్" పుస్తకాన్ని కూడా ఇదే వేదికపై ఆవిష్కరించారు.

బస్‌భవన్‌లో ఉద్యోగుల డిమాండ్స్ డే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఉద్యోగులు గురువారం డిమాండ్స్ డేను పాటించారు. సెప్టెంబర్ 12న ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం మేరకు డిమాండ్స్‌తో కూడిన బ్యాడ్జెస్‌ను ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు, రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి గౌడ్, ఎం.ఎన్.రావు తదితరులు బ్యాడ్జెస్‌ను పెట్టి సమస్యలను కార్మికులకు వివరించారు. ఆర్టీసీకి రావాల్సిన నెలకు రూ.430 కోట్లు రీయింబర్స్ చేయాలనీ, పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు రూట్ సర్వే చేసి రన్నింగ్ టైం ఇవ్వాలనీ, అన్ని ఖాళీలు రెగ్యులర్ ప్రాతిపదిక నియామకాలు చేయాలనీ, టిమ్స్‌లో అవసరమైన మార్పులు చేయాలనీ, మహాలక్ష్మి నేపథ్యంలో అయిన కేసులను సానుభూతితో ఎత్తివేయాలనీ, కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి ఎన్నికలు జరపాలనీ, సీసీఎస్ డెలిగేట్స్ కోసం ఎన్నికలు జరపడానికి అనుమతించాలని వారు డిమాండ్ చేశారు.

రైతుల అరెస్టులు అక్రమం

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రుణమాఫీ కోసం శాంతియుతంగా చలో ప్రజా భవన్‌కు పిలుపునిచ్చిన రైతుల అరెస్టులు అక్రమమని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను, రైతు సంఘాల నాయకులను ఎక్కడికక్కడ పోలీసు స్టేషన్లలో నిర్బంధిస్తూ కాంగ్రెస్ సర్కార్ కక్ష తీర్చుకుంటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాది ఆంక్షలు లేని ప్రభుత్వం, కంచెలు లేని ప్రభుత్వం, ప్రజాపాలనంటూ చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అరెస్టులపై సమాధానం చెప్పాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన సర్కార్ మాట తప్పిందని ఆరోపించారు. చివరి రైతుకు రుణమాఫీ అయ్యే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

'హైడ్రా'తో పేదల ఇండ్లు కూల్చొద్దు

(మొదటిపేజీ తరువాయి)

జరగకుండా హైడ్రా చర్యలుండాలని కోరారు. చెరువులు, నాలాలు, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో పేదలు ఎక్కడ ఇల్లు కట్టినా ప్రత్యామ్నాయం చూపకుండా వాటిని కూల్చొద్దని డిమాండ్ చేశారు. వాణిజ్యపరంగా వాడుకుంటున్న నిర్మాణాలను కూల్చివేసి ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చెప్పారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతను స్వాగతిస్తున్నామని అన్నారు. పేదలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, హైడ్రాపై ఉందన్నారు. ఒకవేళ పేదలకు ఇబ్బంది కలిగితే వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే పోరాటంలో తాను కూడా భాగస్వామి అవుతానని చెప్పారు. అధ్యక్షత వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ చెరువులు, నాలాలను కాపాడాలనే పేరుతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం పట్ల అభ్యంతరం లేదన్నారు. దీన్ని ఆసరా చేసుకుని పేదల ఇండ్లను కూల్చివేయొద్దని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయం చూపకుండా విధ్వంసం చేయొద్దని కోరారు.

చట్టం లేకుండా హైడ్రా చర్యలు సరికాదు : సారంపల్లి

చట్టం లేకుండా హైడ్రా పేరుతో చర్యలు చేపట్టడం, నిర్మాణాలను కూల్చివేయడం సరైంది కాదని ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. లొసుగుల్లేకుండా తక్షణమే హైడ్రా చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కీర్తికోసం, స్వప్రయోజనాల కోసం కాకుండా మూసీ సుందరీకరణ చేపట్టాలని సూచించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ హైడ్రా పేరుతో పోలీసు రాజ్యం తేవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూస్తున్నారని విమర్శించారు. కూల్చివేతల్లో పేదలు, ధనవంతులను ఒకేగాటన కట్టొద్దని కోరారు. పేదలకు అన్యాయం జరిగితే పోరాటం చేస్తామన్నారు. ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ హైడ్రాకు నిజాయితీ, పారదర్శకత, మానవత్వం ఉండాలని సూచించారు. పేదలు, ధనవంతులను ఒకేరకంగా చూడొద్దని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో 13 వేల కుటుంబాలున్నాయనీ, వారికి ప్రత్యామ్నాయ ఇండ్లు కట్టించిన తర్వాతే కూల్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ చెరువులు, నాలాల పరిరక్షణకు తెచ్చిన హైడ్రాను స్వాగతిస్తున్నామని అన్నారు. అది పక్షపాతంతో వ్యవహరించొద్దనీ, పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. గత ప్రభుత్వాల కాలంలో వివిధ శాఖల అధికారులు ఆ భూముల్లో నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఏకపక్షంగా ఇండ్లను కూల్చడం సరైంది కాదన్నారు. హైడ్రాకు సమగ్ర ప్రణాళిక ఉండాలని సూచించారు. త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పిస్తామన్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ పేదలే లక్ష్యంగా హైడ్రా కూల్చివేతలున్నాయని విమర్శించారు. 20, 30 ఏండ్లుగా నివసిస్తున్న పేదలకు నోటీసులివ్వకుండా కూల్చడం సరైంది కాదన్నారు. దుర్గం చెరువు, హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాల జోలికి వెళ్లడం లేదన్నారు. వాటిని కూల్చాలంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హైడ్రాను ప్రశ్నించాలని చెప్పారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ పేదలకు అన్యాయం చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రజకసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆశయ్య మాట్లాడుతూ హైడ్రా వల్ల పేదల్లో భయాందోళన ఉందనీ, వారిలో భరోసా కల్పించాలని కోరారు. మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను విస్తరించి చెరువులు, కుంటలను కాపాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, మత్స్య సహకార సంఘాల చైర్మెన్ కొప్పు పద్మ, తెలంగాణ రజక సంఘం నాయకులు జి నరేష్, డీబీఎఫ్ నాయకులు స్వామి, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండీ జావీద్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు లెనిన్, సీఐటీయూ నాయకులు మహేందర్, రాములు, కేవీపీఎస్ నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాట ఫలితమే స్వేచ్ఛ పట్ల విశ్వాసం : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యువతలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల పట్ల ప్రగాఢ విశ్వాసం, పోరాట పటిమ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా నేటికీ కొనసాగుతున్నాయని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సీపీఐ (ఎం) హైదరాబాద్ సిటీ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి పోరాట ఘట్టాలతో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సీపీఐ(ఎం) హైదరాబాద్ సిటీ సెంట్రల్ కమిటీలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికి సాయుధ పోరాట ఫలితాల ఆధారంగానే ప్రజలు కొంత మేరకైనా స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగు తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 70 శాతం ప్రజానీకానికి ఎంతో కొంత భూములుండటం, ప్రభుత్వాలు సైతం భూపంపిణీకి ముందుకొచ్చి భూమిపై హక్కులివ్వడం ఆ పోరాట ఫలితమేనని చెప్పారు. ఫొటో ఎగ్జిబిషన్ నేటి యువతరానికి ఆనాటి పోరాట రూపాలను, వెట్టి పద్ధతులను అర్థం చేసుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీకే మేనేజింగ్ ట్రస్టీ కార్యదర్శి ఎస్.వినయకుమార్, సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు జి.రఘుపాల్, జిల్లా కార్యదర్శి ఎం.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దశరథ్, ఎం.మహేందర్, నగర కమిటీ సభ్యులు ఆర్.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

23న జాబ్ మేళా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగవకాశాలను కల్పించేం దుకు ఈ నెల 23న ఉస్మానియా ఎంప్లాయిమెంట్ బ్యూరోలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇంఫార్మేషన్, గైడెన్స్ బ్యూరో డిప్యూటీ చీఫ్ అధికారి టి.రాము తెలిపారు. హైదరాబాద్ మిత్ర ఏజెన్సీస్ సహకారంతో నిర్వహించే ఈ జాబ్ మేళాకు ఉదయం 11 గంటల వరకు హాజరు కావాలనీ, మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన 7799884909 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

వృద్ధులకు చేతి కర్రలు, వాకర్ స్టాండ్లు పంపిణీ




నవతెలంగాణ - చంపాపేట్

యాకుత్‌పురా నియోజక వర్గం సైదాబాద్ మండలం ఐఎస్ సదన్ డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ పరిధిలోని శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో లైన్ నెస్ క్లబ్ అధ్యక్షులు సంజుక్త ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు చేతి కర్రలు, వాకర్ స్టాండ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు, చైర్మెన్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా స్కేటింగ్‌కు

ఎంపికైన తేజస్వినికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-హయత్ నగర్



క్రీడల్లో రాణిస్తే.. ఆర్థికంగా తోడుగా ఉంటానని బీజేపీ నేత, హిందుత్వ వాదీ చీకోటి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో నివాసం ఉంటున్న సరభ్ అంజి బాబు,శిరీష దంపతుల కుమార్తె అయిన తేజస్విని ఇండియా స్కేటింగ్ టీమ్‌కు ఎంపికైనందుకు వారి తల్లీదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తేజస్వినికి ఆర్థిక పరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వాసవి క్లబ్ అధ్యక్షుడు మొరిశెట్టి సంతోష్ కుమార్‌ఎ ఉన్నారు.

సీఎం సహాయ నిధి పథకం ఎంతో మేలు



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీఎం సహాయ నిధి పథకంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ, జల్‌పల్లి మున్సిపాలిటీలకు సంబంధించిన మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మాజీ సీఎం కేసీఆర్ పేద ప్రజలను ఆదుకోవటానికి సీఎం సహాయ నిధి పథకంతో కోట్లాది రూపాయలను వైద్య పరీక్షలకు అంద చేసి వారి ప్రాణాలను కాపాడటం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, జల్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ పల్లపు శంకర్, షేక్ పమీద అఫ్జల్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో

గణేశ్ నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ పూర్తి

- అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అవిశ్రాంత కృషి ప్రశంసనీయం
- సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అత్యంత వైభవంగా జరిగిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రజలు, పోలీస్‌లతోపాటు అన్ని శాఖల సమన్వయంతో ముందుకెళ్లడంతో రాచకొండ పరిధిలో గణేశ్ శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిశాయని రాచకొండ సీపీ తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి చేసిన అన్ని విభాగాల అధికారులు, నిర్వాహకులు, సిబ్బందికి కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. సీసీటీవీల ఏర్పాటు ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తూ అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయడానికి అవసరమైన సాంకేతికపరమైన తోడ్పాటు అందించిన ఐటీ సెల్ సిబ్బందిని కమిషనర్ ప్రశంసించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేలా తగిన బందోబస్తు ఏర్పాట్లతో పాటు అన్నిరకాల చర్యలు తీసుకోవడం వల్లే సామరస్య వాతావరణంలో వేడుకలు జరిగాయని కమిషనర్ గురువారం తెలిపారు. వేడుకల ప్రారంభం నుండి నిమజ్జనం ప్రక్రియ ముగిసే వరకూ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా, క్రమశిక్షణతో, అప్రమత్తంగా విధులు నిర్వర్తించడం వల్లే నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయన్నారు. ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే మిలాద్-ఉన్-నబీ వేడుకలు సైతం ప్రశాంతంగా జరిగాయన్నారు. రెండు వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో పూర్తికావడం సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు.

పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి

- ఫ్లెక్సీలు తొలగించాలి
- కమిషనర్ ఆమ్రపాలి కాట



నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేష్ నిమజ్జనం ప్రక్రియ పూర్తయిన సందర్భంగా, గురువారం మిలాద్ ఉన్ నబీ ర్యాలీ (ప్రొసిషన్)లను పురస్కరించుకొని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట చార్మినార్ జోన్ లోని పలు ప్రాంతాల్లో క్షేత్ర పరిధిలో ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణపై పరిశీలన చేశారు. గురువారం ఉదయం కమిషనర్ ఆమ్రపాలి చార్మినార్ జోన్ లోని అలియాబాద్, శంషీర్ గంజ్, ఇంజన్ బౌలి, శాలిబండ మెయిన్ రోడ్, ఫలక్ నూమా బ్రిడ్జి ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా రోడ్లపై పడిన కలర్ పేపర్ షాట్స్, ఇతర మెటీరియల్స్ తదితర వ్యర్థాలను శుభ్రంగా తొలగించినది లేనిది పరిశీలించారు. సేకరించిన చెత్తను వెంటనే డంపు యార్డుకు తరలించేందుకు అవసరమైన వాహనాలు సిద్ధంగా ఉంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గణేష్ శోభాయాత్ర సందర్భంగా అక్కడక్కడ వెలసిన ఫ్లెక్సీలు తొలగించాలని అధికారులకు సూచించారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీలు నిర్వహించిన నేపథ్యంలో శానిటేషన్ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట చార్మినార్, ఫలక్ నూమా అసిస్టెంట్ మెడికల్ అధికారులు జ్యోతి బాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది

అమావాస్య అన్నదాన కమిటీ కన్వీనర్ ఇరుకుల్ల విజయనాథ్

నవతెలంగాణ- చంపాపేట్

అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని అమావాస్య అన్నదాన కమిటీ కన్వీనర్ ఇరుకుల్ల విజయనాథ్ అన్నారు. ఆర్యవైశ్య సంఘం చంపాపేట్ అమావాస్య అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో గురువారం సుమారు 700 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఊరే రవీందర్ గుప్తా, కార్యదర్శి బచ్చు మహేష్ గుప్తా, సంయుక్త కార్యదర్శి ఊరే మధుసూదన్ గుప్త, సభ్యులు ఎలకుర్తి జగన్ గుప్త, బెల్దే గురుమూర్తి, వి గురుశంకర్ గుప్తా, ఊరే రవీందర్ గుప్తా, కటకం సతీష్ గుప్తా, సిహెచ్ నరేష్ గుప్తా, సోమ పార్థసారథి గుప్తా, సిహెచ్ లోకేష్ గుప్తా, గుండా విజయ రాములు



గుప్త, తడక మల్ల దేవేందర్ గుప్తా, సుదర్శన్ గుప్తా, ఉప్పు బాలస్వామి గుప్తా, సోమ సత్యనారాయణ గుప్తా, ఎస్ ఎన్ మూర్తి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

హెూమ్ గ్రౌండ్ మినీ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభం



నవతెలంగాణ- పెద్దఅంబర్‌పేట్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పెద్ద అంబర్‌పేట ప్రజాప్రతినిధులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హెూమ్ గ్రౌండ్ మినీ బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని గురువారం స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం హడావుడి జీవితాల్లో కాలం వెళ్ళదీస్తున్న ప్రజానీకానికి కొద్దిసేపు శారీరక వ్యాయామం అవసరమని, ఇందుకోసం ఆయా ప్రాంతాల్లో మినీ స్టేడియాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. క్రీడలతో శారీరక శ్రమ అవుతుందని అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు వడ్డేపల్లి విద్యా విజయేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, పాశం అర్చన దామోదర్, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి, తొండాపు రోహిని బ్రహ్మానందరెడ్డి, పసుల రాజేందర్, నిర్వాహకులు శశిధర్ రెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి, దండం రాజశేఖర్ రెడ్డి పోరెడ్డి మధుసూదన్ రెడ్డి నిరంజన్ రెడ్డి, చెరుకూరి జగన్, వడ్డేపల్లి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అంధకారంలో రాజీవ్ గాంధీ పార్కు'





నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్‌లోని రాజీవ్ గాంధీ పార్కులో కరెంటు వీధి దీపాలు, పలు సమస్యలను పరిష్కరించాలని వాకర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో రాజీవ్ గాంధీ పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ పార్కులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంబంధిత హెచ్ఎండీఏ కమిషనర్, అర్బన్ డెవలప్మెంట్ కమిషనర్లకు ఆరు నెలల నుండి వినతి పత్రాలను అందజేస్తున్నట్టు తెలిపారు. అయినా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్కు అభివృద్ధి, సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్క్ ఓపెనింగ్ సమయం 6:30 నుండి 8:30 నిమిషాలకు వాకర్స్ తిరగటానికి కరెంటు దీపాలు లేవన్నారు. వాకింగ్ చేసేటప్పుడు ట్రాక్ సరిగ్గా కనపడకపోవడంతో వృద్దులు పడిపోతూ హాస్పిటల్ పాలవుతున్నారని వాపోయారు. వాహనాల పార్కింగ్ లేకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డస్ట్ బిన్ డబ్బాలు లేకపోవడం వలన పార్కు చెత్తకుప్పలాగా మారిపోయిందన్నారు. టాయిలెట్స్, డ్రైనేజీ, తాగునీరు, మెయింటినెన్స్ సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వాకర్ ట్రాక్స్ రీప్లేస్మెంట్ చేయాలని, సైన్ బోర్డ్స్, తెలుగులో, ఇంగ్లీష్ లో పెట్టాలని, కార్, బైక్ పార్కింగ్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. భారీ వృక్షాలను వెంటనే తొలగించి.. వాటి స్థానంలో మొక్కలు నాటాలని సూచించారు. చిల్డ్రన్ ప్లే ఐటమ్స్ రిపేర్ చేయించాలి, పార్క్ వాకర్స్ ఉదయం టికెట్ తీసుకున్నవారు సాయంత్రం కూడా ఫ్రీగా లోనికి పంపించాలన్నారు. విరిగిన కుర్చీలను తీసివేసి నూతన కుర్చీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేవారు. డైనింగ్ హాలు నిరుపయోగంగా ఉందని దాని స్థానంలో ధ్యాన మందిరం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించలేని ఎడల కాలనీలలో ఉన్న ప్రజలందరినీ సమీకరించి హెచ్ఎండీఏ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ అడ్వైజర్ మల్లారెడ్డి, ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, కోశాధికారి అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు బి. శ్రీరాములు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ- ఆల్వాల్



ఆల్వాల్ డివిజన్‌లోని కాలనీలకు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరుతూ 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ గురువారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ఐఏఎస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని డ్రైనేజీ లైన్లు మరియు తాగునీటి లైన్ల పనులు పూర్తైనటువంటి కాలనీలకు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కమిషనర్ కు వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు. కాలనీలలో ఇప్పటికే ప్రారంభించిన పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

జాతీయ రహదారిపై కారు శిక్షణ

ప్రమాదం జరిగితేనే ఆర్టీఓ స్పందిస్తారా..?

నవతెలంగాణ-హయత్ నగర్



వాహనాలు నడపడం రాని వారికి ఖాళీ స్థలాల్లో శిక్షణ ఇవ్వాలి. కానీ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు ఆర్టీఓ నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారిపై ఇస్తున్నారు. దీనికి సంబంధించిన ఫోటోను గురువారం ఎల్బీనగర్ పరిధిలో నవతెలంగాణ తీసింది. డ్రైవింగ్ రాని వారికి డ్రైవింగ్ స్కూల్ నిర్వహకులు ఎలాంటి బెరుకు లేకుండా ప్రధాన రహదారిపై వాహనాల శిక్షణ ఇవ్వడం ద్వారా తోటి వాహన దారులకు ప్రమాదం పొంచి ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఇలాంటి వాహనాలు రోడ్లపైకి రాకుండా ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఓ అధికారులు చొరవ చూపాలని సదరు వాహన దారులు కోరుతున్నారు.

ఐఎస్ సదన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి



నవతెలంగాణ- చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి ఆఫీసర్ కాలనీ పరిధిలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులకు గురువారం కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి.. త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె ఆర్‌సి రెడ్డి, సర్వేశ్వరరావు, రాజశేఖర్ రెడ్డి, కెఎస్ ఎన్ రెడ్డి, వెంకటరమణ, యాదగిరి, కె ఎస్ ఆర్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబి ఉత్సవాలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించే ర్యాలీలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని మహేశ్వరం జోన్ ఏసీపీ లక్ష్మీకాంత్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో తూర్ కాలనీ, సాదత్ నగర్, వాది హే ముస్తాపా కాలనీ నుండి షాహిన్ నగర్ మీదుగా పహాడి షరీఫ్ వరకు ముస్లీం సోదరులు నిర్వహించిన బైకు ర్యాలీని గురువారం మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫోద్దీన్ హమీద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పనిచేస్తే ప్రతి పనిలో విజయం సాధిస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శణీయమన్నారు. బాలాపూర్ పహాడి షరీఫ్ పోలీస్ భారీ పోలీస్ బందోబస్తు మధ్య ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ పమీద అఫ్జల్, బాలాపూర్, పహాడి షరీఫ్ ఇన్‌స్పెక్టర్లు భూపతి, చోటు, హుసేన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్



యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట, చార్మినార్, మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్, సంతోష్ నగర్, మాదన్నపేట్, కుర్మగూడ, భాను నగర్, దోబిఘాట్ రక్షక పురం, ఈదీబజార్ ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని చౌరస్తా, పాతబస్తీలో గురువారం మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎంఎంజేసీ అధ్యక్షుడు ఖామిల్ పాషా, కార్యదర్శి జునైద్ పాషా, కన్వీనర్ హాఫెజ్ ముజఫర్ హుస్సేన్ పాషా బందానవాజీ, సభ్యుల ఆధ్వర్యంలో భారీ సాముహిక ఊరేగింపునకు సన్నాహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ 500 మందితో బందోబస్తు కల్పిస్తోంది. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. అనంతరం సంతోష్ నగర్ ఐఎస్ సదన్ చౌరస్తా వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గన్నీ బాయి, జహిత్, స్టేట్ యూత్ కాంగ్రెస్ శేషు యాదవ్, చైర్మెన్ షేక్ హర్షత్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ దిల్వార్ హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు ఎండి ఫిరోజ్ జానీ, చంచలం డివిజన్ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, మైనారిటీ జైన్ సెక్రటరీ మహమ్మద్ ముస్తఫా పాల్గొన్నారు.

నవతెలంగాణ-బోడుప్పల్



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ మసీద్ వద్ద గురువారం 'ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ' ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీలో ముస్లిం సోదరులతో పాటు పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, సీనియర్ నాయకులు, మాడుగుల చంద్రరెడ్డి, పప్పుల అంజిరెడ్డి, వంగూరి పరామేష్, కొల్తురి సాయి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ- మేడ్చల్



మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం మేడ్చల్ పట్టణంలో ముస్లీంలు ర్యాలీ నిర్వహించారు. పెద్ద మసీదు నుంచి ర్యాలీని ప్రారంభించి పట్టణంలోని ప్రధాన మార్కెట్, కింది బస్తీ మీదుగా ర్యాలీ నిర్వహించి వికర్ సెక్షన్ కాలనీ వద్ద ముగించారు. ఈ ర్యాలీలో మేడ్చల్ పట్టణానికి చెందిన ముస్లిం పెద్దలు, సయ్యద్ ఇనాయత్ అలీ, ఎండి రఫీక్, ఎండీ ఆబేద్, ఎండీ ఆరిఫ్, ఇమ్రాన్, ఎండీ జమాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న ముస్లింలకు కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ కింది బస్తీ ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు అందజేశారు.

నవతెలంగాణ - జవహర్‌నగర్

మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్‌లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఈద్ ఏ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా చేపట్టిన ర్యాలీని మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, పానుగంటి బాబు, పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు కోటేష్ గౌడ్, బింగి సతీష్ గౌడ్, సీఐ నాగరాజు, డి ఐ శ్రీనివాస్, ఎస్ఐ ఇద్రిస్ అలి, పోలీస్ సిబ్బంది, స్థానికులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన

- డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ- శామీర్ పేట

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోందని డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ డాక్టర్ మధుకర్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ కానీ రైతులు చలో ప్రజాభవన్‌కు పిలుపునివ్వడంతో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపగా.. వారిని శామీర్ పేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కి తరలించారు.. అరెస్ట్ అయిన వారిలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి, తాళ్ల జగదీష్ గౌడ్, నర్సింలు, నారాయణరెడ్డి, భూమిరెడ్డి పలువురు రైతులున్నారు.

ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరితే అరెస్టులు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా ఆపాలని, రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత చులకన భావమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా మమ్మల్ని అరెస్ట్ చేయడం సరికాదన్నారు.



లడ్డు దక్కించున్న చాడ షావుకారి

నవతెలంగాణ - శామీర్‌పేట



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో వానరసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని గురువారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన యువ నాయకులు చాడ షావుకారి రూ.41000కి లడ్డును దక్కించుకున్నారు. లడ్డును వరుసగా రెండోసారి ఆయననే వరించడం విశేషం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వానరసేన యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం | సెప్టెంబర్ 20, 2024 | www.navatelangana.com



నవతెలంగాణ- కాప్రా

చర్లపల్లి డివిజన్ అయ్యప్ప కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి గురువారం పరిశీలించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.



కాప్రా సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులపై అక్రమంగా ఫుట్ పాత్ పై వెలిసిన ఆక్రమాలను టౌన్ ప్లానింగ్ ఏసీపీ గిరిరాజు ఆధ్వర్యంలో తొలగించారు. కుషాగూడ పోలీసుల భారీ బందోబస్తుతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది దుకాణాలు తొలగించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యోగి, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కాప్రా

రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి

- చైర్ పర్సన్ ముల్లీ పావని జంగయ్య యాదవ్



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌లో ఉన్న ప్రతి వార్డులో సీసీ రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లీ పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం 12వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ 12వ వార్డులో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్టు తెలిపారు. కాలనీవాసులు సీసీ రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ తమ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. వెంటనే తీర్మానం చేసి కొత్త సీసీ రోడ్డు వేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పలుగుల మాధవ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ పద్మారావు, 4వ వార్డు కౌన్సిలర్ అంజనేయులు గౌడ్, 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్లా మల్లేష్, 13 వ వార్డు కౌన్సిలర్ జహంగీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తారి యాదవ్, శివ, కదుపోల్ల సాయిలు, కందకట్ల బలవంత రెడ్డి, కందకట్ల గోవర్ధన్ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌ను యథావిధిగా కొనసాగించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ



నవతెలంగాణ-నేరేడ్ మెట్

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి.డబ్ల్యు కృష్ణారెడ్డికి, అల్వాల్ యాప్రాల్ సీడీపీఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అర్జా తాండలోని అంగన్వాడీ కేంద్రంలో మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఐసీడీఎస్‌ను యథావిధిగా స్వతంత్రంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జే తాండలోని అంగన్వాడీ కేంద్రాన్ని మూడవ తరగతి వరకు ప్రాథమిక విద్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని సెప్టెంబర్ 5న ఆర్జే తాండ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి రాకేశ్వర రావు, పోషణ అభి యాన్ రాష్ట్ర కన్సల్టెంట్ శివాల్కర్, వరంగల్ జిల్లా డి.డబ్ల్యూ.ఓ హైమావతి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తదితరులు ఆదే శాలు జారీ చేసినట్లు పత్రికల్లో వచ్చిందని, ఇది ఐసీడీఎస్‌కు విరుద్ధ మైనదని, అట్టి ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని ఐసీడీఎస్‌ను విద్య చుట్టూ తిప్పడం సమంజసం కాదన్నారు. ఐసీడీఎస్ అంటే కేవలం విద్య మాత్రమే కాదు, ఐసీ డీఎస్ అంటే మాతా శిశు, మరణాలను పోషకాహార లోపాన్ని తగ్గిం చడం స్కూలు మానీ వేసే పిల్లల సంఖ్యను తగ్గించడం ఐసీడీఎస్ లక్ష్యాన్ని ఐసీడీఎస్ వచ్చిన నేపథ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఐసీడీఎస్ స్కీం 1975 అక్టోబర్ రెండున ఏర్పడిందని, 49 సంవత్సరాలుగా ఐసీడీఎస్ ఒక డిపార్ట్మెంట్‌గా ప్రత్యేక సంస్థ గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు పోషకాహారం తదితర సేవలు ఈ స్కీం ద్వారా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పేద ప్రజలకు అందిస్తున్నారు. ఈ స్కీంకు ప్రపంచవ్యాప్తంగానే మంచి గుర్తింపు వచ్చిందన్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ స్కీమును బలోపేతం చేయాలని సూచించిందన్నారు. పై సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలని వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జియా తండాలోని అంగన్వాడీ కేంద్రంలో మూడవ తరగతి పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి శోభారాణి, అంగన్‌వాడీయూనియన్‌నాయకులు అనిద్ర సుజాత పాల్గొన్నారు.

కేకే ప్రసాద్ బాబు సంతాప సభ



నవతెలంగాణ- కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసు హాల్లో ప్రముఖ సామాజిక ఉద్యమ నేత, స్ఫూర్తి గ్రూపు నాయకులు కేకే ప్రసాద్ బాబు సంతాప సభ జరిగింది. ఈ సభకు ప్రముఖ విద్యావేత్త కర్రె మల్లేశం అధ్యక్షత వహించారు. ముందుగా స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ అతిథులను వేదిక మీదకి ఆహ్వానించారు. సంతాప సభ ప్రారంభానికి ముందుగా కేకే ప్రసాద్ బాబు మరణానికి సంతాప సూచికగా సభ్యులందరూ లేచి నిలబడి కొద్ది నిమిషాలు మౌనం పాటించారు. తర్వాత అందరూ వరుసలో కేకే ప్రసాద్ బాబు చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. అనంతరం కర్రె మల్లేశం మాట్లాడుతూ ప్రసాద్ బాబు బహుముఖ ప్రజ్ఞాశాలి, ముఖ్యంగా నిత్యం వివిధ గ్రంథాలను చదివి వాటిలోని సందేహాలను, సమాధానాలను విజ్ఞులతో కలిసి చర్చించి నివారించుకునేవారని గుర్తుచేశారు. ముఖ్యంగా అట్టడుగు బలహీన వర్గం నుండి వచ్చినప్పటికీ తన మూలాలు మర్చిపోకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన పిలుపు ఆచరణలో పెట్టడం కోసం, పె బ్యాక్ టు సొసైటీ అంటూ ప్రజలకు, పిల్లల చదువులకు అనేక విధాలుగా తోడ్పాటు అందించిన గొప్ప మహా మనిషి అని కొనియాడారు.

కోమటి రవి మాట్లాడుతూ ప్రసాద్ బాబుతో పరిచయం రెండు సంవత్సరాలు అయినప్పటికీ ప్రతి దినం వారితో కలిసి మాట్లాడుకునే అవకాశం నాకు కలిగిందన్నారు. మేమిద్దరం అనేక విషయాల మీద చర్చించి సమాజం మార్పు కోసం లాల్ నీల్ ఐక్యత అవసరమని భావించడం జరిగిందని చెప్పారు. ప్రధాన ఉపన్యాసకులు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి రాములు మాట్లాడుతూ.. కేకే ప్రసాద్ బాబు విజ్ఞాన గని అని, వారు అనేక విషయాలపై అధ్యయనం చేసే వారిని, వారి నిత్యం ఆచరణలోనూ, సిద్ధాంత పరంగాను ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా పూర్తి విజ్ఞతతో వ్యవహరించే వారని అన్నారు. టీపీఎస్ కే స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జరిగే అన్ని కార్యక్రమాలలోనూ, రాష్ట్రం నిర్వహించే కార్యక్రమాల్లో కూడా పాల్గొని అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారని చెప్పారు. వారు లేని లోటు మా ఉద్యమానికి తీరని లోటు అని, దాన్ని నేడు ఉన్న స్ఫూర్తి గ్రూప్ సభ్యులు ఆయనకు ఉన్న క్రమశిక్షణను, పట్టుదలను, సిద్ధాంత విలక్షతను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయన లేని లోటును పూడ్చాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వారి కుటుంబానికి మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. ఎస్ఎఫ్‌సి, ఎస్ సి రైడ్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశం, జి నర్సింగరావు కేకే ప్రసాద్ బాబు సేవలను కొనియాడారు. పూలే, అంబేద్కర్ స్ఫూర్తి గ్రూపు బాధ్యులు లక్ష్మయ్య మాట్లాడుతూ... వారు స్ఫూర్తి గ్రూపును ఎస్ఎఫ్‌సి ఉద్యోగులతో ఏర్పాటు చేసి నిత్యం వాళ్ళని నాయకులుగా తీర్చిదిద్దడం కోసం ప్రయత్నించారని చెప్పారు. స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. స్ఫూర్తి మాజీ మున్సిపల్ కమిషనర్, కమలానగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, స్ఫూర్తి గ్రూపు యువ నాయకుడు గిరీష్, నరసింహారావు, జయరాజ్, శివన్నారాయణ, బంగారు నర్సింగ్ రావు, శారద, పి జయ ప్రకాష్, ఈసీఐఎల్ ఈఆర్పీఎస్ నాయకులు మురారి, శివ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజమల్లు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, పార్థసారథి, రుక్కయ్య, జి శివరామకృష్ణ, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్, శారద, బాలు, శివన్నారాయణ, ఆచార్యులు, శివ ఉదయ భాస్కర్, ఎస్ఎఫ్సీఈసీఐఎల్ వారి అభిమానులు, స్ఫూర్తి గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- కాప్రా

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. గురువారం కుషాయిగూడ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన 68 వ ఎస్‌జీఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జోనల్ లెవల్ కబడ్డీ - ఖోఖో, వాలీబాల్ అండర్ 14 అండ్ 17 సెలక్షన్స్‌లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. చిన్నప్పటి నుండే ఆటలు ఆడటం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, స్కూల్ హెడ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఉనికిని చాటినప్పుడే సమాజంలో గుర్తింపు



- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గణేష్ నేత చిట్టి మిల్ల
- దమ్మాయిగూడలో జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నిక

నవతెలంగాణ-కీసర

పద్మశాలిలందరూ ఆర్థికంగా ఎదిగి సామాజికంగా, రాజకీయంగా ఉనికిని చాటుకున్నప్పుడే సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గణేష్ నేత చిట్టి మిల్ల అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గణేష్ నేత చిట్టిమిల్ల అధ్యక్షతన దమ్మాయిగూడ, తిరుమల గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులందరూ హాజరై సంఘ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుటకు అభిప్రాయాలు, సూచనలను తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గణేష్ నేత చిట్టిమిల్ల మాట్లాడుతూ ప్రపంచంలోనే మొట్టమొదటి కుల సంఘం మన పద్మశాలి సంఘం అని, మన సంఘ నిర్మాణాలను చూసి సమాజంలోని మిగతా కులస్తులు కూడా కుల సంఘాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దిశలో కొనసాగుతూ రాజకీయంగా లబ్ది పొందుతున్నారని తెలిపారు. పద్మశాలీల ఐక్యత, అభివృద్ధి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తన చివరి శ్వాస వరకు కృషి చేశారని, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం మనందరిపై ఉందన్నారు. అందుకు మనందరం కార్యోన్ముఖులం కావాలని అన్నారు. జిల్లాలోని పద్మశాలీలందర్నీ ఏక తాటిపైకి తీసుకొచ్చి సామాజిక, ఆర్థిక ,రాజకీయంగా ముందుకు తీసుకెళ్లడం సంఘం ఏకైక లక్ష్యం అని తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శిలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు ముఖ్య సలహాదారులు మాట్లాడుతూ... సంఘ అభివృద్ధి కోసం, పద్మశాలీల జీవనస్థితి గతుల మార్పు కోసం, జనాభా ప్రాతిపదికన రాజకీయ వాట సాధించే వరకు వెనకడుగు వేసేది లేదన్నారు. పద్మశాలీ కుటుంబాల బాగుకోసం రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మరియు దేశవ్యాప్తంగా అఖిలభారత పద్మశాలి సంఘం చేస్తున్న కృషిని జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులు ముక్తకంఠంతో అభినందించారు. భవిష్యత్తులో వారి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యర్రమాద హరి నారాయణనేత, ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్ నేత, బోనకుర్తి అర్జున్ నేత, దోమల రాజేంద్ర కుమార్ నేత, వడ్డేపల్లి వంశీ కుమార్ నేతలు, కార్యదర్శులు సబ్బం రామకృష్ణ నేత, కటకం శ్రీనివాస్ నేతలు, సంయుక్త కార్యదర్శులు దొంత వెంకటేశ్వర ఋషి నేత, గుర్రం రామకృష్ణ నేత, పాసికంటి హరిబాబు నేత, బోనకుర్తి శ్రీనివాస్ నేత, ఎర్ర మాద సాయి చరణ్ నేతలు, ప్రచార కార్యదర్శి సామల నరసింహ నేత, సంఘ ముఖ్య సలహాదారులు కూరపాటి నాగేశ్వరరావు నేత, బొమ్మ అమరేందర్ నేతలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బొమ్మ ప్రవళిక నేత, పడిగే రవి నేత, విజయ్ కుమార్ నేత, అనిల్ కుమార్ నేత తదితరులు పాల్గొన్నారు.

బాలరాజును సన్మానించిన మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ సభ్యులు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే, ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కమిటీకి అనుబంధం కమిటీలను నియమించారు. మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన ఎస్.బాలరాజు (విశాలాంధ్ర) రాష్ట్ర మాఫీసల్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ (518/23) సభ్యులు గురువారం బాలరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర మాఫీసల్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు యూనియన్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జర్నలిస్టుల వెల్ఫేర్ కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు గోన సునీల్ రెడ్డి, మోహన్ రావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వై విశాల్ యాదవ్, కోశాధికారి రెహమాన్, గౌరవ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, లవకుమార్, శివ కుమార్, సంగమేశ్వర్, రాజేశ్వర్ రెడ్డి, సుబ్బారావు, శ్రీకాంత్, పవన్, మహేందర్ యాదవ్, కుమ్మరి రాజు, సత్యం, నాగరాజు, ప్రభాకర్, శివ యాదవ్, సంతోష్, జాన్, మహేందర్, జ్యోతి కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత'



నవతెలంగాణ- మేడ్చల్

కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాన్ని మేడ్చల్ మున్సిపాలిటీలో గురువారం కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తోందని అన్నారు. అనంతరం అర్హులైన వారికి గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిరాం, రవి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

'3వ మహాసభలను జయప్రదం చేయండి'



నవతెలంగాణ- కాప్రా

ఈ నెల 22, 23వ తేదీలలో జరుగు తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎస్. శంకర్ రావులు మాట్లాడుతూ.. మోటార్ డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని, ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12,000లు వెంటనే ఇవ్వాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20వేల కొత్త ఆటో పర్మిట్ ఇవ్వాలని, ఓలా, ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్ వెహికల్ నిషేదించాలని, ఆటో క్యాబ్ మీటర్ చార్జీలను వెంటనే పెంచాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. యాక్సిడెంట్ బీమాను రూ.10లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపచేయాలని, 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్లతో ఈ నెల 22, 23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహాసభలు జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎన్. నర్సింహా, నర్సింహా రావు, కుమార్, సుధాకర్, మురహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మున్సిపల్ చైర్‌పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ 4వ వార్డులో బాలాజీ ఎంక్లేవ్‌లో రూ. 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం, 5వ వార్డు చిత్తారమ్మ గుడి వద్ద రూ.30 లక్షల రూపాయలతో భూగర్భ మురికి కాలువ నిర్మాణం, మొత్తం 60 లక్షల రూపాయలతో మున్సిపల్ సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్టు తెలిపారు. దశల వారీగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగమణి, వార్డు కౌన్సిలర్ మంగళ్ పురి వెంకటేష్, కొత్త సురేఖ, నాను నాయక్, కొత్త హేమలత, కో ఆప్షన్ సభ్యులు షేక్ శాదుల్, సానిటరి ఇన్‌స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు కాలనీ ప్రెసిడెంట్‌లు, మహిళలు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలో స్థానికుల ద్వారా తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్‌లోని పెండింగ్ పనులపై అధికారులతో గురువారం కార్పొరేటర్ శ్రవణ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం దినకర్‌నగర్‌లోని ఆర్‌యుబి వద్ద నీళ్ల నిలిచిపోతున్నాయని స్థానికులు చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయారు. ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానిక కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్.. అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు, ప్యాచ్ వర్క్‌ను 30 మీటర్స్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ లక్ష్మణ్, ఏఈ దీపక్, గోపి, మురళి, పోకర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహిళ మృతి

వరకట్న వేధింపులే కారణమని మృతురాలి తల్లి ఆరోపణ



నవతెలంగాణ-బోడుప్పల్

ఓ మహిళ ఉరివేసుకొని మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని భోయిగూడకు చెందిన చింతల అరుణ (29), పెద్దపల్లి ప్రాంతానికి చెందిన రాకేష్‌లు ఇద్దరు ప్రేమించుకున్నారు. పెద్దలను ఒప్పించి ఈ ఏడాది మార్చి నెలలో పెళ్లి చేసుకున్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్ఎస్ఎస్ కాలనీలో కాపురం పెట్టినట్లు తెలిపారు. బుధవారం తన భర్త ఇంట్లో లేని రాత్రి సమయంలో లోపల నుండి తలుపులు పెట్టుకొని గ్రిల్‌కు తాడుతో ఉరి వేసుకుంది. భర్త వచ్చి డోర్‌ను ఎంత కొట్టినా తీయకపోవడంతో తలుపులు పగులగొట్టి చూడడంతో అరుణ ఉరివేసుకొని కనిపించింది. వెంటనే స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా..ఆమెను పరిశీలించిన డాక్టర్ అప్పటికే మృతిచెందినట్టు వెల్లడించారు. తన కూతురు చావుకు ఆమె భర్త రాకేష్, అత్తమామలు, ఆడబిడ్డల వరకట్న వేధింపులే కారణమని మృతురాలి తల్లి లలిత ఆరోపిస్తూ మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

జనగామ జిల్లా వాసికి డబుల్ డాక్టరేట్

నవతెలంగాణ - మేడ్చల్



జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన కాంటారి హనుమాజీ తన ద్వితీయ పీహెచ్‌డీ (డాక్టరేట్) పట్టా పొందారు. గురువారం చెన్నై నగరంలోని భారత్ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఈఈఈ విభాగంలో కాంటారి హనుమాజీకి యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టరేట్ పట్టాను అందజేశారు. డాక్టర్.ఎస్ పీ విజయ రాఘవన్ పర్యవేక్షణలో ఆరు సంవత్సరాల పాటు "ఐసోలేటెడ్ విండ్ హైడ్రో హైబ్రిడ్ సిస్టం యాక్టింగ్ జనరేటర్ బ్యాటరీ స్టోరేజ్" అను అంశంపై పరిశోధన చేసి సమర్పించిన గ్రంథానికి భారత్ యూనివర్సిటీ వారు తనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం హనుమాజీ పేరు గాంచిన మల్లారెడ్డి యూనివర్సిటీలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో హెచ్‌వోడీగా పనిచేస్తున్నారు. హనుమాజీ గతంలో డాక్టరేట్ పట్టా సాధించగా మరోసారి ఇతర అంశంపై డాక్టరేట్ పూర్తి చేయడం పట్ల పలువురు ఆయనను అభినందిస్తున్నారు.



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ ఉద్యమకారుడు సింగిరెడ్డి మాధవ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోసింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డితో పాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలని ప్రగతి నగర్ కేజీఆర్ కన్వెన్షన్ హాల్‌లో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మాతృ మూర్తి కోలన్ కాంతమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు ,యువ నాయకులు, మహిళా నాయకులు ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి ఘటించారు.

నవతెలంగాణ-దుండిగల్

ముస్లింల అభ్యున్నతికి బీఆర్ఎస్ కృషి



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహమ్మద్ ప్రవక్త మహనీయుడని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గురువారం మిలాద్ ఉన్ నబి పురస్కరించుకొని చింతల్ డివిజన్ రొడా మేస్త్రి నగర్‌లోని "హాజీ అలీ మస్జిద్"వద్ద నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇస్లాం మత స్థాపకులు ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజును పండుగగా నిర్వహించుకున్న రోజే "మిలాద్ - ఉల్- నబీ"అని అన్నారు.ముస్లిం సోదరుల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మసీద్ పెద్దలు అధ్యక్షులు సదర్ రషీద్ భాయ్, ఉస్మాన్ భాయ్, మసీద్ ఇమామ్ సయ్యద్ రియాజ్, మిలాద్ కమిటీ అధ్యక్షులు సలీం బాయ్, ఫిరోజ్ భాయ్, సయీద్ బాయ్, దుర్గా రావ్ పాల్గొన్నారు.

హిందూ ముస్లింల ఐకమత్యా నికి ప్రతీక మిలాద్ ఉన్ నబి'ఉత్సవాలు : మాజీ ఎమ్మెల్యే..

హిందూ ముస్లింల ఐకమత్యానికి ప్రతీక మిలాద్ ఉన్ నబి ఉత్సవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం మిలాద్ ఉన్ నబి సందర్భంగా... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ రోడా మేస్త్రి నగర్ 'మజీద్ అక్సా', జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్, గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్‌లలో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇస్లాం మత స్థాపకులు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా నిర్వహించుకున్న 'మిలాద్ ఉన్ నబి' వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జహంగీర్ భాయ్, బండి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ రషీద్, అఫ్జల్, జహంగీర్, తౌసీఫ్, షాకీర్, మధు, జమీల్, జఫ్సార్ తదితరులు పాల్గొన్నారు.



మహ్మద్ ప్రవక్త బోధనలను స్ఫూర్తిగా తీసుకోవాలి: పీఏసీ చైర్మెన్ అరెకెపూడి గాంధీ

కూకట్‌పల్లి : మహ్మద్ ప్రవక్త జన్మదినం రోజున జరుపుకునే, మిలాద్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని.. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలోని, పీజేఆర్ నగర్‌లో ఉన్న దర్గా ప్రాంగణంలో షౌకత్ అలీ మున్నా, ముజీబ్ ఆధ్వర్యంలో.. ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న దర్గా ప్రాంగణంలో ఫారూఖ్, ఖలీమ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ముస్లిం సోదరులతో కలిసి, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ మిలాద్-ఉన్- నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రసాద్, కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, మూర్తుజా, కైసర్, మల్లేష్, షాహీద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



మహిళా హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

- ఐద్వా మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోద

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్రంలో మహిళల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోద అన్నారు. గురువారం ఐద్వా కుత్బుల్లాపూర్ మండల 3వ మహాసభలను షాపూర్ నగర్ సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఎం.వినోద జెండా ఆవిష్కరించి, వీరనారి మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ, ఎస్ఎస్ లక్ష్మీ దేవమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం. వినోదం మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, దాడులు హింసలను అరికట్టడంలో విఫలమయ్యాయన్నారు. మహిళలు సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. ఫ్రాస్ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని, 33 శాతం రిజర్వేషన్ కాగితాలకే పరిమితమైందన్నారు. దానిని అమల్లోకి తీసుకురావాలని మహిళల హక్కుల సాధన కోసం మహిళలకు రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీజేపీ వచ్చిన నాటి నుంచి మహిళలపై హింసలు, దాడులు, అత్యాచారాలు అధికంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కరువైపోయిందన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అందడంతో మధ్యతరగతి మహిళ పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎందరో మహిళలు సాయుధ పోరాటంలో, స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి పోరాటం చేశారని గుర్తు చేశారు. సాధన కోసం వారి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని వారి స్ఫూర్తితో ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ తిరగబడి న్యాయం జరిగే వరకూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మద్యం , గంజాయి , డ్రగ్స్ , మాదక ద్రవ్యాలను అరికట్టాలని మహాసభలో తీర్మానం చేశారు. త్వరలో జరగబోయే రాష్ట్ర మహాసభలను, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నూతన కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆర్.స్వాతి, ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి, కోశాధికారిగా జమున, ఉపాధ్యక్షులుగా నాగమణి, వి.మహేశ్వరి సహాయ కార్యదర్శిగా ప్రణీత, గీత కమిటీ సభ్యులుగా అంజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



పనులు త్వరగా పూర్తిచేయాలి



- కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ కమ్యూనిటీ ఆల్ ఎక్స్టెన్షన్ పనులను, అలాగే వివేకానంద నగర్ కాలనీ సొసైటీ ఆఫీస్ బ్యాక్ సైడ్ వేసిన సిమెంట్ రోడ్డు, బాగ్ అమీర్ హెచ్పి పెట్రోల్ బంక్ నుంచి కూకట్‌పల్లి రామాలయం వెళ్ళే దారిలో వేసిన రోడ్డు పనులను కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జరుగుతున్న పనులను, నాణ్యతతో వీలైనంత తొందరగా చేయించి, సీసీ రోడ్లకు క్యూరింగ్ చేయించి, ప్రజలకు అందుబాటులో తీసుకురావలసిందిగా ఏఈ ఆశికి సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లింగయ్య, ప్రవీణ్, పరశురాములు, మహేందర్, రవీందర్రావు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ కాలనీలో బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ కమిటీ ఆహ్వానం మేరకు.. మున్నంగి కిరణ్ రెడ్డి, విఘ్నేశ్వరుని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ రెడ్డి మాట్లాడుతూ... గణనాథుని యొక్క ఆశీస్సులు తెలంగాణ ప్రజల పై ఉండాలని, అందరూ నిండు నూరేండ్లు చల్లగా ఆ భగవంతుడు చూడాలని మనస్ఫూర్తిగా గణనాథుని వేడుకుంటునాన్నని తెలిపారు. బజరంగ్ సేన యూత్ సభ్యులు, కాలనీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం సంబంధిత అధికారులుకు విజ్ఞప్తి చేశారు. మేరకు గురువారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో.. జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో పాటు పలు రంగాలకు చెందిన కార్మికులు సుమారుగా 15 రోజుల నుంచి మండపాల వద్ద శుభ్రం చేయడంతో పాటు ప్రతి చెరువు వద్ద రాత్రింబవళ్లు పని చేస్తూ పోలీస్ శాఖ మాదిరిగా మున్సిపల్ కార్మికులకు అదనంగా వేతనంతో కూడిన ఒకరోజు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో వాతావరణం మార్పుల వల్ల విష జ్వరాలు విజృంభిస్తున్న సందర్భంగా మున్సిపల్ విధులు నిర్వహిస్తున్న అన్ని రంగాల కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర నాయకులు డి. రాములు, వి.హరినాథ్, కేశవులు, కత్తుల దుర్గయ్య, కమల, ఉమారాణి, హనుమకొండ జిల్లా మున్సిపల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛత హీ సేవ - అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ పరిధిలో నిజాంపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్లపై ఎక్కడ చెత్త వేయకుడదన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేదించే దిశగా అవగాహనా కలిపించడం, తడి పొడి చెత్త విభజన, ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాల పరిశుభ్రత, వంటి ప్రధాన అంశాలను వారికీ సూచించారు. అలాగే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ప్లేడ్జ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు రఘునాథ్, ఎన్విరామెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రార్థబ్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను అవమానిస్తే ఉపేక్షించేది లేదు



- చెప్పులు మెడలేసి, బట్టలు ఊడదీసి ఉరికించి కొడతాం
- కుత్బుల్లాపూర్ వికలాంగుల సంఘ నాయకులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఒక కార్పొరేటర్ ను వికలాంగురాలు అని చెప్పి కాంగ్రెస్‌లోకి వెళ్లిన శ్రీధర్ ఫోటోకు సూరారం కాలనీ ఓం జెండా వద్ద చెప్పులతో కొట్టి కుత్బుల్లాపూర్ వికలాంగుల సంఘ నాయకులు ఉమా, రమేష్, వాణిలు నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మహిళా కార్పొరేటర్ వికలాంగురాలు అని అనుచిత వ్యాఖ్యలు చేస్తే చెప్పు దెబ్బలు తింటావని హెచ్చరించారు. శ్రీధర్ నీవు ఒక కబ్జా కోరువు, నీవు పార్కు స్థలాలను కబ్జా చేయడానికి వెళ్లింది నిజాం కదా అని ప్రశ్నించింది. ఆరోగ్యంగా ఉన్న మహిళాను వికలాంగురాలు అంటావా సిగ్గులేదా.. వికలాంగులు అంటే నీకెందుకు చిన్న చూపు...వికలాంగులు రాజకీయాలలో ఉండకూడదా అని ప్రశ్నించారు. నీవు నిజంగా కాంగ్రెస్ వాడివే అయితే అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ పెంచుతాము అన్న హామీని నిజం చేయూ అని హెచ్చారించారు. చేతనైతే మా పెన్షన్‌ను పెంచెలా చూడు అంతే కానీ చిల్లర మాటలు మాట్లాడకు. ప్రజలను దోచుకొని తిరిగే లుచ్చావు నీవు మహిళాల గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు. ఇప్పుడు నీ ఫోటోని చెప్పులతో కొడుతున్నాము. వికలాంగుల గురించి మళ్లీ రిపీట్ అయితే వికలాంగులంతా కలిసి నీ బట్టలు విప్పి, చెప్పులు మెడలో వేసి చెప్పులతో కొడతామని వార్నింగ్ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ వికలాంగుల సంఘ నాయకులు, సభ్యులు, మహిళా నాయకులు తదితరులున్నారు.

పైపు లైన్ లీకేజ్‌తో మురికి కాలువలో వృధాగా కలుస్తున్న మంచి నీరు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బొట్టు బొట్టు ఒడిసిపట్టి, నీటి వృధాను అరికట్టాలని సూచిస్తూ.. మంచి నీటి విలువని వివరించే జలమండలి విభాగం. గత నెల రోజులకు పైగా మంచి నీరు మురికి కాలువలో కలిసి పోతున్నప్పటికి మరమ్మతులు చేయించకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంచి నీటి పైప్ లైన్ పగిలిపోయి, మంచి నీరు వృధాగా పోతూ.. మురికి కాలువలో కలిసిపోతున్నప్పటికి, పైప్ లైన్ మరమ్మతులు చేయించని జలమండలి అధికారులు.

కూకట్‌పల్లి సర్కిల్, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎంక్లేవ్ వద్ద ఉన్న నాలాపై, హైదారాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సీవరేజి బోర్డు (జలమండలి) పైప్ లైన్ ద్వారా నిరంతరం నీటి సరఫరా జరుగుతుంటుంది. అక్కడ ఐరన్ పైప్ లైన్ పగిలిపోవడంతో మంచి నీరు మురికి కాలువలో కలిసిపోతున్నాయి. నెలరోజులుగా నీటి లీకేజీ ఆపడానికి పైప్ చుట్టూ గోనే సంచి చుట్టి నీటి లీకేజీ తాత్కాలికంగా ఆపుతున్న జలమండలి సిబ్బంది, అయినప్పటికీ నిరంతరం మంచి నీరు లీకవుతూ మురికి కాలువలో కలిసిపోతున్నాయి.

వాల్వ్ నిర్మాణం పూర్తయ్యాక లీకేజీ మరమ్మతు చేస్తాం

ఈ ఘటనపై స్థానిక జలమండలి మేనేజర్ ప్రియాంకను పైప్ లైన్ మరమ్మతుపై వివరణ కోరగా.. పైప్ లైన్ మరమ్మతు చేయాలంటే, వెంకటేశ్వర నగర్ నుంచి వచ్చే పైప్ లైన్ వద్ద వాల్వ్ ఏర్పాటు, చేసిన తరువాత లీకేజీ సమస్య పరిష్కరించడానికి వీలవుతుందని వాల్వ్ ఇండెంట్ పంపించడం జరిగింది. వాల్వ్ రాగానే ఈ పైప్ లైన్ లీకేజీ మరమ్మతు చేయడం పూర్తవుతుందని తెలిపిన మేనేజర్ ప్రియాంక.

-వాటర్ వర్క్స్ అధికారిణి ప్రియాంక

జమిలి ఎన్నికలు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి అఘాతం

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు యూసుఫ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జమిలి ఎన్నికలు హైడ్రా పని తీరుపై, నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష సభ్యుల మాటల యుద్ధంపై గురువారం షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుంచి పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మోడీ ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే ఒక ప్రజా ఆకర్షణ గల నినాదం ఉపయోగించి ప్రజలను అసలు అంశాల నుండి దృష్టి మరల్చి రాష్ట్రాలకు గల స్వయం ప్రతిపత్తిని తీసివేయ్యడానికి, ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాలకు ఎన్నికలు జరపకుండా ఆయా రాష్ట్రాలను తమకు ఇష్టమైన వారిని గవర్నర్‌గా నియమించుకొని, సీబీఐ, ఈడీ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందికి గురిచేసి ఈ దేశాన్ని నియంతృత్వంలోకి మార్చే ప్రమాదం ఉందని కావున మేధావులు, యువకులు, ప్రజలందరూ వీటిని వ్యతిరేకించాలని కోరారు. చంద్రబాబు, నితీష్ కుమార్లు ఎక్కడ గద్దె దింపుతారోననే భయంతో జమిలి ఎన్నికల ప్రతిపాదన తీసుకు వచ్చారని విమర్శించారు. గతంలో ఒకే దేశం ఒకే పన్ను పేరుతో రాష్ట్రాల నుంచి పన్ను వసూళ్ల అధికారం లాక్కొని ఇవ్వాళ రాష్ట్రాలకు రావలసిన పన్నులను అడ్డుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ నినాదాలు కేవలం వారి అధికారం నిలుపుకోవడం కోసం, తమ పెట్టుబడిదారులకు ఉపయోగమే కానీ ప్రజలకు మాత్రం ఉపయోగం లేదని అన్నారు.

హైడ్రా పని తీరు...

చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ భూములు కాపాడటానికి ఏర్పడిన హైడ్రా ప్రారంభంలో బాగా పనిచేసిందని, ప్రజల నుంచి కూడా మద్దతు పొందిందని, దానికి సీపీఐ పార్టీ కూడా మద్దతు తెల్పిందన్నారు. కానీ మన నియోజకవర్గంలో మాత్రం కేవలం కొన్ని ప్రాంతాలో మాత్రమే కూల్చివేసి, పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రాంతంలో ఉన్న చెరువుల కబ్జాను మాత్రం పట్టించుకోలేదని అన్నారు. కేవలం చెరువులు మాత్రమే అనడం వల్ల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని,ఆ కబ్జాలను గతంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నుండి వచ్చిన ఆదేశాలు కూడా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. కబ్జాదారుల నుంచి మోసపోయిన వారికి కబ్జాదారుల నుంచి నష్టాన్ని వసూలు చేసి వాటికి కారణమైన కబ్జాలు అవుతున్నపటికి అలసత్వం వహించిన రెవెన్యూ అధికారులను, అక్రమంగా ఎలక్ట్రిక్ మీటర్లు ఇచ్చిన ఎలక్ట్రిక్ అధికారులను, ఇతర సదుపాయాలు కల్పించిన ప్రభుత్వ అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వీటి వెనుకాల ఉన్న రాజకీయ నాయకులను కూడా అరెస్టు చెయ్యాలని అన్నారు.



నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష నాయకుల మాటల యుద్ధం..

గత మూడు రోజులుగా నియోజకవర్గంలో అధికార,ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై మరొకరు విమర్శించుకుంటూ.. రాజకీ యాలు కలుషితం చేస్తున్నారని పేర్కొన్నారు. 2009కి పూర్వం అధికారంలోకి వచ్చినప్పుడు వారికి ఉన్న ఆస్థి ఎంత, ఇప్పుడు వారి ఆస్థి ఎంత అది ఎలా సంపాదించారు.. అని చెపితే ప్రజలు కూడా స్వాగతిస్తారని, సీపీఐ కూడా స్వాగతిస్తామని తెలిపారు. అలాగే రెండు ప్రభుత్వాల హయాంలో జరిగిన భూకబ్జాలు, అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూమి, చెరువులు, కుంటలు,పార్కులు ఎన్ని లెక్కలు తీసి వాటిలో ఎవరికి లాభం చేకూరిందో చెపితే బాగుంటుందన్నారు. ఇరు పక్షాలు మీరు తప్పు చేశారంటే మీరు చేశారని అనడం వల్ల ప్రజల సమస్యలు పక్కదారిన పడుతున్నాయని, కావున అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేద్దామని అన్నారు. మన నియోజకవర్గనికి మంజూరు అయ్యిన గురుకుల కళాశాల, మెడికల్ కళాశాల ఇతర ప్రాంతాల్లో నడుస్తున్నాయని వాటి కోసం స్పందించి ఇక్కడికి రప్పించేలా, బస్తీ దవాఖానలో మందులు లేక, పరిశుభ్రమైన మంచి నీరు రాక, రోడ్లు గుంతలు పడటం వల్ల,ఇతరత్రా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున వాటి కోసం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడానికి పని చెయ్యాలని కోరారు.

నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | సెప్టెంబర్ 20, 2024 | www.navatelangana.com

'కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం'

- టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చనగాని దయాకర్



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం వస్తుందని, ఇక కష్ట పడిన వారికి కాంగ్రెస్ అక్కున చేర్చుకుంటుందనే దానికి మహేశ్ కుమార్ గౌడ్ ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. గురువారం టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కు రవీంద్ర భారతిలో జరిగిన అభినందన సభలో చనగాని దయాకర్ పాల్గొని ప్రసంగించారు.

అధికారాన్ని సాధించడమే ద్రావిడ ధార్మిక పరిషత్ లక్ష్యం

- ప్రొ. గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

కార్తీక మాసంలో ద్రావిడ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో ఆది హిందూ సమ్మేళనం నిర్వహిస్తామని కన్వీనర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ తెలిపారు. గురువారం తన 54వ పుట్టినరోజును ఉస్మానియా లా స్కాలర్స్, వివిధ సంఘాలు ఘనంగా ఆయన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విదేశీ ఆర్య సంతతికి చెందిన ఇండియా, ఎన్‌డీఏ కుటములు 78 సంవత్సరాలుగా స్వదేశి ద్రావిడులను పరిపాలిస్తున్నారని తెలిపారు. వారి నుండి అధికారాన్ని సాధించడమే ద్రావిడ ధార్మిక పరిషత్ లక్ష్యం అని అన్నారు.



మిలాద్ ఉన్ నబిలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -కంటోన్మెంట్

మిలాద్ ఉన్ నబిని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో బడి మజీద్ దర్గా వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పోరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్ , నరేందర్ గౌడ్, ఇర్ఫాన్,మక్కలా నర్సింగ్, జంగయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



21న జాతీయ మహిళా అధ్యాపకుల సదస్సు

నవతెలంగాణ-బంజారాహిల్స్

జాతి నిర్మాణంలో మహిళా పాత్ర, వారి హక్కులు, మహిళలకు ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సమగ్రంగా చర్చించేందుకు ఈనెల 21న ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయస్థాయి మహిళా అధ్యాపకుల సదస్సును నిర్వహిస్తున్నట్టు నిర్వాహక కమిటీ కన్వీనర్ శైలజ తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఇన్విజింగ్ న్యూ భారత్ పేరిట నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ కిషన్,కో కన్వీనర్లు ప్రొఫెసర్ కవిత,ప్రొఫెసర్ రాజశ్రీ,ఉదయశ్రీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో సుమారు 1200 మహిళ అధ్యాపకులు పాల్గొనే ఈ సదస్సును రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్పర్సన్ సుధా మూర్తి, ఐఏఎస్ అధికారిని దేవసేనతోపాటు పలువురు హాజరై ప్రసంగిస్తారని చెప్పారు.అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంగ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ తో కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు మైత్రేయి,లతా తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్లూలో స్వచ్ఛతా హీ సేవా

నవతెలంగాణ-ఓయూ

ఇఫ్లూ యూనివర్సిటీలో నిర్వహించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "స్వచ్ఛతా హీ సేవా" ఉద్యమం ప్రధానంగా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను గుర్తు చేస్తోందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం, వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఎంత ముఖ్యం అన్నారు. ఈ ఉద్యమం మన సమాజానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ దానిలో భాగస్వాములు కావాలని కోరారు.

21న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఓయూ



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళాపై ఆటో డ్రైవర్ ముగ్గుమ్ అనే లైంగికదాడి, హత్యాయత్నాన్ని ఖండిస్తూ 21న నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సొగబోయిన పాపా రావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళాపై ఆటో డ్రైవర్ ముగ్గుమ్ అనే లైంగిక దాడి, హత్యాయత్నాన్ని ఖండిస్తూ బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, అనుబంధ సంఘాలైన ఆదివాసీ మహిళ సంఘం, ఆదివాసీ రైతు సంఘం, ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసీ యువ సేన ఆధ్వర్యంలో ఈ నెల 21న రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చినట్టు చెప్పారు. బంద్ విజయవంతం కోసం విశ్వవిద్యాలయాలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, అన్ని రకాల వ్యాపార సముదాయాలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు సహకరించాలన్నారు.



బీజేపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ఓయూ

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం తార్నాకలోని విజయపురి కాలనీలో ఆర్కట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ తివారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి , ప్రబారి జయశ్రీ, కన్వీనర్ కనకట్ల హరి, కంటెస్టెంట్ కార్పొరేటర్ శారదా మల్లేష్, రాజేష్ నాయర్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, దేవుడు కుమార్, సతీష్, నాగేందర్ పాల్గొన్నారు.



వినాయకుడి లడ్డూను వేలంపాటలో కైవసం చేసుకున్న కాంగ్రెస్ సోమాజిగూడ డివిజన్ ప్రెసిడెంట్ నారికేళ నరేష్ కుమార్ శుక్రవారం ఆ లడ్డూను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు అందజేశారు. నవతెలంగాణ - బంజారాహిల్స్

మూతపడుతున్న

రిలయన్స్ ఫ్రెష్ సూపర్ మార్కెట్‌లు..!

ఆకస్మికంగా మూసివేయడంతో రోడ్డున పడుతున్న ఉద్యోగులు..

- మల్కాజిగిరి, అల్వాల్, పాత బోయిన్ పల్లిలలో రిలయన్స్ సూపర్ మార్కెట్ల మూసివేత
- మారేడుపల్లిలో 2 రిలయన్స్ సూపర్ మార్కెట్‌లు మూసివేసేందుకు సిద్ధం



నవతెలంగాణ-కంటోన్మెంట్

రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సూపర్ మార్కెట్ లు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. నష్టాల వంక చూపి దశలవారీగా పలు ప్రాంతాల్లో ఉన్న రిలయన్స్ సూపర్ మార్కెట్లను మూసేస్తుండడంతో అందులో పని చేసే ఉద్యోగులు కార్మికులు రోడ్డున పడుతున్నారు. తాజాగా మారేడు పల్లిలో రెండు రిలయన్స్ సూపర్ మార్కెట్‌లు మూసేసేందుకు అన్ని సిద్ధం చేశారు. శనివారం మూసివేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే మల్కాజిగిరి, అల్వాల్, పాత బోయిన్ పల్లిలలో ఉన్న పలు రిలయన్స్ సూపర్ మార్కెట్లను ఆ సంస్థ దశలవారీగా మూసేసింది. అందులో పనిచేసే వారు ఇప్పటికే రోడ్డున పడి ఇబ్బందులకు గురవుతున్నారు. కాగా నష్టాలు వస్తున్నాయి అని చెప్పి సిబ్బందికి కనీస ప్రత్యామ్నయ ఏర్పాట్లు కూడా చూపకుండా రిలయన్స్ సంస్థ మూసివేస్తుండడంతో వారు ఆందోళన చెందుతున్నారు. మారేడుపల్లిలోని రెండు సూపర్ మార్కెట్ లు కూడా మూతపడుతున్నాయని ఇప్పటికే సిబ్బందికి హెచ్చరికలు చేశారని తెలిసింది. సూపర్ మార్కెట్‌లు నష్టాల్లో నడుస్తున్నాయి కాబట్టి మీరు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు అన్వేషించుకోండని సూపర్వైజర్లు మేనేజర్లను ముందుగానే అందులో పనిచేసే సిబ్బందికి సూచన ప్రాయంగా చెప్పినట్టు సమాచారం. ఆకస్మికంగా సూపర్ మార్కెట్లను మూసివేస్తుండడంతో ఏండ్ల తరబడి నుండి అందులో పని చేస్తున్న వారికి ఎలాంటి నష్టపరిహారం కూడా ఆ సంస్థ ఇవ్వటం లేదంటూ కొందరు సిబ్బంది వాపోతున్నారు. కనీసం 2 నెలల ముందు చెప్పినా తాము వేరే ఉద్యోగం చూసుకునేవాళ్లమని అభిప్రాయ పడుతున్నారు.



ఎమ్మెల్యే సోదరి మృతి

- గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూత
- నివాళులర్పించిన రాజకీయ నాయకులు...



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఇంట విషాదం చోటుచేసుకుంది. బుధవారం రాత్రి ఎమ్మెల్యే పెద్ద అక్క విజయకుమారి గుండె పోటుతో మృతిచెందింది. కార్ఖానాలోని బంధువుల ఇంటికి వెళ్ళి వస్తున్న సమయంలో ఘటన చోటు చేసుకుంది. తిరుమలగిరిలోని ఒక ప్రయివేటు హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా ఆమె చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ దుర్ఘటనతో తుకారాం గేట్ లోని ఎమ్మెల్యే నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎమ్మెల్యే శ్రీగణేష్ తల్లిదండ్రులకు 8 మంది సంతానం కాగా ఆయనకు ఇద్దరు అక్కలు, నలుగురు అన్నలు ఒక తమ్ముడు ఉన్నారు. పెద్ద అన్న తాజన్నా 2015లో చనిపోయారు. ఇప్పుడు పెద్ద అక్క విజయకుమారి చనిపోయారు. విజయకుమారి మృతదేహానికి పలువురు రాజకీయ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు నివాళ్లర్పించారు. అనంతరం మెట్టుగూడలోని గుడ్డలోని సెయింట్ ఆంథోనీ చర్చిలో ప్రార్థనలు జరిపి, బోయ్ గూడాలోని క్యాథలిక్ సీమెట్రీలో అంతక్రియలు నిర్వహించారు.

క్యాబినెట్ సబ్ కమిటీని తక్షణమే రద్దు చేయాలి



- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

నవతెలంగాణ - బంజారాహిల్స్

ఎస్సీ వర్గీకరణ అమలుపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీని తక్షణమే రద్దు చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సమితి నాయకులు రామచందర్, శ్రీనివాస్,బాబానహెబ్లు మాట్లాడారు. వర్గీకరణ తీర్పుపై దళిత సామాజిక వర్గానికి చెందిన అన్ని కులాలు తీవ్ర అసంతప్తితో ఉన్నాయని తెలిపారు. కేవలం దళితుల్లో మాదిగలే తీవ్ర వెనుకబాటును అనుభవిస్తున్నారని.. అబద్ధపు ప్రచారాలకు దిగుతున్నారని మండిపడ్డారు. దేశంలో జనాభా లెక్కలు నిర్వహించిన ప్రతిసారీ మాలల జనాభా తక్కువగా చూపిస్తూ వచ్చారని అన్నారు. ఇందుకు కారణం మాల ఉపకులాలను వేరుగా చూపించడమే అని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమగ్ర కులగణన చేపట్టి, నిజంగా వెనుకబాటును అనుభవిస్తున్నది ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా జనాభా లెక్కలు సేకరించి వెనుకబాటు ఆధారంగా ఆయా వర్గాలకు ప్రత్యేక ప్యాకేజీతో అభివద్ధికి బాటలు వేయాలని డిమాండ్ చేశారు. దళితుల్లోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధించాలన్నదే వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. దళితుల మధ్య చిచ్చుపెట్టేందుకు తీసుకు వస్తున్న వర్గీకరణను ఎట్టి పరిస్థితిలో అమలు కాబోనివ్వమని, ఇందుకోసం గ్రామ స్థాయి నుంచి దేశ రాజధాని ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మిలాద్-ఉన్-నబి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



బోరబండ డివిజన్ లో మొయిస్ భై ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముఖ్య అతిథి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో షరీఫ్, ఖదీర్,సర్దార్, అరుణ్, బామ్ ఖురేషి, ముక్రం, తౌఫిక్,నబి సాబ్, డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్ , ఎన్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడికి ఎమ్మెల్యే నివాళ్లు



నవతెలంగాణ-బేగంపేట

బీజేపీ మోండా మార్కెట్ డివిజన్ అధ్యక్షుడు అశోక్ బుధవారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం టకారా బస్తీలోని వారి నివాసానికి వెళ్లి అశోక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్, మోండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు రాములు, కిషోర్, మహేష్ యాదవ్, చందు తదితరులు ఉన్నారు.

లక్షల్లో టెండర్ కోట్లల్లో సంపాద

- మహంకాళీ చీరల వేలంలో బయటపడుతున్న అక్రమ సంపాదన



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయం నగరంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన దేవాలయం. అమ్మవారి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతాయి. లక్షల మంది అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించడం ఆనవాయితీ. అయితే ఈ దేవాలయంలో అమ్మవారికి వచ్చే చీరలను టెండర్ల ద్వారా ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తుండగా వారు చెల్లించేది లక్షల్లో ఉంటే కాంట్రాక్టర్లకు మాత్రం కోట్లల్లో ఆదాయం తెచ్చిపెడుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఈ చీరలకు సంబంధించిన అంశంలోనే ఈవోకు, కాంట్రాక్టర్‌కు మధ్య తలెత్తిన వివాదం సుప్రీం కోర్టుకు ఎక్కడంతో దీనిపై ఆరాతీస్తే చీరల టెండర్లలో అమ్మవారి ఆలయ ఆదాయానికి టెండర్ పెట్టిన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తీగలాగితే డొంకంత కదలినట్టు వాస్తవాలు బయటకు వస్తున్నాయి. 2024-25 ఏడాది టెండర్ రూ.48 లక్షలకు దక్కించుకుంటే అధికారులు రెండు నెలల చీరలు లెక్కిస్తేనే రూ.80 లక్షల ఆదాయం వచ్చింది. ఏడాదివి మొత్తం లెక్కిస్తే రూ.2 కోట్లు దాటే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

ఏమిటీ వివాదం...

2019-2020 ఏడాదికి ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి వచ్చిన చీరలను రాకేష్ అనే వ్యక్తి రూ.25.50 లక్షలకు టెండర్‌లో దక్కించుకున్నాడు. అటు తర్వాత 2020-2021 ఏడాదికి కూడా రూ.32 లక్షలకు చీరల కాంట్రాక్టు అతనికే దక్కింది. 2020 మార్చిలో కరోనా కారణంగా విధించిన లాక్‌డౌన్‌లో ఏడాదిలో అతనికి 3 నెలల పాటు అధికారులు పొడిగించారు. అటు తర్వాత మిగిలిన 9 నెలలకు టెండర్ పిలువగా తనకు గతంలో లాస్ వచ్చిందని రూ.28 లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.18 లక్షలకే దక్కించుకున్నాడు. అయితే 2021 డిసెంబర్‌లో దేవదాయ శాఖ కమిషనర్ లాక్ డౌన్ పిరియడ్‌లో 292 రోజుల పాటు లీజు గడువును పొడిగించుతూ ఇచ్చిన ఉత్వర్వులతో కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లి 9 నెలల కాలం కూడా తనకు ఉచితంగా ఇవ్వాలని కోరాడు.

అయితే కమిషనర్ ఆదేశాల ప్రకారం పొడగింపు లేదా చెల్లించిన రూ. 13 లక్షలతో పాటు బ్యాంకు వడ్డీతో కలిపి రూ.18 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశిస్తే డబ్బు చెల్లించేందుకు అధికారులు ఒప్పుకున్నారు. కానీ కాంట్రాక్టర్ మాత్రం తనకు చీరలే కావాలని తాను చెల్లించిన డబ్బు వద్దన్నాడు. దీనిపై ఈవో ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో మళ్లీ టెండర్లు పిలవాలని ఆయన ఆదేశాలివ్వడంతో మళ్లీ టెండర్లు పిలిచారు. దీనిపై కాంట్రాక్టర్ మళ్లీ కోర్టుకు వెళ్లాడు. ఈ మేరకు హైకోర్టులో ఈవో కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని కేసు వేయడంతో ఈవోకు నెల రోజుల జైలు శిక్ష కోర్టు విధించింది. అటు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లి ఈవో స్టే తెచ్చుకున్నారు.

రెండు నెలలకే రూ.80లక్షల విలువ చేసే చీరలు

అయితే కాంట్రాక్టర్‌కు, దేవాలయ అధికారుల మధ్య కోర్టు కేసు నడుస్తుండటంతో చీరలను అధికారులు భద్రపరిచారు. అధికారులు ఇటీవల లెక్కించగా జూలై, ఆగస్టు రెండు నెలల కాలంలో 16,175 చీరలు దేవాలయానికి వచ్చాయి. ఇందులో రూ.10, 15 వేల నుంచి రూ.5 వందల వరకు విలువ చేసే చీరలు ఉంటాయి. సరాసరి రూ.500లకు ఒక్క చీర లాగా లెక్కించినా ఈ చీరల విలువ రూ.80 లక్షలు ఉంటుంది. దసరా నవరాత్రులతో పాటు మిగతా కాలంలో లెక్కిస్తే అమ్మవారికి వచ్చే చీరల విలువ సుమారు తక్కువలో తక్కువ రెండు కోట్లు దాటే అవకాశం ఉంది. అందుకే కాంట్రాక్టర్ కట్టిన డబ్బు మొత్తం చెల్లిస్తామన్నా కాదు చీరలు కావాలని పట్టుబడుతున్నాడని తెలుస్తోంది.

కొన్ని ఏండ్ల నుంచి ఇలాగే..

గత కొన్ని దశాబ్దాల నుంచి అన్ని దేవాలయాల్లో ఇలాగే చీరలను టెండర్ ద్వారా ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ప్రతి రోజు భక్తులు తెచ్చిన చీరలు అమ్మవారి దగ్గర పెట్టగానే అక్కడే ఉండే కాంట్రాక్టర్ మనుషులు అటు నుంచి అటే తీసుకుని వెళతారు. దీంతో వచ్చే చీరలు ఎన్ని, వాటి విలువ ఎంత అనేది అధికారులు గుర్తించలేక పోయారు. కానీ ఇప్పుడు ఈ వివాదంతో చీరలను అలాగే భద్రపరిచి లెక్కిస్తే అసలు విలువ తేలింది. ఇలా కాంట్రాక్టర్లు తక్కువ ధరకు టెండర్లు దక్కించుకుని కోట్ల రూపాయలు సంపాదించే విషయం తేటతెల్లం అయింది.

ఈ విషయమై మహంకాళి ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డిని వివరణ కోరగా చీరల వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది...అన్ని ఆధారాలు కోర్టుకు సమర్పిస్తానని చెప్పారు.ఆలయ ఆదాయానికి భారీ గండి పడుతుందని....ఆ విషయాన్ని వివరంగా కోర్టుకు తెలుపుతామని అయన తెలిపారు.



మిలాద్ ఉన్ నబీ (మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు) సందర్భంగా గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో ముస్లీం సోదరులు ఊరేగింపులు నిర్వహించారు. ప్రధాన ఊరేగింపు సయ్యద్ క్వాద్రీ చమన్, గులాం ముర్తుజా కాలనీ, ఫలక్‌నుమా నుంచి ప్రారంభమైంది. అలియాబాద్ ఎక్స్ రోడ్స్, లాల్ దర్వాజా ఎక్స్ రోడ్స్, చార్మినార్, గుల్జార్ హౌస్, మదీనా, నయాపూల్ బ్రిడ్జి, సాలార్జంగ్ మ్యూజియం, పురానీ హవేలీ మీదుగా వెళ్లి బీబీ బజార్, ఎటెబార్ చౌక్‌ల్లో ముగిసింది. ఈ సందర్భంగా నగర సీపీ సీవీ ఆనంద్ ముస్లీం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీలు విక్రమ్ సింగ్ మాన్, విశ్వప్రసాద్, డీసీపీ స్నేహా మెహ్రాతోపాటు పలువురు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో



మిలాద్ ఉన్ నబి ర్యాలీలో షర్బత్ పంపిణీ

నవ తెలంగాణ- జూబ్లీహిల్స్

మిలాద్ ఉన్ నబి సందర్భంగా గురువారం బోరబండలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో బోరబండ ఎస్ఆర్ఆర్ పురం సైట్-1 వద్ద ఏర్పాటుచేసిన స్వాగత వేదిక వద్ద అందరికీ మంచినీరు , షర్బత్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బోరబండలోని పలువురు మసీదు కమిటీల పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కుల మతాలకు అతీతంగా స్థానిక హిందువులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థిని

నవతెలంగాణ-కంటోన్మెంట్



హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జులై 11,12 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో బోయిన్ పల్లికి చెందిన మీసాల ఎల్లేష్ సుప్రజ ల కుమార్తె, గ్రీన్ వుడ్ పాఠశాల 4వ తరగతి విద్యార్థిని జాశ్విక సత్తా చాటి సెలక్షన్స్‌లో ఎంపికైంది. ఈ సందర్భంగా కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన్న ప్రతాప్ జాశ్వికను అభినందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలలలో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రోత్సహిస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలన్నారు.



మిలాదున్-నబిలో పాల్గొన్న కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట

సనత్ నగర్‌లో మిలాదున్-నబీ గురువారం విజయవంతంగా నిర్వహించారు. శాంతి, దయ, ఐక్యత వంటి విలువలను ప్రధానంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా సుమారు అనేక మంది హాజరయ్యారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ హాజరయ్యారు. మిలాదున్-నబీ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రవక్త బోధనలను పాటిస్తూ, సేవ, సహానుభూతితో జీవించడం ఎంత ముఖ్యమో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ వక్తలు మిలాదున్-నబీ ప్రాముఖ్యతను, అది మనుషులకి ఎలా స్ఫూర్తినిస్తుందో గురించి మాట్లాడారు.కార్యక్రమం ప్రార్థనలతో ముగిసింది.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్, శివ, అనురాగ్, శశాంక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
శుక్రవారం | సెప్టెంబర్ 20, 2024 | www.navatelangana.com

సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ప్రతీక

నవతెలంగాణ-కల్చరల్

సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ అస్తిత్వ ఉద్యమ ప్రతీక అని పూర్వ శాసన సభ్యుడు నంద్యాల నరసింహా రెడ్డి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వహిస్తున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా సాహితీ వేత్త పత్రికా రచయిత ఉద్యమ కారులు సురవరం ప్రతాపరెడ్డి సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కామ్రేడ్ నంద్యాల నరసింహా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సురవరం ప్రతాప రెడ్డి గోల్కొండ పత్రిక సంపాదకుడుగా తెలంగాణ సాయుధ పోరాటం లోనూ అనంతరం తొలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని వివరించారు రాజకీయాలకు అతీతంగా ఆయన అందరి అభిమానం పొందిన నిస్వార్థ నాయకుడు అని కొనియాడారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో సాహితీ వేత్త రమణ వెలమకన్ని కీలక ప్రసంగం లో సురవరం ప్రతాపరెడ్డి జీవిత విశేషాలు తెలిపారు గాయని గరిమెళ్ళ సీత దేవి పాల్గొన్నారు







సీఎంను ఒప్పించి దసరాలోపు రెండు డీఏలను ఇప్పిస్తాం

- **ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ముఖ్యమంత్రిని ఒప్పించి ఉద్యోగ ఉపాధ్యాయులకు దసరాలోపు రెండు డీఏలను ఇప్పిస్తామని, హెల్త్ కార్డులను త్వరలో అమలయ్యేటట్టుగా చూస్తామని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణగూడలోని పీఆర్టీయూ భవన్‌లో ఆ సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ బి.మోహన్ రెడ్డి, మాజీ రాష్ట్ర నాయకులు పి. వెంకట్ రెడ్డి, గుర్రం చెన్నకేశవరెడ్డి, బీరెల్లి కమలాకర్ రావు హాజరయ్యారు.

హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక


టి. తిరుపతిరెడ్డి


బి.మధు సూదన్ రెడ్డి

అనంతరం 2024- 2026 సంవత్సరాలకు సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా టి. తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.మధు సూదన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా ప్రశాంత్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మాధురి, ఉపాధ్యక్షులుగా డి. వెంకటేశ్వర్ రెడ్డి, ఐఎస్ఎస్ఆర్ శ్రీని వాసన్, ఏ.దేవేందర్, ఎం. వెంకట్ రెడ్డి, ఎస్.శ్రీనాథ్, ఎం.జ్యోతి, కార్యదర్శు లుగా వి.అశోక్, సీహెచ్ నారాయణ, వి.సైదులు, నరేందర్, ఎస్.సురేష్ రెడ్డి, కె.రేణుక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి చిన్నారెడ్డి వ్యవహరించారు.



కార్మికులందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలి

- **సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు బి.పురుషోత్తం**

నవతెలంగాణ - ముషీరాబాద్

కంపెనీలలో పని చేస్తున్న కార్మికులందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు బి.పురుషోత్తం డిమాండ్ చేశారు. చిక్కడపల్లిలోని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏఐడబ్ల్యూటీయు రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాటేదాన్, గగన్ పాడు, షాద్ నగర్, కొత్తూరు ఇండస్ట్రీ ఏరియాల్లో వివిధ కంపెనీలలో పని చేస్తున్న కార్మికులందరికీ పారిశ్రామిక యజమాన్యం మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సోషలిస్ట్ పార్టీఆఫ్ ఇండియా యునైటెడ్ ప్రథమ వ్యవస్థాపక దినోత్సవం సభను అక్టోబర్ 17వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుపుకుంటున్నట్టు తెలిపారు. చిక్కడపల్లిలోని పార్టీ రాష్ట్ర సెంటర్ ఆఫీసు నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి బస్సు భవన్ మీదుగా కళ్యాణ మండపం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు భారీ ప్రదర్శన ప్రదర్శన ఉంటుందన్నారు. వందల సంఖ్యలో పార్టీ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐడబ్ల్యూటీయు రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఝాన్సీ మాట్లాడుతూ. పనికి తగ్గ వేతనం అందించాలని, ప్రతి కంపెనీలో కార్మికుల చేత 10 గంటల పని దినాన్ని తగ్గిస్తూ తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్మికులకు చిన్న సమస్య ఎదురైనా ఏఐడబ్ల్యూటీయూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కమిటీ సభ్యులు ఏఐడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి.భాను ప్రసాద్, ఏఐడబ్ల్యూడీఎఫ్ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షులు బి.సుజాత, సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీనారాయణ, ఏఐడబ్ల్యూటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంద్రాల శేఖర్, సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సెంటర్ ఆఫీస్ బేరర్ జ్యోతి, సురేష్, మంగమ్మ, భాగ్యమ్మ, అశోక్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ సీనియర్ నాయకులు ఎడెల్లి భాను ప్రకాష్ తదితర నాయకులు. నవతెలంగాణ-అంబర్‌పేట

గోషామహల్‌లో ఉద్రిక్తత

- **ప్రత్యేక బలగాలతో బందోబస్తు..**

నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్ నియోజక వర్గం డివిజన్ పరిధిలోని మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చౌరాహిలో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ తిరిగి వెళ్తున్న క్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బైక్ ర్యాలీ జెండాలతో వస్తున్న క్రమంలో ఓ వ్యక్తికి తగిలింది. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. వెంటనే అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు సిబ్బందితో పరిస్థితి అదుపులోకి తీసుకువచ్చారు. ముందస్తుగా పరిస్థితి విషమించకుండ ప్రత్యేక ఫోర్స్ రంగంలోకి దింపి బందోబస్తు నిర్వహించారు.

PUBLIC NOTICE

It's hereby inform to general public that My client SMT. RACHANA MAHENDER KUMAR JAIN, W/o. MAHENDER KUMAR JAIN, R/o.Flat No.401, 4th Floor, Reliance Mariam Villa, Lane No.3, West Marredpally, Secunderabad, Telangana reported that she has Lost the Original Registered Sale Deed bearing Document No.3241/2015, Dated: 27th Nov 2015, registered in the office of Sub-Registrar, Marredpally, Secunderabad, which is her property's Link Document. She also reported that despite making several efforts the said document could not be traced out. In this accept My client request the general public that if any Body founds the said document the same may be kindly handover to the undersigned.

R. DEVADAS, Advocate
Add: Flat No.101, Sri Srinivasa Apartment, Road No.3, Green Hills Colony, Kothapet, L.B.Nagar, Hyderabad-500 035.
Ph. No: 9246358194

DOCUMENT MISSING

My name is **TADINADA VENKATA PRABHAKAR.** S/o late **TADINADA KANAKARAJU.** R/o SR NAGAR bearing house number 7-1-397 / 139 and flat no 102. I have misplaced the original sale deed for the flat in KPHB "HIG" FLATS Phase V block 2 and flat no 28, having registration no 1910 / 2000.which I inherited from my sister legally. If any one found this document please return it to the above mentioned address or you can call me directly on my mobile +91 99351 48482 or handover to the nearest police station.you will be rewarded to the best of my satisfaction

LOST PASSPORT

I, ANUDEEP CHOWDARY PATIBANDLA, S/o.SRINIVAS RAO PATIBANDLA, R/o. H.No. 1-7-258, Hanuman Nagar, Chaitanyapuri, Balaji Residency,Saroornagar,R.R. Dist,- 60, do hereby solemnly affirm and state on oath as under: That I had Misplaced my original Passport **No.N0466042** lost at near white-house shopping complex on 17-09-2024, at Kothapet and I searched the said Passport but it was not traced If anybody found
Please Contact **+91 8686016168**

IN THE COURT OF THE HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
I.A. NO: 270 OF 2023
IN
O. S No. 110 of 2023

BETWEEN:
Sri. Bonthu Guruva Reddy and others... ...Petitioners/Plaintiffs
AND
Sri. LachireddyPoornachand and others ....Respondents/Defendants

NOTICE

To,
R3. SmtKanyadara Lakshmi Sujatha W/o K.Subbarao, R/o H.No.10-3-311/ 15/ A0035, UshaNilayam, Road No.2, Castle Hills, Masab Tank, Humay-unnagar, Hyderabad.
R7. Sri Suresh Kumar Malgave S/o M.Erwanth Rao Patel, R/o H.No.3-6-226, Flat No.401, Krishnaratnam Apartments, Himayathnagar, Hyd.
R9. Sri Kiran Raj Sarvade S/o late Shyam Rao Sarvade, R/o H.No.8-3-502/14, Sanjay Gandhi Nagar, Near VIP Tailors, YellareddyGuda, Hyd.
R28. GattamaneniAmulya D/o Haribabu, R/o 203, Vijaya Sai, Seva Residency, J.P.Nagar, Miy-apur, K.V.Rangareddy, Telangana state.

Take notice that the above named plaintiffs filed suit vide in OS No.110 of 2023 on the file of the HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, for suit for declaration of title and possession and as a consequential relief to declare the registered documents as null and void not binding against the plaintiffs and perpetual injunction against you along with IA No.269 of 2023 and 270 of 2023. The said case is posted to 17-10-2024 at 10-30 A.M. for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
KRISHNA KUMAR BEERLA, G.RAVINDER GOUD,
Advocate - Sangareddy.

IN THE COURT OF THE HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
O. S No. 110 of 2023

BETWEEN:
Sri. Bonthu Guruva Reddy and others. ......Plaintiffs
AND
Sri. LachireddyPoornachand and others. ....Defendants

NOTICE

To,
D3. SmtKanyadara Lakshmi SujathaW/oK.Subbarao, R/o H.No.10-3-311/ 15/ A0035, Usha Nilayam, Road No.2, Castle Hills, Masab Tank, Humayunnagar, Hyd.
D7. Sri Suresh Kumar Malgave S/o M.Erwanth Rao Patel, R/o H.No.3-6-226, Flat No.401, Krishnaratnam Apartments, Himayathnagar, Hyderabad
D9. Sri Kiran Raj Sarvade S/o late Shyam Rao Sarvade, R/o H.No.8-3-502/14, Sanjay Gandhi Nagar, Near VIP Tailors, YellareddyGuda, Hyderabad
D28. GattamaneniAmulya D/o Haribabu, R/o 203, Vijaya Sai, Seva Residency, J.P.Nagar, Miyapur, K.V. Rangareddy, Telangana state.

Take notice that the above named plaintiffs filed suit vide in OS No.110 of 2023 on the file of the HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, for suit for declaration of title and possession and as a consequential relief to declare the registered documents as null and void not binding against the plaintiffs and perpetual injunction against you. The said case is posted to 17-10-2024 at 10-30 A.M. for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
KRISHNA KUMAR BEERLA,
G.RAVINDER GOUD,
Advocate - Sangareddy.

CHANGE OF NAME

I, **BOINIPALLY SRILATHA** (OLD NAME) R/o:- Plot No:- 141, Phase-1, TNGO's Colony, Kancha Gachibowli, Serilingampally, Ranga Reddy District Telangana-46 have changed my name as **BOINIPALLY HEMALATHA (New Name) W/o:- BOINIPALLY MALLIKARJUNA DURGA VARA PRASAD RAO**

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S.NO.2120F 2019

Between:
Jakkapalli Sri Harshavardhan ... Plaintiff
AND
Pallapothu Venkateswara Rao since died rep.by its LRs & 2 Others .... Defendants

NOTICE

1.P.Pushpa, W/o. Venkateswara Rao, age 52 years, Occ: Housewife **2.P.Nikhil,** S/o. Venkateswara Rao, age28 years, Occ: Private Employee, Both are R/o.H.No.1-1-366/47/4, Flot.No.501, Venkataramana Samithy, TyagaraYa Ganasabha road, Chikkadapalli, Musheerabad, Hyderabad.

That the above named plaintiff filed the suit for recovery of money against you. The same is posted on 01-10-2024 for your appearance, therefore, you are hereby inform to appear before the above said court on **01-10-2024 at 10:30 AM,** either in person or through your counsel, else matter will be heard in your absence.
Hence this notice.

//By order of the court//
SHARATH SHAHAMEER DODDA PRASAD
Kothagudem, Dt.19-09-2024. Advocates, Kothagudem

IN THE COURT OF THE HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
I.A. NO: 269 OF 2023
IN
O. S No. 110 of 2023

BETWEEN:
Sri. Bonthu Guruva Reddy and others. ......Petitioners/Plaintiffs
AND
Sri. LachireddyPoornachand and others ....Resp/Defendants

NOTICE

To,
R3. SmtKanyadara Lakshmi Sujatha W/oK.Subbarao,R/o H.No.10-3-311/15/A0035,UshaNilayam, Road No.2, Castle Hills, Masab Tank, Humayunnagar, Hyderabad.
R7. Sri Suresh Kumar Malgave S/o M.Erwanth Rao Patel,R/o H.No. 3-6-226, Flat No.401, Krishnaratnam Apartments, Himayathnagar, Hyd.
R9. Sri Kiran Raj Sarvade S/o late Shyam Rao Sarvade,R/o H.No.8-3-502/14, Sanjay Gandhi Nagar, Near VIP Tailors, Yellareddy Guda, Hyderabad
R28. GattamaneniAmulya D/o Haribabu, R/o 203, Vijaya Sai, Seva Residency, J.P.Nagar, Miyapur, K.V.Rangareddy, Telangana state.

Take notice that the above named plaintiffs filed suit vide in OS No.110 of 2023 on the file of the HON'BLE IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY, for suit for declaration of title and possession and as a consequential relief to declare the registered documents as null and void not binding against the plaintiffs and perpetual injunction against you along with IA No.269 of 2023 and 270 of 2023. The said case is posted to 17-10-2024 at 10-30 A.M. for your appearance by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
KRISHNA KUMAR BEERLA, G.RAVINDER GOUD,
Advocate - Sangareddy.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT:: MALKAJGIRI
O.S. No. 67 OF 2023

BETWEEN:
Tatineni Babu Rao and Another ... Plaintiffs
AND
Rajputh Poolchand Singh and Another ... Defendants

To,
1. Rajputh Poolchand Singh, S/o Late. Jay Pratap Singh,Age: 60 Years, Occ: Agriculture,
2. Rajuputh Bahrat Singh, S/o. Rajputh Poolchand Singh,Age: 35 years, Occ: Business,Both are R/o H.No.4-60/1,Thomkunta Village, Shameerpet Mandal, Medchal-Malkajgiri District, Telangana State
Sir/ Madam,

Please take notice that the plaintiffs herein has filed the above suit for Specific performance of agreement for sale or in the alternative for refund, damages/compensation against you. That you have been arrayed as party to the above case as defendant No.1 and 2. Notice is in the ordinary course of service could not be served on you, as such now the same is posted to 01/10/2024 at 10:30 AM for your appearance. If you fail to be present or represented by any advocate on the said date and time and the matter will be decided in your absence.

(By Order Of the Hon'ble Court)
K. RAMBABU (Advocate),
Flat No. 402, 5th Floor, Satyabhama Complex, Bhagya Nagar Colony, Kukatpally, Hyderabad-72.
Contact: 9966661922.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD
Transfer O.P. 68 OF 2024

Between:
Mohammed Abdul Basith ...Petitioner
AND
Mr. Ramesh Prasad & others ...Respondents

To,
2. Mukesh PrasadS/o. Mr. Ramesh Prasad,aged Major, Occ; Business,
3. Sandesh PrasadS/o. Mr. Ramesh Prasad,aged Major, Occ; Business,
4. Tarunad/o. Mr. Ramesh Prasad, aged Major, Occ; Business,
All Respondents R/o. H.No.13-4-784/1, Karwan Sahu, Hyderabad,
Sir/s / Madam,

You the Respondent No 2 to 4 are hereby informed that the Petitioner filed the above Tr. O.P for the relief prayed therein. Take notice that the matter stands posted to 18.10.2024 for your appearance and counter if any. You shall approach before the Hon'ble court either in person or through your counsel on 18.10.2024 at 10:30 AM with the documentary evidence/ counter/objections if any failing which the matter would be decided in accordance with the law by setting you exparte.

//BY ORDER OF THE HON'BLE COURT//
M/s. MOUNIS ABIDI
Advocates &Associates
#236 'A' Class, New Malakpet, Hyderabad-500024
(+91-9985172500

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT:: MALKAJGIRI
I.A. No. 407 OF 2023
IN
O.S. No. 67 OF 2023

BETWEEN:
Tatineni Babu Rao and Another ...Petitioners/Plaintiffs
AND
Rajputh Poolchand Singh and Another ...Respondents/Defendants

To,
1. Rajputh Poolchand Singh, S/o Late. Jay Pratap Singh,Age: 60 Years, Occ: Agriculture,
2. Rajuputh Bahrat Singh, S/o. Rajputh Poolchand Singh,Age: 35 years, Occ: Business,Both are R/o H.No.4-60/1,Thomkunta Village, Shameerpet Mandal,Medchal-Malkajgiri District, Telangana State
Sir/ Madam,

Please take notice that the plaintiffs herein has filed the above suit for Specific performance of agreement for sale or in the alternative for refund, damages/compensation and also filed I.A.No.407/2023 for grant temporary injunction against you. That you have been arrayed as party to the above case as defendant No.1 and 2. Notice is in the ordinary course of service could not be served on you, as such now the same is posted to 01/10/2024 at 10:30 AM for your appearance. If you fail to be present or represented by any advocate on the said date and time and the matter will be decided in your absence.

(By Order Of the Hon'ble Court)
K. RAMBABU (Advocate),
Flat No. 402, 5th Floor, Satyabhama Complex, Bhagya Nagar Colony, Kukatpally, Hyderabad-72.
Contact: 9966661922.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD, AT: HYDERABAD
E.P.No.467 OF 2024
IN
O.S.No.2778 OF 2020

Between:-
N.NARENDER ...DHR/PLAINTIFF
AND
K.AMRUTH RAJ ...JDR/DEFENDANT

TO
SHRI.K.AMRUTH RAJ S/o.Late K.Raman Raj, Occ: Analyst R/o.H.No.5-2-92, Jambagh (M.J. M), Near old Flower Market, Hyderabad. Presently working at INFOSYS at Infosys Tower No.27, Banneraghatta Road, 3rd Phase, I.P.Nagarm Banglore, Karnataka. Pin code:560076.
...JDR/Defendant

NOTICE

Please take notice that the above named DHR/plaintiff filed the above EP under Order XXI Rule 37 of CPC for arrest warrant in pursuance of Decree dated 29-12-2022. The above EP is posted on 18-10-2024 for your appearance, as such you are hereby directed to appear before the said Hon'ble Court **on 18-10-2024 at 10.30 A.M.,** in person or through counsel, failing which the above matter will be heard and disposed off in accordance with law.

(BY ORDER OF THE COURT)
I.NAGENDER RAO
Advocate
R/O.FLAT.NO: 104, OM CHAITANYA APIS, SANGAM Road, LANGER HOUSE, Hyd-08: PH.9949001407
COUNSEL FOR PLAINTIFF

IN THE COURT OF VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT HON'BLE AT: HYDERABAD
O.S.No: 4092 OF 2023

Between:
State Bank Of India .....Plaintiff
Vs
Mr. NOSINA SUNITHA .....Defendant

TO
D1.Mrs.Nosina Sunita W/o Sri. Nosina Devajeevamani H.No.Block No.52/9, Rajiv Gruha Kalpa, Pocharam, Annajiguda, Ghatkesar Mandal, Ranga Reddy, Hyderabad-501301.

Whereas the Plaintiff Bank has instituted the suit for recovery of money against Defendant for a sum of Rs.2,62,320/- with current and future interest costs and other reliefs, the Hon'ble court posted above case on 21.10.2024 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT //
S.INDIRA DEVI
ADVOCATE
H.NO.17-1-388/P/18, Poornodaya Colony, Saidabad, Hyderabad, T.S.

IN THE COURT OF THE HONBLE VII ADDL JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT : AT: HAYATHNAGAR
I. A.No.16 of 2023
in
O.S.No.33 of 2023

Between:
Bandaru Jhansi & others ...Plaintiffs
And
Gaddam Babaiah & others ....Defendants

To,
Smt.Yelamela Rani W/o Y.Biksha pathi Yadav @ Y.S.Surender D/o Gaddam Babaiah, Aged about 41yrs, Occ:Household, R/o H.No. 22-2-272, Noor Khan Bazar, Dabirpura, Hyderabad, TS.
Nadipalli Vishal Raj Goud S/o N.Vinod Kumar, aged about 26yrs, Occ:Business, R/o H.No.3-5-611/ A, vittalwadi, Himayathnagar, Hyderabad-500 029, TS.
M/s Amaze Infra Developers, (regd.No.2680/2019), Having its office at H.No.8-2-681/B/2/A/A, Plot No.1699, Road No.12,Banjara Hills, Hyderabad-500 034, TS., reptd. By its Partner
Sri Bhanu Prasad Katragadda S/o Kuchela Rao, Aged about 60 yrs, Occ:Business, R/o H.No.B-1, Plot Mo.1, Navodaya colony, Near Nandi Nagar, Road No.14, Banjara Hills, Hyderabad-500 034, T.S.
...Respondents/.Defendant

Please take notice that the above plaintiff filed suit against you and the said case stand posted for your appearance on 01-10-2024 before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence.

//By order of the court//
J.Rajeshwar Rao
C.Neelima
Advocates for plaintiffs H.no.16-11-1/5/11, Saleemnagar, Malakpet, Hydrabad-500036.

IN THE COURT OF THE HONBLE VII ADDL JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
I.A.No.17 of 2023
In
O.S.No.33 of 2023

Between:
Bandaru Jhansi & others ...Plaintiffs
And
Gaddam Babaiah & others ...Defendants

To,
Smt.Yelamela Rani W/o Y.Biksha pathi Yadav @ Y.S.Surender D/o Gaddam Babaiah, Aged about 41yrs, Occ:Household, R/o H.No. 22-2-272, Noor Khan Bazar, Dabirpura, Hyderabad, TS.
Nadipalli Vishal Raj Goud S/o N.Vinod Kumar, aged about 26yrs, Occ: Business, R/o H.No.3-5-611/ A,ittalwadi, Himayathnagar, Hyderabad-500 029, TS.
M/s Amaze Infra Developers, (regd.No.2680/2019), Having its office at H.No.8-2-681/B/2/A/A, Plot No.1699, Road No.12,Banjara Hills, Hyderabad-500 034, TS., reptd. By its Partner Sri Bhanu Prasad Katragadda S/o Kuchela Rao, Aged about 60yrs, Occ. Business, R/o.H.No.B-1, Plot Mo.1, Navodaya colony, Near Nandi Nagar, Road No.14, Banjara Hills, Hyderabad-500 034, T.S.
...Respondents/.Defendant

Please take notice that the above plaintiff filed suit against you and the said case stand posted for your appearance **on 01-10-2024** before the above court. Please do appear before the said court on the said date **at 10.30 a.m.** in person or through counsel, failing which the matter will be decided in your absence.

//By order of the court//
J.Rajeshwar Rao
C.Neelima
Advocates for plaintiffs H.no. 16-11-1/5/11, Saleemnagar, Malakpet, Hydrabad-500036.

IN THE COURT OF VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT HON'BLE AT: HYDERABAD
O.S.No: 4097 OF 2023

Between:
State Bank Of India .....Plaintiff
Vs
M/s. MAHALAXMI KIRANA AND GENERAL STORES & Others .....Defendant

TO
D1)M/s MAHALAXMI KIRANA AND GENERAL STORES Prop. Mr.Rajendra Kumar Dhaglaram S/o Kumar Dhaglaram H.No.2-1/3 5, 36, Janapriya Apts, Plot No. 230 Near Sai Baba Temple, Balanagar, Hyderabad-500029.
D2)Mr.Rajendra Kumar Dhaglaram S/o Kumar Dhaglaram H.No.2-1/3 5, 36, Janapriya Apts, Plot No. 230 Near Sai Baba Temple, Balanagar, Hyderabad-500029.

Whereas the Plaintiff Bank has instituted the suit for recovery of money against Defendant No.1 & 2 for a sum of Rs.1,99,887/- with current and future interest costs and other reliefs, the Hon'ble court posted above case on 21.10.2024 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT //
S.INDIRA DEVI
ADVOCATE
H.NO.17-1-388/P/18, Poornodaya Colony, Saidabad, Hyderabad, T.S.
Cell No: 9849972122

IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No: 5517 OF 2023

Between:
State Bank Of India ...Plaintiff
Vs
M/s RENUKA KIRANA AND GENERAL STORES & Others ...Defendant

TO
D1.M/s Renuka KIRANA AND GENERAL STORESProp. P.Renuka W/o P.Ragunandhan Aged about: 44Yrs; Occ:Business H.No.8-99/3, Sai Nagar Colony, Peerzadiguda, Ghatkesar, medipalli, Hyderabad-500098.
D2.P.Renuka W/o P.Ragunandhan H.No.8-99/3, Sai Nagar Colony Peerzadiguda, Ghatkesar, medipalli, Hyderabad-500098.

Whereas the Plaintiff Bank has instituted the suit for recovery of money against Defendants DI & D2 for a sum of Rs.1,75,563/- with current and future interest costs and other reliefs, the Hon'ble court posted above case **on 25.10.2024 at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

//BY ORDER OF THE COURT//
S.INDIRA DEVI
ADVOCATE
H.NO.17-1-388/P/18, Poornodaya Colony, Saidabad, Hyderabad, T.S.
Cell No: 9849972122

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
I.A.No of 2024
In
O.S.No.1947 of 2023

Between:
Smt.GuntiRajini ...Petitioner/Plaintiff
And
Smt. Kavitha & 11 others ...Respondent/Defendant

D-2.Smt.Nirmala, W/o.Not known to the plaintiff, R/o. 13-4-592/1/b/1 /A/1, SatyaNarayana Nagar, Jiyaguda, Hyderabad-06, Mob: 9550374365. ...D2
D-7.SmtRajani, W/o.Raju, R/o.4-6-71/2, Vasu Reddy Colony, Attapur, Hyderabad-48,Mob: 9346425700. ...D7.
D-8.Raju, S/o.Not known to the plaintiff R/o.4-6-71/2, Vasu Reddy Colony, Attapur, Hyd-48. Mob: 9346425700 ...D8
D-9.K.Sridhar Chary, S/o.Mohan Chary, R/o.30-647/11, Shiva Gowri Enclave, Chandragiri Colony, Jain Mandir, Malkajgiri, Medchal/ Malkajgiri Dist. Mob: 8686538159 ...D9
D-10.Smt.N.Shailaja, W/o.Chakra vathi R/o.flat no:106, Kamala Nagar, Nagaram, Medchal/ Malkaj giri Dist Mob: 9885881163. ...D10
D-11.Smt. BandariChetana, W/o. BandariSrinivas R/o.11-160/27, B.J.R.Nagar, Meerjalaguda, Malkajgiri, Medchal/Malkajgiri Dist ...D11
D-12.Bandari Srinivas, S/o.Bandari Pochaiah, R/o. 11-160/27, B.J.R. Nagar, Meerjalaguda, Malkajgiri, Medchal/Malkajgiri District ...D12

Please take notice that the plaintiff has filed O.S.No. 1947 of 2023, on the file of Hon'ble IX Junior Civil Judge, City Civil Court, at Hyderabad, for permanent injunction, the Hon'ble court directed you2, 7 to 12 to appear **on 3-10-2024, by 10.30 A.M**, before the above mentioned Hon'ble court failing which the matter will be decided exparte by the Hon'ble Court according to Law.

(By Order of the Court)
B.Siva Prasad
Advocates
Flat No:202, Sai Darshan Apartments P.V.N Colony, Mirjalaguda, Malkajgiri, Hyderabad.

IN THE COURT OF THE HONBLE VII ADDL JUNIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No.33 of 2023

Between:
Bandaru Jhansi & others ...Plaintiffs
And
Gaddam Babaiah & others ...Defendants

To,
Smt.Yelamela Rani W/o Y.Biksha pathi Yadav @ Y.S.Surender D/o Gaddam Babaiah, Aged about 41yrs, Occ. Household, R/o H.No. 22-2-272, Noor Khan Bazar, Dabirpura, Hyderabad, TS.
Nadipalli Vishal Raj Goud S/o N.Vinod Kumar, aged about 26yrs, Occ:Business, R/o H.No.3-5-611/A,ittalwadi, Himayathnagar, Hyderabad - 500029, TS.
M/s Amaze Infra Developers, (regd.No. 2680/2019), Having its office at H.No.8-2-681/B/2/A/A, Plot No. 1699, Road No.12, Banjara Hills, Hyderabad-500 034, TS., reptd. By its Partner Sri Bhanu Prasad Katragadda S/o Kuchela Rao, Aged about 60yrs, Occ. Business, R/o H.No.B-1, Plot Mo.1, Navodaya colony, Near Nandi Nagar, Road No.14, Banjara Hills, Hyderabad-500 034, T.S.
...Respondents/.Defendant

Please take notice that the above plaintiff filed suit against you and the said case stand posted for your appearance **on 01-10-2024** before the above court. Please do appear before the said court on the said date **at 10.30 a.m.** in person or through counsel, failing which the matter will be decided in your absence.

//By order of the court//
J.Rajeshwar Rao
C.Neelima
Advocates for plaintiffs
H.no. 16-11-1/5/11, Saleemnagar, Malakpet, Hydrabad-500036.

IN THE COURT OF THE HON'BLE II ADDL FAMILY COURT JUDGE AT: HYDERABAD
O.P.No.1352 OF 2023

Between:
Cynthia Anne Peters .....petitioner
And
B.Ravi Kumar ...Respondent

To,
B.Ravi Kumar S/o:Late B Jayanth, Aged: 39Yrs, Occ: Pvt. Employee, R/o: 1-147/1, Plot No.27, Mothi Nagar Erragadda, Hyd-500018.

Please take notice that the above named Petitioner has filed a divorce Petition for dissolution of marriage in between the petitioner and you and the same is posted for your appearance **on 30-09-2024. at 10:30.a.m.** Incase you fail to appear in person or through your counsel, the court will proceed to determine the matter on its merits.

//By the order of the Hon'ble court//
Osman Shaheed
ADVOCATE
YWCA lane, Bogulkunta, Abids, Hyd-1, RES: 8-13-67/1, Opp. N.P.A. mpally Road, R.C.H.S. Colony, Hyd-52, Cell: 9390033484

IN THE COURT OF THE HON'BLE 1-ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM- XIL ADDL.METROPOLITAN MAGISTRATE : AT RAJENDRANAGAR
O.S.No.312 OF 2024

BETWEEN:
1.Ranoji Narasimha chary
2.Ranoji Gopi
3.Ranoji Pravalika
All are Residents of H.NO:4-8-85 Sai Nagar,Attapur Rajendranagar Mandal,Ranga Reddy dist.500048 ....Plaintiffs
AND
1.The mandal revenue officer Rajendranagar
2.All concerned. ....Defendants

The Plaintiff respectfully submits that they are the only legal heirs and legal representatives of late Sri Ranoji Leelavatihi W/O Ranoji Narsimha Chary , she died on 24-04 -2020 at her Residence, Ataapur .She died intestate leaving behind the plaintiffs herein as legal heirs and surviving sole legal representatives. Except the plaintiffs there are no other heirs of deceased late Sri. Ranoji Leelavathi w/o Ranoji Narsimha Chary , The lineage and the relationship of the plaintiffs with the deceased late Smt. Ranoji Leelavathi is as under.
2.Smt Ranoji Leelavathi was blessed with one son and one Daughter i.e., the plaintiffs 2 ,3, where as Plaintiff No.1 is Her Husband. The plaintiff No 1 was married to late Smt.Ranoji Leelavathi . Out of the wedlock by plaintiff 1 &, late Smt Ranoji Leelavathi they were blessed with one Daughter and one Son i.e., plaintiffs 2 &3 ,and the wife of Plaintiff No1 died intestate on 24-04-2020.
Please take notice that the plaintiffs filed the above Suit for declaration of legal heirs ,and all of you may appear before the above court on 26-09-2024 at 10.30 a.m., either in person or through an authorized Advocate and answer the claim of the plaintiff, falling which the matter will be decided as per material available on record.

Sd/-
K.ANIL CHARY
V.Krishna yadav
ADVOCATES
H.NO:3-1-128, Hyderguda , Rajendra Nagar,HYDERABAD-48 T.S .CELL: 9542456729

మహిళ కండ్లల్లో కారం చల్లి.. మంగళసూత్రం చోరీ..

నవతెలంగాణ-అంబర్‌పేట

ఇంటి ముందు పిల్లాడిని ఆడిపిస్తున్న ఓ గృహిణి కండ్లల్లో అగంతకుడు కారం చల్లి ఆమె మెడలోని 3.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయిన సంఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చే నంబర్ రామాలయం వీధిలో నివసించే కార్తీక్ భార్య పుష్పలత గురువారం సాయంత్రం 5.10 గంటల ప్రాంతంలో ఇంటి ముందు పిల్లాడిని ఆడిపిస్తున్నది. అంతలో అక్కడికి వచ్చిన గుర్తు తెలియని అగంతకుడు ఆమె కండ్లల్లో కారం చల్లి మెడలోని బంగారు మంగళ సూత్రాన్ని తెంచుకొని పారిపోయాడు. ఈ విషయమై బాధితు రాలు పుష్పలత అంబర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన అంబర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్ ల ఆధారంగా నిందితుడి కోసం గాలిస్తున్నారు. కేసును అంబర్‌పేట క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మంత్రి, చైర్మెన్‌లకు ఆహ్వాన పత్రిక అందజేత..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

మంత్రి పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి, బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ , ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ జరిపేట జైపాల్, సంగీత నాట్య అకాడమీ చైర్మెన్ అలేఖ్య పుంజాల లను రాష్ట్ర బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, రాష్ట్ర సలహాదారు త్రినాథ స్వామి, రాష్ట్ర కార్యదర్శి రానా నాగేష్ సింగ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొత్తపల్లి బాయమ్మ గ్రేట్ హైదరాబాద్ కమిటీ సభ్యురాలు లలితలు శుక్రవారం కలిశారు. ఈ మేరకు బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24న మంగళ వారం రవీంద్రభారతిలో నిర్వహించే బీసీ చైర్మెన్‌లకు సన్మాన కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందజేసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు.

విద్యా ప్రమాణాలు

పెంచడమే లక్ష్యంగా పని చేయాలి



- **విద్యార్థుల హాజరు శాతం మెరుగుపర్చడం సీఆర్పీఎస్‌లదే బాధ్యత**
- **ప్రతి నెల 25వ తేదీలోగా అడ్వాన్స్ టూర్ డైరీ సమర్పించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా బాధ్యతా యుతంగా పనిచేసి హైదరాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌కు సూచించారు. గురువారం హైదరాబాద్ డీఈవో కార్యాలయంలో సీఆర్పీఎస్‌లు, సూపరింటెండెంట్స్, సెక్టోరల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు జాబ్ చార్ట్ ప్రకారం పనిచేసి హైదరాబాద్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. విద్యా ప్రమాణాలు పెంచే విధంగా సీఆర్పీఎస్‌లు లక్ష్యాలు నిర్దేశించుకొని బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. గతంలో జిల్లాలోని పాఠశాలల్లో హాజరు శాతం 50 శాతం కన్నా తక్కువగా ఉండేదని.. అటెండెన్స్ పెంచేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. హాజరు శాతం పెంచిన ప్రధానోపాధ్యాయులతో కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమంతో ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం(ఎఫ్ఆర్ఎస్)లో 67.65 శాతం హాజరు పెరగడంతో రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా ద్వితీయ స్థానం సాధించిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం జిల్లాకు 24 కోట్లు కేటాయించిందన్నారు. పాఠశాలల్లో పనులు పూర్తయిన సంబంధించిన బిల్లులు రూ.12 కోట్లు చెల్లించామని, మరో రూ. 10 కోట్ల పనుల బిల్లులను చెల్లించనున్నట్టు తెలిపారు. కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్పీఎస్‌లు కాంప్లెక్స్ మీటింగులు నిర్వహించాలని ఆయన తెలిపారు. ప్రతినెల అడ్వాన్స్ టు డైరీ సమర్పించాలన్నారు. పాఠశాలల్లో గైర్హాజరవుతున్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడాలని, హాజరు శాతం పెరిగేలా బాధ్యతాతంగా పనిచేయాలని సూచించారు. విద్యార్థులకు సకాలంలో టెక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్ అందేలా చూడాలన్నారు. నెలకుపైగా పాఠశాలలకు రాణి విద్యార్థుల పేర్లను ఎఫ్ఆర్ఎస్ రిజిస్టర్ నుంచి తొలగించాలని, వారిని లోయర్ గ్రేడ్‌లో కూర్చుండేలా చూడాలన్నారు.

పాఠశాలల్లో హాజరు శాతం తక్కువగా ఉన్న దిగువ నుంచి పదిమంది సీఆర్పీఎస్ లకు షోకాస్ నోటీసులు ఇవ్వాలని, చాలా కాలంగా గైర్హాజరవుతున్న సీఆర్పిఎస్‌ల నుంచి వివరణ తీసుకోవాలన్నారు. సరైన వివరణ ఇవ్వని వారిని తొలగించాలని డీఈవోను కలెక్టర్ ఆదేశించారు. సీఆర్పీఎస్ ప్రతినెల 25వ తేదీలోగా తమ అడ్వాన్స్ టూర్ ప్రోగ్రామ్ షెడ్యూల్ ను అందజేయాలని, వారి పరిధిలో ఉన్న పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించి పాఠశాలలలోని ఏజీఆర్ రిజిస్టర్‌లో తమ సందర్శనకు సంబంధించిన రిమార్కులను అందులో నమోదు చేయాలన్నారు. జీరో హాజరు శాతం ఉన్న పాఠశాలల వివరాలు, ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు, షిఫ్ట్ స్కూల్ ల వివరాలు పంపాలని సూచించారు. పాఠశాలల్లో ఎన్ని గదులు ఉన్నాయనే డాటా కచ్చితంగా ఉండాలన్నారు. కాంప్లెక్స్, పేరెంట్ మీటింగ్స్ పకడ్బందీగా జరగాలని, సమావేశాల్లో ఎఫ్ఎల్ఎన్‌పై చర్చించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్‌లో పిల్లల తల్లిదండ్రులు సమావేశాలకు వచ్చేలా సమన్వయం చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత వారు పాఠాలను నేర్చుకునేలా, పిల్లలలో ఉన్న టాలెంట్‌ను పాఠశాలలో ప్రదర్శించి వారికి చిన్నపాటి బహుమతి అందించాలన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలుంటే వాటిని బయటకి తేవాలని, పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వచ్చేవారం జిల్లాలో ఓరియంటేషన్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఆర్ఎస్‌లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిపేందుకు సీఆర్పీఎస్‌లు సైనికులుగా మనసుపెట్టి పనిచేయాలన్నారు. చదువుతోనే సమాజంలో గౌరవం, లభిస్తుందన్నారు. సీఆర్పీఎస్‌లు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్‌లలో సహకరించాలని, రికార్డులను సరిగా నిర్వహించాలని, పాఠశాలల్లో, పాఠశాల బయట ఉన్న విద్యార్థుల పాఠశాలల వారీగా డేటా సేకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ రజిత, అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్ పృధ్వీ, సీఆర్పీఎస్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పర్వాలేదు మనోడే ఇచ్చేయ్..

వద్దించేవాడు మనవాడైతే వెనక బంతిలో కూర్చున్నా పర్వాలేదు.. అనే చందంగా బల్దియా తయారైంది. నిబంధనలకు పాతరేస్తూ అక్రమార్కులకు అసరాగా నిలుస్తోంది. కాంట్రాక్టు చిన్నదైన పెద్దదైనా, బిడ్డర్ రాకున్నా పర్వాలేదు తాము అనుకున్న వారికే కాంట్రాక్టు దక్కేలా కసరత్తు చేస్తున్నారు. టెండర్లు ఎప్పుడు వేశారు, ఎప్పుడు తెరిచారు అనే సమాచారం ఎవరికి తెలియ కుండానే పనిగానిస్తున్నారు. చాపకింద నీరులా... కారుపార్కింగ్ పేరుతో ప్రకటనల దందాకు తెరలేపారు.

- **కార్ పార్కింగ్ పేరుతో ప్రకటనల దందా**
- **టెండర్ అయిపోయిన తర్వాత స్టాండింగ్ కమిటీ అప్రూవల్‌కు రావడంపై అనుమానాలు**
- **ఇద్దరే బిడ్డర్లు ఒకే చేసిన అధికారులు**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ధనార్జనే ధ్యేయంగా జీహెచ్ఎంసీలో పనులు సాగుతున్నాయి. మల్టీ లెవెల్ కారు పార్కింగ్ సౌలభ్యం పేరుతో ప్రకటనల ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నం జీహెచ్ఎంసిలో సాగుతోంది. జీహెచ్ఎంసీ పరిధిలో వాహనాల పార్కింగ్ కోసం మల్టీ లెవెల్ పార్కింగ్ సిస్టంను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా నాంపల్లిలో మల్టీ లెవెల్ పార్కింగ్ అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం దానిని అప్డేట్ చేస్తూ 'స్మార్ట్ మెకానైజడ్ పార్కింగ్' పేరుతో మరో 8 లొకేషన్లలో ఇదే తరహా కార్ పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించే విధంగా బల్దియా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ మొదటి గేటు వద్ద పార్కింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. అస్సలు కథ ఇక్కడే మొదలైంది.

కమిటీలో ఆమోదం తెలిపిన తర్వాత టెండర్

ఏదైనా స్టాండింగ్ కమిటీలో ఆమోదం తెలిపిన తర్వాత టెండర్ వేయాల్సి ఉంటుంది, కానీ ఇందులో టెండర్ అయిపోయిన తర్వాత స్టాండింగ్ కమిటీ అప్రూవల్‌కు రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇందుకు సంబంధించిన టెండర్లు ఎప్పుడు పిలిచారు, టెండర్లను ఎప్పుడు తెరిచారు అనేది కూడా ఎవరికి తెలియదు. కానీ బల్దియా మాత్రం హైయెస్ట్ బిడ్డర్, నెక్స్ బిడ్డర్ టెండర్ వేశారంటూ ఫైనల్ చేయడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇందులో హైయెస్ట్ బిడ్డరుగా నవనిర్మాణ సంస్థ మరియు నెక్స్ బిడ్డరుగా మెగా ఫ్యాబ్రికేటర్ పాల్గొన్నాయని



సమాచారం. నవనిర్మాణ సంస్థ రూ. 28 లక్షల రూపాయలకు టెండర్ వేయగా మెగా ఫ్యాబ్రికేటర్ రూ. 18 లక్షలకు టెండర్ వేసినట్టు తెలిసింది. హైయెస్ట్ బిడ్డరుగా ఎన్నికైన నవనిర్మాణ అసోసియేట్‌కు కేబీఆర్ పార్క్ మొదటి గేటు వద్ద స్మార్ట్ మెకానైజడ్ కార్ మరియు వెహికల్ పార్కింగ్ కోసం కేటాయించినట్టు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో ఆమోదం తెలిపారు.

పార్కింగ్ కోసం కాదు... ప్రకటనల ఆదాయం కోసమేనా..

గతంలో ఇచ్చిన జీవో 68 ప్రకారం నగరంలో 15 ఫీట్స్ కంటే ఎక్కువ, ఎల్ఈడి స్క్రీన్‌కు అనుమతి లేదు. కానీ కేబీఆర్ పార్కు వద్ద వీరి కోసం సడలింపులు ఇచ్చినట్టు మరొక జీవోను మార్చి నెలలో ప్రభుత్వం ఇచ్చింది. ఈ వ్యవహారం అంతా ఓ బడా నేత కనుసన్నలలోనే నడిచిందని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. తన వారి కోసం నిబంధనలు తుంగలో తొక్కి జీఓను తీసుకొచ్చారని విశ్వసనీయ సమాచారం. ఈ టెండర్ పై ఆసక్తి ఉన్నవారు చాలామంది ఉన్నారు. కానీ ఎవరూ పాల్గొనకుండా తమ వారికే టెండర్ వచ్చేలా చేయడంలో వారు సక్సెస్ అయ్యారు. కేబీఆర్ పార్కు వద్ద అసలు కార్ పార్కింగ్ అవసరమా అనేది ఇప్పుడు ఉత్పన్నమవుతున్న ప్రశ్న. కొత్తగా తీసుకొచ్చే పార్కింగ్ సిస్టం ద్వారా 70 కార్లకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం లభిస్తుంది. కానీ ఇప్పటికే అక్కడ 40 కార్లు పార్కింగ్ చేసుకునే సౌకర్యం ఉంది. అలాంటి అప్పుడు ఒక 30 కార్ల కోసం ఇది అవసరమా అనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఇది పార్కింగ్ కోసం కాదు ప్రకటనల ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవడమే అనేది స్పష్టంగా కనబడుతుంది. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వద్ద 500 గజాల స్థలాన్ని కేటాయించడం వలన ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చు. ఈ పార్కింగ్ సిస్టంలో గ్రౌండ్ లెవల్‌లో క్యాఫిటెరియా, కాంప్లెక్స్ చుట్టూ ఎల్ఈడి సైన్ బోర్డులు దర్శనమిస్తాయి. కొత్తగా తీసుకొచ్చే పార్కింగ్ సిస్టంతో బల్దియాకు పెద్దగా లాభం లేదని, బడాబాబుల జేబులు నింపేందుకే పార్కింగ్ సిస్టంను ముందు పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నారు.

ప్రైమ్ లొకేషన్‌లో 500 గజాలు... కేవలం రూ.28 లక్షలకే ఓకే



మొదటి సారి స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపాదన తీసుకొచ్చినప్పుడు దానిపై క్లారిటీ కావాలి సభ్యులు తిరస్కరించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా స్టాండింగ్ కమిటీ సభ్యులను కేబీఆర్ పార్క్ వద్దకు తీసుకెళ్లి స్మార్ట్ పార్కింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అక్కడ సభ్యులు చాలా ప్రశ్నలు లేవనెత్తారు. ప్రైమ్ లొకేషన్‌లో 500 గజాల స్థలం ఇస్తున్నప్పుడు సంవత్సరానికి కేవలం రూ. 28 లక్షలు చాలా తక్కువ అని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్మార్ట్ పార్కింగ్ ద్వారా క్యాంటీన్, ప్రకటనలతో సంవత్సరానికి కోట్లాది రూపాయల ఆదాయం లభిస్తుందని స్టాండింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. అలాంటప్పుడు ఇంత తక్కువకు టెండర్ ఎలా ఇస్తామని ప్రశ్నించారు. టెండర్ తీసుకున్న వ్యక్తి తాను సీఎంఓ నుంచి చెప్పించుకుని వచ్చానని మీరు అవునన్నా కాదన్నా ఈ ప్రాజెక్టు చేస్తామని అక్కడే వారితో చెప్పడంతో కొద్దిసేపు మాటలు యుద్ధం నడిచిందని తెలిసింది. ఏం జరిగిందో ఏమో కానీ మరో స్టాండింగ్ కమిటీలో ఈ ప్రతిపాదనకు సభ్యులు ఆమోదం తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో నూతన అడ్వర్టైజ్మెంట్ పాలసీని తీసుకొస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటివరకు దాని ఊసే లేదు. కానీ ఇప్పుడు ఒక్కరి కోసం నిబంధనలు తొలగించడం కేబీఆర్ పార్కు లాంటి నేషనల్ పార్క్ వద్ద ఇలాంటివి చేపట్టడం ఎంతవరకు కరెక్ట్ అనే ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతోంది.

తలసేమియా రోగులకు రక్తదానం చేసి కాపాడాలి



- **ఎంపీ డాక్టర్ లక్ష్మణ్**

నవతెలంగాణ - ముషీరాబాద్

తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పేదలకు రక్తదానం చేసి కాపాడాలని రాజ్యసభ సభ్యుడు , ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ కోరారు. ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా బీజేపీ ఇచ్చిన పిలుపు మేరకు సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు మద్దూరి శివాజీ ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌తో కలిసి ఎంపీ హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమలోని సేవాభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా తల సేమియా వ్యాధితో చాలా మంది ఇబ్బంది పడుతున్నారని వారికి రక్తదానం చేసి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జాతీయ నాయకులు పూసరాజు, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్,రాష్ట్ర నాయకులు భారత్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్, పరిమల్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, మహేందర్ బాబు,బద్రినారాయణ,బిజెవైఎం నాయకులు శ్రవణ్,సాయి యాదవ్, బర్రా రాజ్ కుమార్, శివ కష్ణ,శక్తి సింగ్,ఆనంద్ రావు,అరుణ్ కుమార్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఏఎన్ఎంల వేతనాలు చెల్లించాలి

- **ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ**

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలకు రావలసిన 10 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు చందన సర్వేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు వైద్య సదుపాయం అందించేందుకు గత రెండు సంవత్సరాల క్రితం 623 మంది సిబ్బందిని ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలుగా ఎంపిక చేసుకోవడం జరిగిందని, నాటి నుండి విద్యార్థులకు వారు సేవలు అందిస్తున్నారని తెలిపారు. కానీ గత 10 నెలలుగా ఏఎన్ఎంలకు వేతనాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గిరిజన సంక్షేమ హాస్టళ్లలో వీరు ఉండేందుకు వసతి



సౌకర్యం లేనందు కిరాయి ఇండ్లలో ఉంటున్నారని, ఇంటికి అద్దెలు చెల్లించలేని స్థితిలో ఉన్నారన్నారు. వెంటనే బడ్జెట్ కేటాయించి వారికి ప్రతినెలా వేతనాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.మధ్య ఉన్న కాంట్రాక్టర్లు ఏఎన్ఎంలకు వేతనాలు సక్రమంగా చెల్లించకుండా అన్యాయానికి గురి చేస్తున్నారని, అలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని, సక్రమంగా వేతనాలు, పీఎఫ్ అందే విధంగా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం యూనియన్ ప్రతినిధులు బి.పద్మ, ప్రమీల, నాగమణి, సింధు, రమా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో స్వస్థ స్పోర్ట్స్ అకాడమీ చిన్నారులకు పతకాలు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఏలూరులోని సర్ సి ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో స్వస్థ స్పోర్ట్స్ అకాడమీ- 2024కు చెందిన చిన్నారులు అత్యుత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించారు. ఈ పోటీ లను షోటోకాన్ అడ్వాన్స్‌డ్ కరాటే డో ఇండియా, ఆంధ్ర ప్రదేశ్ జపాన్ షోటోకాన్ కరాటే డో కన్నింజుకు సంస్థ నిర్వహించాయి. ప్రజ్ఞా స్రవంతి 8 సంవత్సరాల లోపు బాలికల కరాటే విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. అలాగే జ్ఞాన వైశాలి 14 సంవత్సరాల లోపు బాలికల కరాటే విభాగంలో బంగారు పతకాన్ని, కుమిటే ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని సాధించారని కోఠిలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వస్థ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ మత్తుర్తి జగదీశ్ తెలిపారు



కాలేజీ హాస్టళ్లలో వర్కర్లకు వేతనాలు చెల్లించాలి



- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య**

నవతెలంగాణ - ముషీరాబాద్

కాలేజీ హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లకు వెంటనే వేతనాలు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యానగర్ బీసీ భవన్ లో గురువారం హాస్టల్ వర్కర్‌లతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. కాలేజీ హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లకు నెలనెల వేతనాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 8 నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి వర్కర్లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే వర్కర్ ల వేతనాలు 15 వేల నుండి 25 వేలకు పెంచాలని కోరారు. ఔట్సోర్సింగ్ విధానం ఎత్తివేసి నేరుగా వర్కర్‌లకు వేతనాలు బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో 150 మంది విద్యార్థులకంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నచోట ప్రతి 25 మందికీ ఒక శాశ్వత వర్కర్‌ను అదనంగా కాంట్రాక్టు పద్ధతిలో నియమించాలన్నారు. 300 మంది విద్యార్థులకు ముగ్గురు వర్కర్లు ఉన్నారని దాంతో పని భారంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉండి వారి చదువులు దెబ్బతింటున్నాయన్నారు. హాస్టళ్లఅపరిశుభ్రంగా మారుతున్నాయని.. హాస్టళ్లలో శుభ్రం చేసేవారు లేక మురికి కుంపల్లాగా మారాయన్నారు. కావున తగు చర్యలు తీసుకోవాలని కోరారు. హాస్టళ్లలో పరిపాలన విధానంలో ఇంత వరకు ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన ప్రతిష్టమైన పాలన విధానం రూపొందించలేదని, పీజీ డిగ్రీ ఇంజినీరింగ్ మెడిసిన్ ఫార్మసీ కోర్సులు చదివే విద్యార్థులు హాస్టళ్లలో చదువుతున్నారని, వీరికి మంచి భోజన వసతి కల్పించి దేశ భవిష్యత్తును నిర్ణయించే పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కష్ణ, నీల వెంకటేష్, జీలపల్లి అంజి, నందగోపాల్, జయంతి, ప్రీతం ,రవి, మణికంఠ, నిఖిల్, బాలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ నోటిఫికేషన్‌లో అకాడమిక్ వెయిటేజ్ మార్కులు ఇవ్వాలి

- **తెలంగాణ నర్సింగ్ సమితి అధ్యక్షులు గోవర్ధన్**

నవతెలంగాణ - ముషీరాబాద్

మెడికల్ హెల్త్ స్టేట్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఇటీవల విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్స్ నోటిఫికేషన్‌లో నాన్ కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ అభ్యర్థులకు అకాడమిక్ వెయిటేజీ ప్రతి సంవత్సరానికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు కలపాలని డిమాండ్ చేస్తూ గురువారం తెలంగాణ నర్సింగ్ సమితి ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ నర్సింగ్ సమితి అధ్యక్షులు గోవర్ధన్ నాయకులు వెంకీ నాని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అకాడమిక్ వెయిటేజ్ మార్కులను ఇచ్చే వారని.. కానీ 2023 సంవత్సరం నుంచి వస్తున్న నోటిఫికేషన్‌లో దాన్ని ఎత్తివేసారని తెలిపారు. దీంతో ప్రయివేటు సెక్టార్‌లో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న సీనియర్ నర్సింగ్ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ కష్ట సమయంలో తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా సేవలు చేశామని, నాన్ కాంటాక్ట్ ,అవుట్ సోర్సింగ్ నర్సింగ్ అభ్యర్థుల సేవలను దష్టిలో పెట్టుకొని వెయిటేజ్ మార్కులు కలపాలని కోరారు. నర్సింగ్ అభ్యర్థుల పరీక్షను మూడు షిఫ్టులో కాకుండా ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. మినిమం క్వాలిఫైయింగ్ మార్కులను నిర్ణయించాలని మంత్రిని కోరినట్టు చెప్పారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. మంత్రిని కలిసిన వారిలో శ్యామ్ లక్ష్మీ ప్రశాంతి తదితరులు ఉన్నారు.



మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావును కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణా గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, శంభుల శ్రీకాంత్ గౌడ్, శ్రీమంత్ గిరీ, చందుపటేల్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి



- **ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

నవతెలంగాణ-అంబర్‌పేట

ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగించుకోవాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం జేజే మెమోరియల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. అదేవిధంగా మూసి పరివారక ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థలు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు.

టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో భారీ పేలుడు..

- **ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం..**

నవతెలంగాణ - ధూల్ పేట్

పాతబస్తీ కిషన్ బాగ్ లోని ఓ ఇంట్లో అక్రమంగా తయారుచేస్తున్న టపాసులు పేలి ఇంట్లో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. టపాసులు నిల్వ ఉంచిన ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వీరిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. బహదూర్పురా పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా భారీ పేలుళ్ల శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు భయాందోళనలకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... కిషన్బాగ్ కాశీబుగ్గ దేవాలయం సమీపంలో మహ్మద్ వసీం (29) కుటుం బం నివసిస్తోంది. ఆరునెలల క్రితం ఈ ఇంటికి కొనుగోలు చేసి అప్పటి నుంచి అక్కడే నివాసముంటూ టపాసులు తయారుచేస్తున్నట్టు తెలిసింది. త్వరలో దీపావళి రానుండడంతో టపాసులు తయారు చేసి నిల్వ ఉంచాడు. తయారీలో ఉపయోగించే పౌడర్, గులకరాళ్లు, సిల్వర్ పేపర్ నిల్వ ఉంచాడు. బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో టపాసులు ఒక్కసారిగా పేలి భారీ శబ్దం వచ్చింది.

ఈ పేలుడుకు వారుంటున్న ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. శబ్దానికి పక్కింటి కిటికీ అద్దాలు ఒక్కసారిగా ధ్వంసమయ్యాయి. మహ్మద్ వసీం అనే వ్యక్తి కుటుంబం తో కలిసి తయారు చేస్తున్నారు. పేలుడు జరిగినప్పుడు ఇంట్లో ఉన్న మహ్మద్ వసీం తల్లి షాకిరా బేగం, చెల్లి సమీన బేగం మంటలంటుకుని తీవ్రంగా గాయపడ్డారు. మహ్మద్ వసీంతో పాటు తండ్రి హఫీజ్, సమీన బేగం పిల్లలిద్దరికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. సమాచారమందుకున్న బహదూర్‌పురా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తీవ్రంగా గాయపడ్డ తల్లీ, కూతుళ్ల షాకిరా బేగం, సమీన బేగంలు ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నట్టు పోలీసులు తెలిపారు. చికిత్స పొందుతున్న తల్లి షాకిరా బేగం(55) పరిస్థితి విషమించి మృతి చెందింది. చెల్లి సమీన బేగం పరిస్థితి విషమంగా ఉందని చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. జనావాసాల మధ్య అనుమతి లేకుండా టపాసులు తయారు చేస్తుండడం పట్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



టీయూడబ్ల్యూజే హెల్త్ కమిటీ రాష్ట్ర సభ్యుడిగా శ్రీనివాస్ ఎన్నిక

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఐజేయూ అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) హెల్త్ కమిటీ రాష్ట్ర సభ్యుడిగా సి.హెచ్.శ్రీనివాస్ నియమితులయ్యారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే) అధ్యక్షులు శిగ శంకర్ ఆయనను ప్రకటించారు.ఈ సందర్భంగా సి.హెచ్.శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ జిల్లా అంబర్ పేట్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ 15 ఏండ్లకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు.జర్నలిస్టు సంఘంలో గతంలో హైదరాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యుడిగా పని చేసిన అనుభవం ఉంది.తనను సంఘం హెల్త్ కమిటీ సభ్యుడిగా నియమించడం పట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, హెచ్ యూజే అధ్యక్షులు శిగ శంకర్, యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ లక్ష్మీదేవమ్మ... పేరు వినగానే మనసంతా అనిర్వచనీయమైన అనుభూతి, ఉద్విగ్నత. ఎప్పుడెప్పుడు ఆమెతో గడిపే అవకాశం వస్తుందా అంటూ ఎదురుచూసేవారం. పార్టీ పట్ల, మహిళా ఉద్యమం పట్ల అచంచల విశ్వాసం. నమ్మిన ఆశయం, లక్ష్యం కోసం ఆటంకాలన్నింటినీ అధిగమించిన తీరు మనకు ఆదర్శం. తన అనుభవాలను యువ కార్యకర్తలకు అందించి వారితో మమేకం కావడం ఆమె ప్రత్యేకత. ఎట్టి పరిస్థితుల్లో మహిళలు తమ వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కోల్పోవద్దు అని ఆమె చెప్పిన మాటలు ఎప్పుడూ చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. అటువంటి గొప్ప నాయకురాలు సెప్టెంబరు 13న ఇక మనకు లేరు అనే వార్త వినగానే ఒక్క క్షణం మనసంతా స్తబ్దంగా మారింది. తనతో పెనవేసుకున్న అనేక జ్ఞాపకాలు, అనుబంధాలు ఒక్కసారిగా చుట్టుముట్టాయి.

నాటి, నేటి తరానికి అనుసంధానకర్త లక్ష్మీదేవమ్మ

1991లో ఐద్వా హైద్రాబాద్ నగరకమిటీ కార్యదర్శిగా నేను బాధ్యతల్లోకి వచ్చినప్పుడు మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి బాధ్యతల్లో లక్ష్మీదేవమ్మ ఉన్నారు. ఇద్దరం విజయవాడలో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశాలకు కలిసి వెళ్ళేవారం. జిల్లాలో జరుగుతున్న కూలీ, భూపోరాటాలు, మద్య నిషేధ ఉద్యమం, అంబలి కేంద్రాల నిర్వహణ, మహిళల్లోకి విస్తృతంగా వెళ్ళడానికి వారు జిల్లాలో చేస్తున్న కృషిని వివరిస్తుంటే కొత్తగా ఉద్యమంలోకి వచ్చిన నేను నేర్చుకున్న విషయాలు ఎన్నో.

అన్నింటిలోనూ ఓ ప్రత్యేకత

కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ స్వస్థలం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణం. చిన్నప్పటినుండీ తన చుట్టూ ఉన్న స్నేహితులను కూడగట్టుకుని చదువులోనూ, అల్లరిలోనూ ఓ ప్రత్యేకత కనబరిచేవారు. చదువంటే ఆమెకు చాలా ఇష్టం. పత్రిక, అభ్యుదయ పుస్తకాలు, మహనీయుల చరిత్రలు, నవలలు, ఒకటా రెండా అన్నింటినీ నమిలేసేది. అప్పట్లో ప్రతి పాఠశాలలో లైబ్రరీ ఉండేది. విద్యార్థులంతా ప్రతివారం అక్కడికివెళ్ళి చదువుతున్నారా లేదా అనే పర్యవేక్షణ కూడా ఉండేది. అందువల్లనే చదవడం ఆమెకు అలవాటుగా మారింది. నేను, అప్పట్లో ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న పావని కలిసి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు వెళదామని ఇనిస్టిట్యూట్‌లో చేరాము. 'నేను కూడా చేరుతాను' అని మాతోపాటు లక్ష్మీదేవమ్మ ఆంటీ కూడా వచ్చారు. మనకు తెలియని కొత్త విషయాలను నేర్చుకోవడానికి బిడియం, మొహమాటం, ఉండకూడదని అనేవారు. దాన్నే ఆచరించారు. అధ్యయనం నిరంతరం జరగాల్సిన ప్రక్రియ అనేవారు. చదువుని ఎంత ఇష్టపడేదంటే పెండ్లి అయిన తర్వాత కూడా విశారద రాసి టీచర్‌గా సెలెక్ట్ అయ్యారు. కానీ కుటుంబ అవసరాల రీత్యా ఉద్యోగం చేయలేదు.

అజ్ఞాత సోదరిగా...

పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని హైద్రాబాద్‌కు మకాం మార్చారు. ప్రతి నెలా పొదుపు చేసిన డబ్బులను మూడు భాగాలుగా విభజించి, ఒక భాగం పిల్లల చదువులకు, రెండో భాగం పార్టీ నిధికోసం, మూడవ భాగం పేద పిల్లలను చదివించడానికి ఉపయోగించేవారు. పిల్లల చదువులు పూర్తయ్యేవరకూ అజ్ఞాతంలో ఉండి పార్టీకి తన సహాయసహకారాలు అందించారు. అజ్ఞాత సోదరి పేరుతో నాటి సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి మోటూరి హనుమంతరావుగారికి పార్టీ కార్యక్రమాల్ల కోసం నిధిని అందించింది లక్ష్మీదేవమ్మగారే. పిల్లల విద్యాభ్యాసం తర్వాత మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ, మహిళా సంఘం ప్రత్యక్ష బాధ్యతల్లోకి వచ్చారు.

అంబలి కేంద్రాలు పెట్టి...

1987లో అత్యంత వెనకబడిన పాలమూరు జిల్లా కరువుతో అల్లాడుతున్నది. గ్రామాల్లో ప్రజలు చాలా వరకు ఇళ్ళకు తాళాలు వేసి భార్యా పిల్లలతో బతుకుదెరువు కోసం పట్నానికి వలసలు పోతున్న రోజులవి. వృద్ధులు మాత్రమే మిగిలారు. ఆకలిచావులు కూడా చవిచూశారు. అటువంటి సమయంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా అంబలి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో అంబలి వండడానికి అవసరమైన డబ్బు, ధాన్యం సమకూర్చేందుకు మహిళలను సమాయత్తం చేశారు. బట్టలు సేకరించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పార్టీ చేసిన కృషితో నాటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు కూడా స్వయంగా గుమ్మడం అనే గ్రామాన్ని సందర్శించి ఆకలి చావులను నిర్ధారించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం కూడా పట్టించుకోని సందర్భంలో సీపీఐ(ఎం) కార్యాలయాలే కోవిడ్ రిలీఫ్ కేంద్రాలుగా మారినవేళ, తాను దాచుకున్న డబ్బుల్లోనుంచి ఇరు తెలుగు రాష్ట్రాలకు చెరో రు.25,000/-ల చొప్పున ఆఫీసుకు వచ్చి అందజేశారు. తన శక్తిమేరకు పార్టీకి, ముఖ్యంగా జిల్లాకు ఆర్థికంగా నిధులు సమకూర్చేందుకు చివరికంటా ప్రయత్నించారు.





దేహం కూడా సమాజానికే

బతికున్నప్పుడే కాదు, చనిపోయిన తర్వాత కూడా తన శరీరం అనేక పరిశోధనలకు తోడ్పడాలన్న ఆమె కోరిక మేరకు పార్థివ దేహాన్ని మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అందించారు. ఇది కదా మనకు ప్రేరణ. లక్ష్య సాధన కోసం చెయ్యాల్సిన కృషిని అనుక్షణం గుర్తుచేసే ఆదర్శ జీవితం ఆమెది. కామ్రేడ్ లక్ష్మీదేవమ్మగారికి మరొకసారి జోహార్లు అర్పిస్తూ, ఆమె ఆశయాన్ని కొనసాగిస్తామని మనందరం ప్రతినబూనుదాం.

కౌన్సెలింగ్ సెంటర్ కన్వీనర్‌గా

ఐద్వా రాష్ట్ర కార్యాలయం బాగ్‌లింగంపల్లిలో నిర్మించుకున్న తర్వాత ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్‌కు కన్వీనర్‌గా ఉన్నారు. అనేకమంది బాధిత మహిళలకు అండగా నిలబడ్డారు. ప్రతి శనివారం నడిచే ఈ సెంటర్‌కు రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది మహిళలు న్యాయసలహా కోసం వచ్చేవారు. లక్ష్మీదేవమ్మ ఈ కేసులను అధ్యయనం చేసి వాటినుండి పాఠాలు తీసేవారు. శనివారం వచ్చిందంటే చాలు, మధ్యాహ్నానికి మూడు టేబుల్స్ కలిపి భోజన ఏర్పాట్లు చేసేవాళ్ళం. సందడే సందడి. కౌన్సెలింగ్‌కు వచ్చిన కేసులు, వాటిని క్లించ్ చేసిన విధానం, ఐద్వాగా తీసుకోవాల్సిన స్టాండ్ తదితరాలన్నీ ఇక్కడే చర్చకు వచ్చేవి. అంతటితో ఆగేదా! మర్నాడు నవతెలంగాణ మానవి పేజీలో కేస్ స్టడీకి ఆర్టికల్ రాసేవాళ్ళం.

హాస్పిటల్‌లోనే పుస్తకావిష్కరణ

ఆంటీ మంచి రచయిత. అందరూ చదివి అర్థం చేసుకునే పద్ధతిలో సులువైన సరళితో ఆమె రచనలు ఉండేవి. మా అమ్మమ్మ కథ, పట్నంలో బతుకుదామని, గుర్తుకొస్తున్నాయి, జీవితం-ఉద్యమం అనే పుస్తకాలు ఆమె కలం నుండి వెలువడ్డాయి. ఆరు నెలల కిందట లక్ష్మీదేవమ్మ ఊపిరితిత్తుల వ్యాధితో హైద్రాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌లో చేరింది. పరిస్థితి సీరియస్‌గా ఉంది, అందరినీ పిలుచుకోమని డాక్టర్లు చెప్పారు. చిన్న కొడుకు అర్జున్ మాకు ఫోన్ చేసి 'అమ్మ పరిస్థితి ఇలా ఉంది' అని చెప్పగా నేను హాస్పిటల్‌కు వెళ్ళాను. ఐసీయులోకి వెళ్ళి ఆంటీ బెడ్ ఎక్కడ ఉందో వెతుకుతుంటే ఆమె చేయి ఊపి జ్యోతీ అని పిలిచారు. అటువంటి సమయంలో కూడా 'నాలుగో పుస్తకం ఎప్పుడు రిలీజ్ చేద్దాం' అని అడిగారు. ఒక్కసారిగా స్టన్ అయ్యాను. ఉద్యమంలో ఉన్నవాళ్ళకి ఉఛ్వాస నిఛ్వాసలు కూడా ఆశయంతో మమేకం అవుతాయి కదా అనిపించింది. కొద్దిగా తేరుకుని రూంకి షిప్టు చేయగానే తాను కోరుకున్న కొద్దిమంది సమక్షంలో హాస్పిటల్‌లోనే పుస్తకావిష్కరణ చేశారు కొడుకు, కోడలు అర్జున్ వసంతలు. ఈ పుస్తకం ప్రచురించడంలో తాను కూతురుగా భావించే అప్పటి ఆఫీసు కార్యదర్శి సుధ కృషి చాలా ఉంది. ఆమె ఆశయ సాధనలో అడుగడుగునా వసంత, అర్జున్‌లు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారు.



సామాజిక కట్టుబాట్లకు సవాల్

లక్ష్మీదేవమ్మ తన తల్లి చనిపోయినప్పుడు ఒక్కగానొక్క కూతురయిన తానే తలకొరివి పెడతానని, ఆడపిల్లనైనంత మాత్రాన ఎందుకు తలకొరివి పెట్టకూడదు అని కుటుంబ సభ్యులను ఎదిరించి తల్లికి తలకొరివి పెట్టారు. ఆనాడు మహిళల్లో అదొక పెద్ద చర్చ. మహిళలపై కొనసాగుతున్న సామాజిక కట్టుబాట్లకు అదొక సవాల్‌గా నిలిచింది. వాటిని ఛేదించుకుని నిలబడి ఆచరించడంలో లక్ష్మీదేవమ్మ ఆంటీ మహిళలకు ఓ స్ఫూర్తిగా నిలిచారు. 'జీవితం-ఉద్యమం' అనే పేరుతో రాసిన పుస్తకంలో, 'నాలుగు గోడల మధ్యలోనే ఉంటే నశించిపోయేదాన్ని. వాటిని ఛేదించుకుని బయటి ప్రపంచంలోకి అడుగిడిన నాకు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, మన అవసరం పార్టీ ద్వారా తెలుసుకుని, ఆకలిదప్పులు లేని సమసమాజం కోసం కృషి చెయ్యాలని నిర్ణయించుకున్నాను. ప్రజల ప్రేమను పొందడం, వారిలో ఒకరిగా జీవించడం నాకు దొరికిన అదృష్టం' అని ఆణిముత్యాల్లాంటి మాటలు రాసుకున్నారు.

- టి.జ్యోతి

దౌత్యం వెనుక..!

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చాయి. వాదనలు విన్న హైకోర్టు ఈ నెల 9న ఆ ప్రతిపాదిత ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది.

ఈ ఒప్పందంపై కెన్యా పార్లమెంటులో ప్రశ్నలు లేవనెత్తారు. సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రభుత్వ సలహాదారు ఒకరు వివరణ ఇస్తూ విమానాశ్రయం కోసం అదానీ గ్రూపునకు ఎలాంటి కాంట్రాక్ట్ ఇవ్వలేదని, కానీ కెన్యాలో అధిక ఓల్టేజీ కలిగిన విద్యుత్ లైన్ల నిర్మాణం కోసం 1.3 బిలియన్ డాలర్ల మేర రాయితీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

విద్యుత్ ఒప్పందాన్ని సమీక్షిస్తున్న ఢాకా

ఇదిలావుండగా అదానీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని సమీక్షిస్తున్నామని బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం చెప్పింది. ఈ ఒప్పందం కూడా మోడీ దౌత్యం ఫలితంగానే సాకారమైంది. 2015 జూన్‌లో మోడీ ఢాకాలో తొలిసారి ప్రధాని హోదాలో పర్యటించారు. విద్యుత్ అవసరాలు తీర్చడంలో బంగ్లాదేశ్‌కు సాయపడతామని భరోసా ఇచ్చారు. రెండు నెలల తర్వాత బంగ్లాదేశ్‌తో అవగాహనా ఒప్పందంపై అదానీ సంతకాలు చేశారు. జార్ఖండ్ నుండి విద్యుత్ ఎగుమతికి ఈ ఎంఓయూను ఉద్దేశించారు. రెండు సంవత్సరాల తర్వాత...అంటే 2017 ఏప్రిల్‌లో అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా మన దేశంలో పర్యటించినప్పుడు అమలు ఒప్పందం కుదిరింది. మోడీ ప్రభుత్వ ఒత్తిడి కారణంగానే ఈ ఒప్పందం కుదిరిందని బంగ్లాదేశ్ ప్రతిపక్షాలు అనేక సంవత్సరాలుగా ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు ఢాకాలో అధికార మార్పిడి జరగడంతో ఈ ఒప్పందం రద్దయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని బంగ్లాదేశ్ సమీక్షిస్తున్నట్లు తమకు సమాచారం ఏదీ లేదని అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు చెప్పారు. భాగస్వామ్య స్ఫూర్తి మేరకు బకాయిలు ఉన్నప్పటికీ విద్యుత్‌ను సరఫరా చేస్తామని తెలిపారు. కెన్యాలో చోటుచేసుకున్న పరిణామాలపై ఆ ప్రతినిధి ఏమీ వ్యాఖ్యానించలేదు. విదేశాలలో అదానీ వ్యాపార ప్రయోజనాలకు మోడీ ప్రభుత్వ దౌత్యం దోహదపడుతోందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కూడా ఆయన స్పందించలేదు.

దక్షిణాసియాలో...

2014లో మోడీ ప్రధాని అయ్యేంత వరకూ భారత్ వెలుపల అదానీ గ్రూప్ ప్రాజెక్టులు ఇండోనేషియా, ఆస్ట్రేలియాలో బొగ్గు తవ్వకాలకే పరిమితమయ్యాయి. ఇప్పుడు ఆ గ్రూప్ ఇంతింతై వటుడింతై అన్న విధంగా ఆసియా, ఆఫ్రికా అంతటా మౌలిక సదుపాయాల రంగాలకు విస్తరించింది.

దక్షిణాసియాలో అదానీ ప్రాజెక్టుల విషయానికి వస్తే వివాదాలు చుట్టుముడుతున్నాయి. అవి ఒక్క బంగ్లాదేశ్‌కే పరిమితం కాలేదు. శ్రీలంక విద్యుత్ బోర్డు అధికారి ఒకరు పార్లమెంటరీ కమిటీ ముందు వాంగ్మూలం ఇస్తూ పెద్ద బాంబే పేల్చారు. అదానీ గ్రూపునకు పవన విద్యుత్ ప్రాజెక్టును అప్పగించాల్సిందిగా మోడీ తనపై ఒత్తిడి తెచ్చినట్లు 2021 నవంబరులో దేశాధ్యక్షుడు గొటబాయ రాజపక్స తనకు చెప్పారని ఆ అధికారి పార్లమెంటరీ కమిటీ ఎదుట వివరించారు.

గ్లాస్గోలో వాతావరణ మార్పులపై జరిగిన సదస్సు సందర్భంగా మోడీతో రాజపక్స భేటీ అయిన కొద్ది రోజులకే ఇది జరిగింది. అధికారి వాంగ్మూలం శ్రీలంకలో దుమారం రేపడంతో ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడంతో పాటు ఉద్యోగానికి రాజీనామా చేశారు. అంతకుముం దు 2020 ఫిబ్రవరిలో ప్రధాని మహేంద్ర రాజపక్స ఢిల్లీలో మోడీతో సమావేశమై 'ఆర్థిక ప్రాధాన్యత' కలిగిన అంశాలపై చర్చించారు. ఇది జరిగిన కొన్ని నెలల తర్వాత...భారత్, శ్రీలంక, జపాన్ మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా కొలంబో పోర్టులో ఈస్ట్ కంటైనర్ టెర్మినల్ నిర్వహణను అదానీ గ్రూపునకు అప్పగించబోతున్నట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. కార్మిక సంఘాలు, బౌద్ధ మత పెద్దల నుండి నిరసనలు వ్యక్తమవడంతో ఒప్పందం నుండి శ్రీలంక వైదొలిగింది. అయినప్పటికీ పోర్టు వద్ద మరో టెర్మినల్ నిర్వహణకు అదానీ గ్రూప్ హక్కులు సంపాదించింది.

ఇది అదానీ ఫారిన్ పాలసీ

అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీకి ప్రధాని మోడీతో ఉన్న సాన్నిహిత్యం అందరికీ తెలిసిందే. వీరిద్దరూ గుజరాత్‌కు చెందిన వారే. 2014లో మోడీ ప్రధాని అయినప్పటి నుండి అదానీ గ్రూప్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని బహుముఖం చేస్తూ విస్తరిస్తోంది. దేశ,విదేశాల్లో విమానాశ్రయాలు, ఓడరేవులు, బొగ్గు గనులు, విద్యుత్ స్టేషన్లు, గ్యాస్ స్టేషన్లను నిర్వహిస్తున్న అతి పెద్ద ప్రయివేటు సంస్థగా ఆవిర్భవించింది. కాంగ్రెస్ పార్టీ క్రోనీ క్యాపిటల్ ఆరోపణలు చేయడానికి ఇది కారణమైంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడుతూ 'ఇది భారతీయ విదేశాంగ విధానం కాదు. అదానీ విదేశాంగ విధానం' అని ఎద్దేవా చేశారు. ఒకే ఒక ప్రయివేటు వ్యక్తికి భారత ప్రభుత్వం ఇంతగా సహాయ సహకారాలు అందించడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వివాదాల సుడిగుండంలో...

మోడీ ప్రభుత్వ వత్తాసుతో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్న అదానీ గ్రూప్‌ను వివాదాలు చుట్టుముడుతున్నాయి. అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ అదానీపై పలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

ఇటీవలే అదానీ గ్రూప్ తరఫున మనీ లాండరింగ్‌కు పాల్పడిన తైవాన్ వాసికి చెందిన 311 మిలియన్ డాలర్లను స్విస్ అధికారులు ఫ్రీజ్ చేశారు. అదానీతో విమానాశ్రయ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని కెన్యా ప్రతిపక్షాలు అక్కడి ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మోడీకి గౌతమ్ అదానీ స్నేహితుడైనందున కెన్యాలో నిరసనలు భారత్‌పై, భారత ప్రభుత్వంపై ఆగ్రహానికి దారితీయవచ్చునని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్ల విభాగం అధిపతి జైరాం రమేష్ హెచ్చరించారు.

టాంజానియా టూ వియత్నాం

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత కారే దీవిలో మెగా కంటైనర్ పోర్ట్ ప్రాజెక్ట్ అభివృద్ధిపై మలేసియా మౌలిక సదుపాయాల భాగస్వామ్యంతో అదానీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకుంది. 2018 జూన్‌లో మోడీ సింగపూర్‌లో పర్యటించి ప్రధానితో సమావేశమయ్యారు. ఆ నెల చివరలోనే సింగపూర్ ప్రభుత్వానికి చెందిన టెమాసెక్ సంస్థ అదానీ పోర్ట్స్‌లో వెయ్యి కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది. 2023 అక్టోబరులో టాంజానియా అధ్యక్షుడు సమీహా సులూహూకు ఢిల్లీలో మోడీ ఆతిథ్యం ఇచ్చారు. ఎనిమిది నెలల తర్వాత... ఈ ఏడాది మేలో దారెస్ సలామ్ పోర్టులో కంటైనర్ టెర్మినల్ నిర్వహణకు అదానీ గ్రూప్ 30 సంవత్సరాల రాయితీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అంతేకాదు...టెర్మినల్ సేవలు అందించేందుకు అబుధాబీకి చెందిన ఏడీ పోర్ట్స్ గ్రూపుతో ఉమ్మడి భాగస్వామ్యంలో ప్రవేశించింది.

ఇటీవలే...అంటే జూలై-ఆగస్టులో వియత్నాం ప్రధాని మన దేశానికి వచ్చారు. మోడీని, గౌతమ్ అదానీని కలిశారు. వియత్నాంలోని రెండు విమానాశ్రయాలలో పెట్టుబడులు పెట్టే విషయాన్ని అదానీ గ్రూప్ పరిశీలిస్తోందని ప్రకటించారు. 2017లో మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించిన తర్వాత ఆ దేశంతో అదానీ గ్రూప్ వ్యాపార సంబంధాలను బలోపేతం చేసుకుంది. 2017లోనే ఇజ్రాయిల్ సంస్థ ఎల్బిట్ సిస్టమ్స్‌తో ఉమ్మడి భాగస్వామ్యం నెలకొల్పుకుంది. గగనతల సైనిక డ్రోన్ల తయారీ కోసం తెలంగాణలో ఓ కేంద్రాన్ని ప్రారంభించింది. 2022లో ఇజ్రాయిల్‌లోని హైఫా విమానాశ్రయాన్ని అదానీ గ్రూప్ చేజిక్కించుకుంది.

టెల్కోలకు షాక్

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని టెల్కోలకు సుప్రీంకోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. సర్దుబాటు చేసిన స్థూల రెవెన్యూ (ఏజీఆర్) బకాయిల గణనలో తప్పులను సరిదిద్దాలంటూ వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ సహా పలు కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌లను న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై టెల్కోలు గతేడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై ఓపెన్ కోర్టులో నిర్ణయం ప్రకటించాలని కోరాయి. క్యూరేటివ్ పిటిషన్ అనేది సుప్రీంకోర్టులో చివరి ప్రయత్నం.. ఆ తర్వాత కోర్టును ఆశ్రయించడానికి చట్టపరమైన మార్గం ఉండదు. సాధారణంగా ఇలాంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్‌లో పరిశీలించి.. విచారణకు అర్హత ఉందో.. లేదో నిర్ణయిస్తారు. ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. క్యూరేటివ్ పిటిషన్‌లను ఓపెన్ కోర్టులో లిస్ట్ చేయాలన్న పిటిషన్లను ధర్మాసనం తాజాగా కొట్టివేసింది. ఏజీఆర్ బకాయిలను నిర్ణయించడంలో అనేక లోపాలున్నాయని.. మొత్తం రూ.లక్ష కోట్లకుపైగా ఉన్నాయంటూ టెలికాం కంపెనీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను ఇంతకు ముందు జూలై 2021లో కోర్టు తిరస్కరించింది. తాజా తిరస్కరణతో వొడాఫోన్ ఐడియా షేర్లు 10శాతం పతనమయ్యాయి.

పోలీసులకు చిక్కిన జానీ మాస్టర్

నవతెలంగాణ-గండిపేట్

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. గోవాలోని ఓ గెస్ట్ హౌస్‌లో సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు గురువారం ఆయనను అరెస్టు చేశారు. నాలుగు బృందాలుగా ఏర్పడి జానీ మాస్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. జానీ మాస్టర్ తనపై లైంగికదాడికి పాల్పడ్డారని అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఐదు రోజులుగా జానీ మాస్టర్ పరారీలో ఉన్నారు. ఆయన ఉత్తరాది రాష్ట్రాలకు పారిపోయారని, నగరంలో ఉన్న తన స్నేహితుల ఇండ్లలో తలదాచుకున్నట్టు ప్రచారం జరిగింది. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, బెంగుళూరుతోపాటు పలు ప్రాంతాల్లో గాలించారు. అనంతరం గోవాలో ఉన్నట్టు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లారు. అక్కడ హోటల్ రూమ్‌లో ఉన్న జానీ మాస్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి గోవా కోర్టులో హాజరు పరిచారు. అక్కడి నుంచి నార్సింగి పీఎస్‌కు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం జానీ మాస్టర్‌ను అత్తాపూర్ కోర్టులో హాజరుపరచనున్నట్టు సమాచారం. అయితే జానీ మాస్టర్ గోవాలో అరెస్టు అయ్యారనే విషయం తెలుసుకున్న అతని భార్య నార్సింగి పోలీసుస్టేషన్‌కు వచ్చారు. అక్కడ పోలీసు అధికారులను కలిశారు. అనంతరం మీడియా ఆమెను పలకరించేందుకు ప్రయత్నించగా మాట్లాడేందుకు నిరాకరించారు. మీడియా నుంచి తప్పించుకుని కారులో వెళ్లిపోయారు.

అక్టోబర్ 2 నుంచి బడులకు దసరా సెలవులు

(మొదటిపేజీ తరువాయి)

క్యాలెండర్‌లోనే ప్రకటించింది. వచ్చేనెల 14వ తేదీ వరకు దసరా సెలవులుంటాయి. అదేనెల 15న పాఠశాలల్లో తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి. వచ్చేనెల ఆరు నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు దసరా సెలవులుంటాయి.

నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులే

నవతెలంగాణ-ముషీరాబాద్

నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా గురువారం హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న మగ్దూమ్ మొహియుద్దీన్ విగ్రహం నుంచి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా.. భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులేనని వివరించారు. తెలంగాణ ప్రాంతంలో వేల ఎకరాల భూములను పంచింది, నిజాం పాలన నుంచి విముక్తి కల్పించి.. ప్రజాస్వామ్యాన్ని ప్రతిష్ఠించింది కమ్యూనిస్టులు సాగించిన పోరాటమేనని గుర్తు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు కమ్యూనిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. అయితే, స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం వ్యతిరేక సాయుధ రైతాంగ పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేని ఆర్ఎస్ఎస్, బీజేపీ ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం మతవిద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను వంచించడమే కాకుండా ఉద్యమాలను అణచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోన్న నాయకులను తరిమి కొట్టడానికి ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, పోరాటంలో తోడుగా ఉంటారని తెలిపారు. ఈ ర్యాలీలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు, నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఎం.వెంకటేష్, ఎం.మహేందర్, ఎం.దశరథ్, కె.రాజన్న తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం "స్కిల్ యూనివర్సిటీ"

(మొదటిపేజీ తరువాయి)

పేర్లను వీటికి పెట్టుకోవచ్చని పేర్కొన్నారు. అనుకున్నదే తడవుగా వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామనీ, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు చైర్మెన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదనీ, రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, వ్యాపార వాణిజ్యవేత్తలు తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు అందుబాటులో ఉండవనీ, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే ఉపాధికి ఢోకా ఉండదని ఈ సందర్భంగా సీఎం యువతకు సూచించారు. ఇక నుంచి తమ ప్రభుత్వం 200 ఎకరాల్లో నెలకొల్పుతున్న స్పోర్ట్స్ యూనివర్సిటీపై దృష్టి సారిస్తుందని చెప్పారు. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్‌మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని అన్నారు.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. ఇందులో భాగంగా కొత్తగా ఫ్యూచర్ సిటీని నెలకొల్పుతున్నామనీ, ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని చెప్పారు. చైర్మెన్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదనీ, మంచి విజన్ ఉన్న సమర్థ నాయకుడంటూ కొనియాడారు. అందుకే చైర్మెన్‌గా ఉండాలని కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందని అన్నారు. ప్రభుత్వాలు సబ్సిడీలు, ఆకర్షణీయ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాయనీ, కానీ యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలనే ఆలోచన తీరులోనే దార్శనికత ఉందని ప్రశంసించారు. రాష్ట్రంలో అతి పెద్ద యూఎస్ కాన్సులేట్ ఉందనీ, ఎక్కువ మంది ఇక్కడి నుంచే అమెరికాకు వెళ్తున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కో చైర్మెన్ శ్రీని రాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీష్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల నుంచే కోర్సులు ప్రారంభం

స్కిల్ యూనివర్సిటీలో ఈ ఏడాది నుంచే కోర్సులు ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. దసరా పండుగ తర్వాత అక్టోబర్‌లో ప్రారంభించనున్నట్టు వెల్లడించింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఈఎస్సీఐ)లో తాత్కాలికంగా కాలేజీని ఏర్పాటు చేయనున్నారు. ముందుగా హెల్త్ కేర్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. వీటి నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, అల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మంది ఇందులో శిక్షణ పొందనున్నారు.



అశ్విన్, జడేజా ఆదుకున్నారు. లోకల్ బాయ్స్ చెపాక్‌లో విజిల్‌పోడు ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. స్పిన్ ద్వయం బంతితో భారత్‌ను గట్టెక్కించటం కొత్త కాదు. కానీ చెపాక్‌లో ఈ జోడీ సారి బ్యాట్‌తో మెప్పించారు. 144/6తో జట్టు కష్టాల్లో ఉండగా అద్భుత భాగస్వామ్యం నిర్మించారు. లోకల్ బాయ్స్ అశ్విన్ (102 బ్యాటింగ్), జడేజా (86 బ్యాటింగ్) 195 పరుగుల భారీ భాగస్వామ్యంతో కదం తొక్కారు. అశ్విన్ అజేయ సెంచరీ, జడేజా అజేయ అర్థ శతకంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో మంచి స్కోరు దిశగా సాగుతోంది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (56) అర్థ శతకంతో రాణించగా.. తొలి రోజు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 339/6 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహ్మద్ (4/58) నాలుగు వికెట్ల ప్రదర్శనతో మెప్పించాడు.

అశ్విన్, జడేజా విజిల్‌పోడు



- అశ్విన్ శతకం, జడేజా అర్థ సెంచరీ
- హసన్ మహ్మాద్ నాలుగు వికెట్ల జోరు

భారత్ తొలి ఇన్నింగ్స్ 339/6

నవతెలంగాణ-చెన్నై

రవిచంద్రన్ అశ్విన్ (102 బ్యాటింగ్, 112 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో కదం తొక్కాడు. రవీంద్ర జడేజా (86 బ్యాటింగ్, 117 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీతో గర్జించాడు. భారత స్పిన్ ద్వయం.. అచ్చొచ్చిన చెపాక్ పిచ్‌పై చెలరేగారు. బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహ్మద్ (4/58) ధాటికి భారత టాప్ ఆర్డర్ విలవిల్లాడింది. రోహిత్ శర్మ (6), శుభ్‌మన్ గిల్ (0), విరాట్ కోహ్లి (6), కెఎల్ రాహుల్ (16) విఫలమవటంతో భారత్ 144/6తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో జతకట్టిన అశ్విన్, జడేజా ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగులు జోడించారు. భారత్‌ను కష్టాల నుంచి గట్టెక్కించటంతో పాటు తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు దిశగా నడిపిస్తున్నారు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (56, 118 బంతుల్లో 9 ఫోర్లు), రిషబ్ పంత్ (39, 52 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 339/6 పరుగులు చేసింది. అశ్విన్, జడేజా అజేయంగా క్రీజులో నిలిచారు.

హసన్ మెరుపుల్

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహ్మద్ కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఎర్రమట్టి పిచ్‌పై ఉదయం తొలి స్పెల్‌లో బంతి అందుకున్న హసన్.. పిచ్ నుంచి లభించిన సీమ్‌తో బ్యాటర్లను ఇరకాటంలో పడేశాడు. రోహిత్ శర్మ (6), శుభ్‌మన్ గిల్ (0), విరాట్ కోహ్లి (3)లను పది ఓవర్లలోనే పెవిలియన్‌కు సాగనంపాడు. 34 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన భారత్ ఒత్తిడిలో పడింది. స్వదేశీ టెస్టులో భారత్ ఎన్నడూ ఇటువంటి పరిస్థితులను చవిచూడలేదు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (56), వికెట్ కీపర్ రిషబ్ పంత్ (39) నాల్గో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నిర్మించారు. తొలి సెషన్లో వికెట్ల పతనాన్ని నిలువరించిన ఈ జోడీ 62 పరుగులు జోడించింది. తొలి సెషన్‌ను 88/3తో ముగించిన భారత్‌కు లంచ్ విరామం తర్వాత మళ్లీ తలనొప్పి తప్పలేదు. యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్‌లకు తోడు కెఎల్ రాహుల్ (16) సైతం వికెట్ కోల్పోయాడు. దీంతో 42.2 ఓవర్లలోనే భారత్ 6 వికెట్లు చేజార్చుకుంది.

అశ్విన్, జడేజా షో

తొలి రోజు ఆటలో సగం ఓవర్లు అయినా పూర్తి కాలేదు. అప్పుడే ఆరు వికెట్లు కుప్పకూలాయి. బంగ్లాదేశ్ చేతుల్లోకి చెపాక్ టెస్టు వెళ్లినట్టే అనిపించింది. ఇక్కడే స్పిన్ ఆల్‌రౌండర్లు, సీనియర్ ఆటగాళ్లు రవిచంద్రన్ అశ్విన్ (102 నాటౌట్), రవీంద్ర జడేజా (86 నాటౌట్) ఆట గతిని మార్చివేశారు. లోకల్ అభిమానుల ఈలలు, కేరింతల నడుమ క్రీజులోకి వచ్చిన అశ్విన్ తొలి బంతికి సింగిల్ తీశాడు. నహిద్ రానా సంధించిన రాకెట్ తరహా బంతిని బౌండరీకి తరలించి ఔరా అనిపించాడు. ఓ వైపు ఆరు వికెట్లు కోల్పోయి భారత్ కష్టాల్లో కూరుకుంటే.. అశ్విన్ బ్యాటింగ్ స్టయిల్ అందుకు భిన్నంగా సాగింది. బంగ్లాదేశ్ బౌలర్లు సంధించిన చెత్త బంతులను అలవోకగా బౌండరీకి తరలించాడు. బ్యాక్‌ఫుట్ పంచ్‌లతో మెప్పించిన అశ్విన్.. పాయింట్, కవర్స్ మీదుగా బౌండరీలు బాదాడు. బౌలర్ తలమీదుగా బౌండరీలు రాబట్టిన అశ్విన్ ఆ తర్వాత లెగ్ సైడ్ సైతం బౌండరీలను రాబట్టాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 58 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన అశ్విన్.. ఎక్కడా జోరు తగ్గలేదు. పది ఫోర్లు, రెండు సిక్సర్లతో 108 బంతుల్లో కెరీర్ ఆరో సెంచరీ పూర్తి చేశాడు. చెపాక్‌లో అశ్విన్‌కు ఇది వరుసగా రెండో శతకం కావటం విశేషం. రవీంద్ర జడేజా పరుగుల వేటలో అశ్విన్‌కు జత కలిశాడు. పది ఫోర్లు, రెండు సిక్సర్లతో 86 పరుగులతో అజేయంగా నిలిచాడు. 73 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసిన జడేజా.. అశ్విన్‌తో కలిసి ఏడో వికెట్‌కు అజేయంగా 195 పరుగులు చేశాడు.



స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (బి) ఇస్లామ్ (బి) నహిద్ రానా 56, రోహిత్ శర్మ (సి) నజ్ముల్ శాంటో (బి) హసన్ మహ్మద్ 6, శుభ్‌మన్ గిల్ (సి) లిటన్ దాస్ (బి) హసన్ మహ్మద్ 0, విరాట్ కోహ్లి (సి) లిటన్ దాస్ (బి) హసన్ మహ్మద్ 6, రిషబ్ పంత్ (సి) లిటన్ దాస్ (బి) హసన్ మహ్మద్ 39, కెఎల్ రాహుల్ (సి) జాకిర్ హసన్ (బి) మెహిది హసన్ మిరాజ్ 16, రవీంద్ర జడేజా బ్యాటింగ్ 86, రవిచంద్రన్ అశ్విన్ బ్యాటింగ్ 102, ఎక్స్‌ట్రాలు : 28, మొత్తం : (80 ఓవర్లలో 6 వికెట్లకు) 339.

వికెట్ల పతనం : 1-14, 2-28, 3-34, 4-96, 5-144, 6-144.

బౌలింగ్ : టస్కిన్ అహ్మద్ 15-1-47-0, హసన్ మహ్మద్ 18-4-58-4, నహిద్ రానా 17-2-80-1, మెహిది హసన్ మిరాజ్ 21-2-77-1, షకిబ్ అల్ హసన్ 8-0-50-0, మోమినుల్ హక్ 1-0-4-0.

మలుపు తిప్పిన సెషన్

తొలి రెండు సెషన్లలో బంగ్లాదేశ్ స్పష్టమైన పైచేయి సాధించింది. పేసర్లు నిప్పులు చెరగటంతో ఆరు వికెట్లు పడగొట్టింది. ఉదయం సెషన్లో 88 పరుగులు చేసిన భారత్ 3 వికెట్లు కోల్పోయింది. మధ్యాహ్నం సెషన్లోనూ 88 పరుగులే చేసి మరో 3 వికెట్లు చేజార్చుకుంది. మూడో సెషన్లో ఆలౌట్ లాంఛనమే అనుకోగా.. ఆఖరు సెషన్లోనే ఆట మలుపు తిరిగింది. చివరి సెషన్లో 163 పరుగులు పిండుకున్న భారత్.. ప్రత్యర్థికి వికెట్ ఇవ్వలేదు. ఆఖరు సెషన్లో భారత్ రన్‌రేట్ సైతం ఎప్పుడూ 5కు తగ్గలేదు. బంతి కాస్త మెత్తబడగానే స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని అశ్విన్, జడేజా బ్యాట్ ఝులిపించారు.

టాప్ లేచింది

భారత బ్యాటర్లను అంచనాలను ఏమాత్రం అందుకోలేదు. గత కొన్నాండ్లుగా స్వదేశంలో బ్యాటర్ల ప్రదర్శన ఆందోళన కలిగిస్తోన్నా.. బంగ్లాదేశ్‌పై భారీ స్కోర్లు చేస్తారనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఉదయం సెషన్లో సీమ్‌ను దాసోహం అయిన టాప్ ఆర్డర్ జట్టును కష్టాల్లో పడేశారు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి నిరాశపరిచారు. పిచ్ నుంచి లభించిన సీమ్‌ను సద్వినియోగం చేసుకున్న హసన్ మహ్మద్ కీలక వికెట్లు పడగొట్టాడు.

చెపాక్ పేస్‌కు జై

చెపాక్ సంప్రదాయ స్పిన్ సర్గధామం. బంగ్లాదేశ్, భారత్ తొలి టెస్టుకు ఊహించినట్టుగానే ఎర్ర మట్టితో చేసిన పిచ్‌ను సిద్ధం చేశారు. దీంతో పిచ్ పేసర్లకు బాగా అనుకూలించింది. భారత్‌లో టాస్ నెగ్గి తొలుత బౌలింగ్ ఎంచుకోవటం గత ఏడేండ్లలో ఇదే ప్రథమం. తొలి టెస్టుకు ఇరు జట్లు ముగ్గురు పేసర్లను తుది జట్టులోకి తీసుకోవటం విశేషం.

క్వార్టర్స్‌లో మాళవిక



- చైనా ఓపెన్ సూపర్ సిరీస్ 2024

చెంగ్డూ (చైనా) : భారత యువ షట్లర్ మాళవిక బాన్సోద్ సంచలన జోరు కొనసాగుతుంది. ఒలింపిక్ మెడలిస్ట్‌ను మట్టికరిపించిన ఉత్సాహంలో.. తనకంటే మెరుగైన ర్యాంకర్ క్రిస్టీ గిల్మోర్ (స్కాట్లాండ్)ను సైతం చిత్తు చేసింది. చైనా ఓపెన్ సూపర్ సిరీస్ 1000 టోర్నమెంట్ మహిళల సింగిల్స్‌లో క్వార్టర్‌ఫైనల్‌కు చేరుకుంది. 65 నిమిషాలు పాటు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో 21-17, 19-21, 21-16తో మాళవిక విజయం సాధించింది. నేడు క్వార్టర్స్‌లో నాల్గో సీడ్, జపాన్ షట్లర్ అకానె యమగూచితో మాళవిక తలపడనుంది.



కలిసికట్టుగా సీఎం కప్ నిర్వహణ

క్రీడా సంఘాలతో శాట్ చైర్మెన్ శివసేనా రెడ్డి భేటీ

నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్), తెలంగాణ క్రీడా సంఘాలు సమిష్టిగా పని చేస్తూ 2024 సీఎం కప్‌ను విజయవంతంగా నిర్వహించాలని శాట్ చైర్మన్ కే.శివసేనా రెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలోని తన కార్యాలయంలో గురువారం క్రీడా సంఘాల ప్రతినిధులతో శివసేనారెడ్డి, శాట్ ఎండీ సోనీ బాలాదేవి సమావేశం అయ్యారు. 'గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, క్షేత్రస్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయటం సీఎం కప్ ముఖ్య లక్ష్యం. సీఎం కప్‌ను ఈసారి నాలుగు అంచెల్లో నిర్వహిస్తున్నాం. గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు ఉంటాయి. సీఎం కప్ పోటీలకు క్రీడా సంఘాల నుంచి సాంకేతికత, నిర్వహణ సహకారం అవసరం. పారా క్రీడలను సైతం సీఎం కప్ పోటీల్లో చేర్చాలని అనుకుంటున్నాం. శాట్ యంత్రాంగంతో క్రీడా సంఘాలు కలిసి పని చేస్తే సీఎం కప్‌ను విజయవంతం చేయవచ్చు' అని శివసేనా రెడ్డి తెలిపారు.

ఆటగాళ్ల వేలం యుఏఈలో..!



ముంబయి : ఐపీఎల్ 2025 ఆటగాళ్ల వేలం యుఏఈలో జరుగనుంది. నిరుడు ఆటగాళ్ల వేలాన్ని దుబాయ్‌లో నిర్వహించిన బీసీసీఐ.. ఈ ఏడాది మెగా వేలానికి గట్టి ఏర్పాట్లు చేస్తోంది. దుబాయ్‌తో పాటు మస్కట్, దోహ, అబుదాబి నగరాలను సైతం వేలం వేదికలకు పరిశీలిస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఆటగాళ్ల వేలం నవంబర్ లేదా డిసెంబర్ రెండో వారంలో నిర్వహించే అవకాశం ఉంది.

మరో బ్లాక్‌బస్టర్‌కి రెడీ..


నాని

'దసరా' సినిమాతో 100 కోట్లకు పైగా వసూళ్ళతో ఘన విజయం సాధించిన తరువాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరో ప్రాజెక్ట్ చేయబోతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ కొత్త చిత్రానికి సంబంధించి మేకర్స్ రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో అందరిలో క్యూరియాసిటీని రైజ్ చేసింది. ఓ అద్భుతమైన ప్రాజెక్ట్ తన నుంచి రాబోతోందనే కమిట్‌మెంట్‌ను దర్శకుడు శ్రీకాంత్ ఓదెల చూపించారని ఈ వీడియో చెప్పకనే చెప్పింది. 'మార్చి 7, 2023 - నా ఫస్ట్ సినిమా 'దసరా'కి నేను చెప్పిన చివరి 'కట్, షాట్ ఓకే'. సెప్టెంబర్ 18, 2024 - నానిఓదెల 2 అనౌన్స్‌మెంట్ వీడియో కోసం మళ్ళీ 'యాక్షన్' చెప్పాను. ఈ క్రమంలో 48,470,400 సెకన్లు గడిచాయి! ప్రతి సెకను నా నెక్స్ట్ సినిమా కోసం సిన్సియర్‌గా ఉన్నాను. 'దసరా' ప్రభావాన్ని 100 రెట్లు క్రియేట్ చేస్తానని ప్రామిస్ చేస్తున్నాను' అని శ్రీకాంత్ ఓదెల అన్నారు. నాని తన రెస్పాన్స్‌తో అభిమానులని అలరించారు 'ఇతని మ్యాడ్ నెస్ నా జీవితంలోకి తిరిగి వచ్చింది' అని అన్నారు.

హిట్లర్ కోసం పోలీసుల వేట


గౌతమ్ వాసుదేవ్ మీనన్, విజయ్ ఆంటోనీ, రియా సుమన్

పలు వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న హీరో విజయ్ ఆంటోనీ తన కొత్త సినిమా 'హిట్లర్'తో మరోసారి ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు.

గతంలో విజయ్ ఆంటోనీతో 'విజయ్ రాఘవన్' చిత్రాన్ని నిర్మించిన చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను నిర్మించింది. డీటీ రాజా, డీఆర్ సంజయ్ కుమార్ నిర్మాతలు.

యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ధన ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 27న హిందీతో పాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో పాన్ ఇండియా సినిమాగా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో గురువారం ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

ఈ ప్రపంచంలో నిజమైన పవర్ అనేది డబ్బు, అధికారం కాదు ఒక మనిషిని నమ్మి అతని వెనకున్న జనమే అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది.

హీరో విజయ్ ఆంటోనీ డిఫరెంట్ గెటప్స్‌లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ముగ్గురిని కాల్చి చంపేస్తాడు. ఈ తెలివైన క్రిమినల్ కోసం పోలీసులు వేట సాగిస్తుంటారు. యాక్షన్ సీక్వెన్సులతో పాటు తన ప్రేయసితో హీరోకి ఉన్న రొమాంటిక్ లవ్ స్టోరీని ట్రైలర్‌లో రివీల్ చేశారు. దశాబ్దాలుగా రాజకీయ క్రీడలో ఆరితేరిన ఓ స్వార్థపూరిత నాయకుడి పాత్రలో చరణ్ రాజ్ కనిపిస్తారు. పొలిటికల్ డ్రామా, యాక్షన్, లవ్ అండ్ రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో ఈ ట్రైలర్ ఇంప్రెస్ చేస్తోంది. విజయ్ ఆంటోనీ పర్‌ఫార్మెన్స్, రిచ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, కెమెరా వర్క్ ట్రైలర్‌కు హైలెట్స్‌గా నిలుస్తున్నాయి. విజయ్ ఆంటోనీ కెరీర్‌లో ఈ సినిమా మరో వైవిధ్యమైన చిత్రంగా నిలుస్తుందని, ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందనే ఆశాభావాన్ని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు.

విజయ్ ఆంటోనీ, రియా సుమన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ నటించిన ఈ చిత్రానికి కెమెరా - నవీన్ కుమార్.ఐ, సంగీతం- వివేక్, మెర్విన్, ఆర్ట్ - సి.ఉదయ్ కుమార్, ఎడిటింగ్ - సంగతమిజాన్.ఇ, కొరియోగ్రఫీ - బృందా, లీలావతి, స్టంట్స్ - జి.మురళి, ప్రొడ్యూసర్స్ - డీటీ రాజా, డీఆర్ సంజయ్ కుమార్, రచన, దర్శకత్వం - ధన.

నవచిత్రం

నవంబర్ 14న కంగువ రిలీజ్


సూర్య, బాబీ డియోల్

హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'కంగువ'. ఈ సినిమా నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. అక్టోబర్ 10వ తేదీన రావాల్సిన ఈ సినిమా మరిన్ని హంగులతో ముస్తాబై నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

ఈ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన వీడియో అందర్నీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు.

దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

నువ్వే ఇష్టం నాన్న..



షాయాజీ షిండే, సుధీర్‌బాబు

సుధీర్ బాబు నటిస్తున్న నయా సినిమా 'మా నాన్న సూపర్ హీరో'. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సీఏఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి.సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ 'నాన్న..' అంటూ సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు.

ప్రతి కొడుకు తన తండ్రికి హార్ట్‌ఫుల్‌గా రాసే ప్రేమ లేఖ లాంటి అనుభవాన్ని ఇచ్చే ఈ సాంగ్‌లో కొడుకు తన తండ్రి పట్ల ఉన్న ప్రేమ, అభిమానాన్ని అందంగా ప్రజెంట్ చేశారు. తన తండ్రి తనను పూర్తిగా నెగ్లెట్ చేసినప్పటికీ, అతనితో సమయం గడపడానికి కొడుకు ఆనందపడతాడు. జై కృష్ణ అద్భుతమైన నెంబర్‌ని స్కోర్ చేశారు. లక్ష్మీ ప్రియాంక లిరిక్స్ భావోద్వేగాలను ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేస్తోంది. నజీరుద్దీన్ వోకల్స్ డెప్త్‌ని యాడ్ చేశాయి. రాజు సుందరం కొరియోగ్రఫీ ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంది. సుధీర్ బాబు కూల్‌గా కనిపించారు. షాయాజీ షిండే యారగెంట్ ఫాదర్‌గా తన నేచర్ చూపించారు.

ఈ సాంగ్ విజువల్స్ హత్తుకునేలా ఉన్నాయి. ఈ సాంగ్ తండ్రీ కొడుకుల బాండింగ్‌కి మెమరబుల్ ట్రిబ్యూట్‌లా ఉంది అని చిత్ర యూనిట్ తెలిపింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయిచంద్, రాజు సుందరం, శశాంక్, ఆమని కీలక పాత్రలు పోషిస్తున్నారు. అక్టోబర్ 11న ఈ సినిమా విడుదల కానుంది.

తొలి పాన్ ఇండియా సినిమా


శర్వానంద్

యువ కథానాయకుడు శర్వానంద్ తన 38వ సినిమాని దర్శకుడు సంపత్ నందితో చేయబోతున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై నిర్మాత కెకె రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

ఇది1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులో రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామా.

గ్రిప్పింగ్ యాక్షన్, ఎమోషనల్ చార్జ్ సీక్వెన్స్‌లతో ఇంటెన్స్ నెరేటివ్‌గా ఉంటుంది. ఇంతకు ముందెన్నడూ చూడని ఎలిమెంట్స్‌తో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ మూవీగా ఈ సినిమా ఉండనుంది. సబ్జెక్ట్ యూనివర్సల్ అప్పీల్ ఉండటంతో దీన్ని పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నాం. శర్వా, సంపత్ నంది ఇద్దరికీ ఇది తొలి పాన్ ఇండియా మూవీ. సినిమా కోసం పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ని రెడీ చేసిన దర్శకుడు శర్వాను గతంలో చూడని క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. 60ల నాటి క్యారెక్టర్‌ని పోషించేందుకు శర్వా కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది అని మేకర్స్ తెలిపారు.

భారీ యాక్షన్ థ్రిల్లర్ మార్టిన్


ధృవ సర్జా

ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్'. ఎ.పి.అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మించారు.

రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇది వరకెన్నడూ చూడని యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా 'మార్టిన్' నిలిచేలా ఉందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. నటుడు, దర్శకుడు అర్జున్ ఈ చిత్రానికి కథ అందించటం విశేషం. మణిశర్మ పాటలకు సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను సమకూర్చారు. అక్టోబర్ 11న ఈ చిత్రం మైత్రీ మూవీస్ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ద్వారా నైజాంలో, ఏపీ, సీడెడ్‌లో ఎంఎస్ ఫిల్మ్స్ ద్వారా రిలీజ్ కానుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

2030 నాటికి భారత్ మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ

- ఎస్అండ్‌పి గ్లోబల్ అంచనా

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఎస్అండ్‌పి గ్లోబల్ అంచనా వేసింది. వచ్చే 2030 నాటికి పట్టణ గృహ ఆదాయాల బలంతో జపాన్‌ను అధిగమించగలదని పేర్కొంది. ప్రస్తుతం భారత్ ఐదో స్థానంలో ఉంది. చైనా తర్వాత భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుందని ఎస్అండ్‌పి పేర్కొంది. 2022లో 3.5 లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ.. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్లకు చేరొచ్చని అంచనా వేసింది. ఈ వేగవంతమైన ఆర్థిక విస్తరణ వచ్చే ఆరేళ్లలో జపాన్‌ను అధిగమించేలా చేయవచ్చని పేర్కొంది.

సువెన్ ఫార్మా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వివేక్ శర్మ



హైదరాబాద్ : సువెన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ నూతన ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వివేక్ వర్మ నియమితులయ్యారు. సెప్టెంబర్ 20 నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుందని ఆ కంపెనీ తెలిపింది. కాగా సువెన్ అడ్వైజరీ కౌన్సిల్ వైస్ ఛైర్మన్‌గా వైదీష్ అన్నస్వామి వ్యవహరించనున్నారని పేర్కొంది.

హైదరాబాద్‌కు అల్ట్రావయోలెట్ విస్తరణ

- ఎఫ్77 మాచ్2 ఇ-బైక్ విడుదల



హైదరాబాద్ : సూపర్ ఇవి బైక్ తయారీదారు అల్ట్రావయోలెట్ తన రిటైల్ నెట్‌వర్క్‌ను హైదరాబాద్‌కు విస్తరించింది. కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన యువి స్పేస్ స్టేషన్‌ను గురువారం ఆ సంస్థ కో-ఫౌండర్, సిఇఒ నారాయణ్ సుబ్రమణ్యియన్ లాంచనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నారాయణ్ మీడియాతో మాట్లాడుతూ.. తమ సంస్థ ఐదు నగరాల్లో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. 2024 మార్చి ముగింపు నాటికి మరో ఐదు స్టోర్లను ఏర్పాటు చేయడం ద్వారా 10 అవుట్‌లెట్‌లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎఫ్77 మాచ్2లో 7.1కిలోవాట్ బ్యాటరీ వేరియంట్ ధరను రూ.2.99 లక్షలుగా, 10.3 కిలోవాట్ ధరను రూ.3.99 లక్షలుగా నిర్ణయించామన్నారు. ఇది ఒక్క సారి ఛార్జింగ్‌తో 333 కిలోమీటర్లు ప్రయాణించగలదన్నారు, బెంగళూరులోని తమ ఆర్అండ్‌డి, తయారీ కేంద్రానికి రూ.400 కోట్ల పెట్టుబడులు పెట్టామన్నారు. ఇది గంటకు 155 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదన్నారు.

స్వేర్ పోర్ట్ షిప్‌యార్డ్ విలీనానికి హెచ్‌ఎంపిఎల్ బోర్డు ఆమోదం

న్యూఢిల్లీ : కోల్‌కత్తా కేంద్రంగా ఉన్న స్వేర్ పోర్ట్ షిప్‌యార్డ్ ప్రయివేటు లిమిటెడ్ విలీనానికి హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (హెచ్‌ఎంపిఎల్) బోర్డు సూత్రప్రాయ ఆమోదం తెలిపిందని ఆ సంస్థ వెల్లడించింది. వాటాదారులందరి మంచి ప్రయోజనాల కోసం తీసుకున్న ఈ నిర్ణయానికి వాటాదారులు, రుణదాతలు, స్టాక్ ఎక్స్చేంజ్, ఎన్‌సిఎల్‌టి, సెబీ ఇతర చట్టబద్ధమైన రెగ్యులేటరీల ఆమోదానికి లోబడి ఈ ప్రక్రియ జరగనుందని ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ కాంట్రాక్టు సేవల్లోని హెచ్‌ఎంపిఎల్ తెలిపింది.

పోలీసులు నిష్పక్షపాతంగా పని చేయాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోలీసులు నిష్పక్షపాతంగా పని చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ లో జగదీష్ రెడ్డి, తదితరులు డీజీపిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులపై జరుగుతున్న దాడుల్లో కింది స్థాయి పోలీసుల పాత్ర ఉంటున్నదని వారు ఆరోపించారు. ఖమ్మంలో పరామర్శకు వెళ్లిన వారిపై, సిద్దిపేట హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై, కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడుల్లో కింది స్థాయి పోలీసుల పాత్ర ఉందని తెలిపారు. పోలీసులు గౌరవాన్ని కాపాడుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి వ్యవహారం సీఎం స్థాయికి తగ్గట్టు లేదని విమర్శించారు.

మాతా, శిశు మరణాలపై నిజనిర్ధారణ కమిటీ : కేటీఆర్

గాంధీ ఆస్పత్రిలో మాతా, శిశు మరణాలపై తమ పార్టీ తరపున నిజనిర్ధారణ కమిటీ వేస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మరణాలపై ప్రభుత్వం అమానవీయంగా స్పందిస్తున్నదనీ, సమస్యను పరిష్కరించకపోగా, ప్రతిపక్షాలపై బురదజల్లే కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు.

నేత కార్మికుల జీవితాల్లో మార్పులు తెచ్చాం

- కెవిఐసి ఛైర్మన్ వెల్లడి

హైదరాబాద్ : తమ హయంలో నేత కార్మికులు, స్పిన్నర్లకు రెండు సార్లు వేతనాలు పెంచామని కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఖాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్ ఛైర్మన్ మనోజ్ కుమార్ తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 3.0 వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్పిన్నర్ల వేతనాన్ని 25 శాతం, చేనేత కార్మికుల వేతనాలను 7 శాతం చొప్పున పెంచుతున్నట్లు తెలిపారు. గాంధీ జయంతి అక్టోబర్ 2 నుంచి ఇవి అమల్లోకి వస్తాయన్నారు. పిఎంఇజిపి కింద 3911 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.101 కోట్ల మార్జిన్ మనీ సబ్సీడీని జమ చేయనున్నామన్నారు. దేశ వ్యాప్తంగా 3,000 నమోదిత ఖాదీ సంస్థలున్నాయని.. వాటిలో 4.98 లక్షల మంది పని చేస్తున్నారన్నారు.

జానీమాస్టర్‌ను కఠినంగా శిక్షించాలి : ఎస్వీ.రమ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర శ్రామిక మహిళా సమన్వయ కమిటీ(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కన్వీనర్ ఎస్వీ.రమ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని సూచించారు. బాధిత యువతికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

ఎంఎస్ఎంఈ-2024 పాలసీలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఎంఎస్ఎంఈ-2024 పాలసీలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.గురువారం ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని గుర్తు చేశారు. తెలంగాణ ఎంఎస్ఎంఈ-2024 పాలసీలో వికలాంగులకు ఎలాంటి రిజర్వేషన్ కల్పించలేదని తెలిపారు. ఎస్సీలకు 14.94 శాతం, ఎస్టీలకు 8.75 శాతం, ఓబీసీలకు 27.69 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని పాలసీలో ప్రకటించారని పేర్కొన్నారు. కానీ వికలాంగులకు ఇవ్వాల్సిన ఐదు శాతం రిజర్వేషన్‌ను పాలసీలో ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. 43.02 లక్షల మంది ఉన్న వికలాంగుల అభివృద్ధి గురించి పట్టకపోవటం శోచనీయమని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటులో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేయాల్సిన ప్రభుత్వమే ఉల్లంగిచటమేంటని ప్రశ్నించారు. వికలాంగులలో నైపునాభివృద్ధి కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయం చేసే వారికే రైతు బంధు

- పంట పండించే వారికే చేయూత
- ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొన్న మంత్రి తుమ్మల
- కేంద్ర మంత్రులతో భేటీ
- గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, నూతన కోకనట్ బోర్డు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు విజ్ఞప్తి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇవ్వడం తమ ప్రభుత్వం నిర్ణయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. పంట ఎవరైతే పండిస్తారో వారికే చేయూత ఇవ్వడమే సరైన నిర్ణయమని స్పష్టం చేశారు. రైతు క్షేమం కోసమే తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ విషయంలో కౌలు రైతు, భూమి యజమాని చర్చించుకొని ఎవరు రైతుబంధు తీసుకోవాలో వారే నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఏపీలో ఉన్నట్టు కౌలు రైతు ఒప్పందాలు తెలంగాణలో లేవని గుర్తు చేశారు. తెలంగాణ, ఏపీలో భూ చట్టాలు వేరని గుర్తు చేశారు. గురువారం నాడిక్కడ ప్రగతి మైదాన్‌లోని భారత మండపంలో నిర్వహించిన ప్రపంచ ఆహార సదస్సులో రాష్ట్రం తరపున మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ ఛైర్మెన్ యూసుఫ్ అలీ, మోనిన్ ఇండియా ఎండి జెర్మైన్ అరౌద్, బిఎల్ ఆగ్రో ఎండి నవనీత్ రవికర్‌లతో పాటు పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అందులో భాగంగా తెలంగాణలో ఉన్న అవకాశాలను వివరించి, ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రానికి రావాలని ఆహ్వానించారు. తరువాత భారత్ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌ను సందర్శించి రాష్ట్రానికి చెందిన పలు స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం కేవలం 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేసిందని, తమ ప్రభుత్వం 42 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని వెల్లడించారు. ఒకేసారి రూ.18 వేల కోట్ల ఇచ్చి రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పంట నష్టంతో రైతులు ఇబ్బందులు పడకుండా ప్రీమియం ప్రభుత్వమే కట్టి ఇన్సూరెన్స్ చెల్లిస్తుందని చెప్పారు. ప్రతిపంట, ప్రతిరైతుకు బీమా వర్తించేలా రూ.3 వేల కోట్లతో ఇన్సూరెన్స్ చేయనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పారిశ్రామిక విధానం గురించి వివరించి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి : కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

వివిధ రంగాల్లో తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం నాడిక్కడ కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శివరాజ్ సింగ్ చౌహాన్, చిరాగ్ పాశ్వాన్‌లతో సమావేశం అయ్యారు. తొలుత కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడును ఆయన కార్యాలయంలో కలిసి, భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాలో నూతన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. తెలంగాణలో నూతన కోకోనట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయిల్ పామ్ మీద 28 శాతం దిగుమతి సుంకం విధించి, దేశీయంగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయిల్ పామ్ మీద దిగుమతి సుంకం విధిస్తేనే ఆ పంట సాగు చేసే రైతులకు ప్రయోజనం ఉంటుందని మంత్రికి వివరించారు. దిగుమతులను తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహిస్తే పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం తగ్గించవచ్చని అన్నారు. ఆ కోవలోనే ఆయిల్ పామ్‌కు కేంద్రం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేటలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా వరదల గురించి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా చర్చించారు. జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రి కళ్లారా చూసిన నేపథ్యంలో తగిన మొత్తంలో కేంద్రం నుంచి సహాయం అందజేయాలని కోరారు. ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టంపై నివేదిక రాగానే త్వరగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి

తెలంగాణలో ఎక్కువగా పండే పంటలకు రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కేంద్రాన్ని కోరారు. ఇందులో భాగంగా కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం లీలా ప్యాలస్ హెూటల్లో డెలాయిట్ ఇండియా నిర్వహించిన గ్రోత్ విత్ ఇంపాక్ట్ - గవర్నమెంట్ సమ్మిట్ లో పాల్గొని లీడర్స్ టాక్ సెషన్‌లో భాగంగా "వికసిత్ తెలంగాణ" అంశంపై ప్రసంగించారు.

నియోజక వర్గానికో ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్

ఆరు గ్యారెంటీల అమలుకు వెనకడుగు వేయం..

- నెలాఖరులో తెల్లరేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ స్మార్టు కార్డుల పంపిణీ
- రాష్ట్రంలో 53 శాతం గ్రామాలకు 'భగీరథ' మంచినీటి సరఫరా లేదు
- వర్షాకాలంలోపే ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం
- పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ఎలగబెట్టిందేమీ లేదు
- ప్రమాణాలతో కూడిన విద్యా వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రులు పొంగులేటి, రాజనర్సింహా, సురేఖ
- నర్సంపేటలో వైద్య కళాశాల ప్రారంభోత్సవం



నవతెలంగాణ-నర్సంపేట

ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నెలకొల్పేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయడంలో వెనుకడుగు వేయబోమని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాజనర్సింహ స్పష్టం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జీర్ణించుకోలేకే రాద్ధాంతం చేస్తూ.. గుడ్డ కాల్చి మీదేసే ప్రయత్నం తప్పా మరోటి లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేటలో ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆస్పత్రిని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రెవెన్యూ, గృహ, పౌరసమాచార శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రమాణాలతో కూడిన విద్యా వైద్యం అందించాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంతో రూ.657 కోట్లతో పాఠశాలలను పునర్వ్యవస్థీక రిస్తున్నట్టు చెప్పారు. 119 నియోజకవర్గాల్లో ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌ను 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.100 కోట్ల నుంచి రూ.110 కోట్లతో నిర్మించబోతున్నట్టు చెప్పారు. మిషన్ భగీరథపై ఇటీవల ప్రభుత్వం సర్వే చేయించగా ఇంకా 53 శాతం గ్రామాలకు నీరు సరఫరా కావడంలేదని తేటతెల్లమైం దన్నారు. రుణమాఫీ పథకాన్ని అమలుచేసి తమ చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకున్నామని, సాంకేతిక కారణాలతో మాఫీ కాని వారికీ త్వరలో పూర్తి స్థాయిలో చేస్తామని తెలిపారు. ఈ నెలాఖరులో తెల్లరేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ స్మార్టు కార్డులను పంపిణీ చేస్తామన్నారు. వర్షాకాలంలోపే నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభం చేయబోతున్నట్టు తెలిపారు. ఇటీవల వరదలతో ముంపునకు గురైన ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి, తాము పర్యటించి 48 గంటల్లోనే ఆదుకున్నామని తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అండగా ఉంటామని, భవిష్యత్‌లో నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని హామీనిచ్చారు.

కలలను సంపూర్ణంగా విస్మరించి, మోసం చేశారు: మంత్రి రాజనర్సింహ

ప్రత్యేక రాష్ట్రంలో తమ రాతలు మారుతాయని, తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఆశించి పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో ప్రజల కలలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంపూర్ణంగా విస్మరించి.. మోసం చేసిందని మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. ఈ ఏడాది వైద్య కళాశాలలో కొత్తగా 400 సీట్లు పెంచిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నర్సంపేటలో 50 ఎంబీబీఎస్ సీట్లతో తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. నర్సంపేట, ములుగుకు రూ.181 కోట్ల నిధులతో వైద్య కళాశాలతో పాటు 60 సీట్లతో నర్సింగ్, 30 సీట్లతో పారా మెడికల్ కళాశాలను మంజూరు చేశామన్నారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పేద ప్రజలకు వైద్యం దూరం చేయాలనే దురుద్దేశంతో వరంగల్ నగరంలోని సెంట్రల్ జైల్ స్థానంలో ఆస్పత్రిని నిర్మించిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మహిళా సాధికారతకు పాటుపడు తున్నదన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్ రెడ్డి, కలెక్టర్ సత్య శారద, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గుంటి రజనీ, డీఎంఈ వాణి, తదితర కార్పొరేషన్ ఛైర్మెన్లు, అధికారులు పాల్గొన్నారు.

24 నుంచి బీ ఫార్మసీ, ఫార్మా-డీ ప్రవేశాల కౌన్సెలింగ్

- 25 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి బీ ఫార్మసీ, ఫార్మా-డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎప్‌సెట్ ఎంపీసీ విద్యార్థులకు ఈనెల 24 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన గురువారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఇప్పటికే ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఈనెల 24,25 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. 25న ఆప్షన్లను ఫ్రీజింగ్ చేస్తామని వివరించారు. ఈనెల 27న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. 27, 28 తేదీల్లో ట్యూషన్ ఫీజు చెల్లించడంతోపాటు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈనెల 28, 29 తేదీల్లో కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. 30న విద్యార్థుల చేరిన వివరాలను కాలేజీలు అప్‌డేట్ చేయాలని కోరారు. ఇతర వివరాల కోసం https://tseapcetb.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన అభ్యర్థులు ఈ కౌన్సెలింగ్ ద్వారా బీ ఫార్మసీ, ఫార్మా-డీ ప్రవేశాలు పొందేందుకు అనర్హులని స్పష్టం చేశారు. ఒకే విడత కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు చేపడతామని వివరించారు.

కేసీఆర్ విధానాల వల్లే అభివృద్ధి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరించిన విధానాల వల్లే అన్ని రంగాల్లో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ దేశాన్ని తలదన్నేలా రూ. మూడు లక్షలకు పైగా తలసరి ఆదాయం పెరిగిందంటే అందుకు కారణం తమ సర్కార్ తీసుకున్న ఆర్థిక విధానాలేనని చెప్పారు. అడ్డగోలు హమీలిచ్చి గద్దెనెక్కిన తర్వాత, వాటిని అమలు చేయలేక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిందించడం మానుకోవాలని హితవు పలికారు. పది నెలల్లో ఒక్క పాలసీ తీసుకురాక పోగా, తాము నిర్మించిన వాటిని విధ్వంసం చేయటమే పాలసీగా పెట్టుకున్నారని విమర్శించారు. రుణమాఫీ కోసం రోడ్డెక్కిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాపై నేడు జరగనున్న క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేయాలని కోరారు.

బాసర ఆలయ ప్రతిష్ట పెంచుతాం

- అవసరమైన నిధుల మంజూరుకు అంగీకారం
- దసరా నవరాత్రి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం హైదరాబాద్ సచివాలయంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, బాసర దేవాలయ ఈవో విజయ రామారావు, వేములవాడ దేవాలయ ఈవో వినోద్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాసర జ్ఞాన సరస్వతి ఆలయ దసరా నవరాత్రి వేడుకల పోస్టర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చించామని చెప్పారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు అంగీకరించామని అన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఆలయ విస్తరణ పనులతో పాటు భక్తులకు సౌకర్యాలు మెరుగుపరిచేలా పనులను వేగవంతం చేయాలని కోరారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా, ఆలయ ప్రతిష్ట పెంచేలా అభివృద్ధి చేయాలన్నారు. ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఆలయంలో ప్రయివేట్ వ్యాపార ప్రకటనలు, బోర్డులపై నిషేధం విధించాలని ఆదేశించారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎస్‌డబ్ల్యుయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టీజీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుయూ(ఐఎన్‌టీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి, సంయుక్త ప్రధాన కార్యదర్శి డి.గోపాల్ కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డితో కలిసి వారు కలిశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. బాండ్ల డబ్బులను మిగిలిపోయిన కార్మికులకు చెల్లించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, ఆర్టీసీ యూనియన్ల పునరుద్ధరణను వెంటనే పూర్తిచేయాలని విన్నవించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని సచివాలయంలో కలిశారు. ఆయనకు కూడా వినతిపత్రం అందజేశారు. బాండ్ల సమస్య పరిష్కారానికి కృషిచేస్తామనీ, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, యూనియన్ల పునరుద్ధరణ అంశాలను సీఎంతో మాట్లాడి పరిష్కరించేందుకు సహకరిస్తామని మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హామీనిచ్చారని రాజిరెడ్డి తెలిపారు.

సీఎంకు స్పెయిన్ రాయబారి అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం పట్ల స్పెయిన్ రాయబారి జువాన్ ఆంటోనియో మార్చ్ పుజోల్ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం ఆయన ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పెయిన్‌ను సందర్శించాలని సీఎంను ఆహ్వానించారు.

బస్‌భవన్‌లో ఉద్యోగుల డిమాండ్స్ డే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఉద్యోగులు గురువారం డిమాండ్స్ డేను పాటించారు. సెప్టెంబర్ 12న ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయం మేరకు డిమాండ్స్‌తో కూడిన బ్యాడ్జెస్‌ను ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు, రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి గౌడ్, ఎం.ఎన్.రావు తదితరులు బ్యాడ్జెస్‌ను పెట్టి సమస్యలను కార్మికులకు వివరించారు. ఆర్టీసీకి రావాల్సిన నెలకు రూ.430 కోట్లు రీయింబర్స్ చేయాలనీ, పల్లె వెలుగు ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు రూట్ సర్వే చేసి రన్నింగ్ టైం ఇవ్వాలనీ, అన్ని ఖాళీలు రెగ్యులర్ ప్రాతిపదిక నియామకాలు చేయాలనీ, టిమ్స్‌లో అవసరమైన మార్పులు చేయాలనీ, మహాలక్ష్మి నేపథ్యంలో అయిన కేసులను సానుభూతితో ఎత్తివేయాలనీ, కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి ఎన్నికలు జరపాలనీ, సీసీఎస్ డెలిగేట్స్ కోసం ఎన్నికలు జరపడానికి అనుమతించాలని వారు డిమాండ్ చేశారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థుల అరెస్ట్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

చదువును వదిలేసి.. డ్రగ్స్ సేవించడంతోపాటు డబ్బుల కోసం ఇతరులకు అమ్ముతున్న ముగ్గురు విద్యార్థులను హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరేటి చరణ్ తేజ్ చెన్నయ్‌లోని ఎస్ఆర్ఎం కాలేజీలో బీటెక్ నాలుగో సంవత్సరం, కౌశిక్ మియాపూర్‌లో బీఫార్మసీ చదువుతున్నాడు. సయ్యద్ అట్నాన్ సర్ఫరాజ్ మియాపూర్‌లోని ఇక్ఫాయ్ యూనివర్సిటీలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. వీరు ముగ్గురూ స్నేహితులు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారు.. చెన్నయ్ నుంచి వాటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి కావలసిన వారికి సరఫరా చేసేవారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ ఎక్సైజ్ పోలీస్ అధికారులు ముగ్గురిపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్‌లోని మాదాపూర్ రోడ్ నెంబర్ 37లో దస్పల్లా హెూటల్ వద్ద వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.70 వేల విలువ గల 30 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఫైన్ ఆర్ట్స్ వర్సిటీకి భూకేటాయింపు ఆలోచనను రమించుకోవాలి

- అంబేద్కర్ వర్సిటీ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ) ప్రాంగణంలో పదెకరాల స్థలాన్ని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ)కి కేటాయించాలన్న ఆలోచనను విరమించుకోవాలని అంబేద్కర్ వర్సిటీ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. దేశంలోనే మొట్టమెదటి అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయమని అన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అందిస్తోందన్నారు. విద్యార్థుల సంఖ్య ప్రతిఏటా పెరుగుతూనే ఉందని చెప్పారు. ఇప్పటికే విశ్వవిద్యాలయంలో ఉన్న భవనాలు ఇతర వసతులు సరిపోకపోవడంతో అటు విద్యార్థులు, ఇటు ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల అవసరాల కోసం భవనాలను నిర్మించాల్సిన అవసరముందని చెప్పారు. గుట్టలు, రాళ్లతో నిండిన ఈ ప్రాంగణంలో ఒక్క ఎకరం స్థలం కూడా నిర్మాణాలకు అనువుగా లేదన్నారు. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విశ్వవిద్యాలయ స్థలాలను ఇతరులకు కేటాయిస్తే భవిష్యత్తులో తమ వర్సిటీ అభివృద్ధికీ, విస్తరణకు అవకాశం ఉండబోదని స్పష్టం చేశారు. జేఎన్ఏఎఫ్ఏయూకు భూమిని కేటాయించాలన్న ఆలోచనను విరమించుకోకపోతే తీవ్రమైన ఉద్యమం ప్రారంభిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలంటూ అంబేద్కర్ వర్సిటీ ఇంచార్జ్ రిజిస్ట్రార్ ఇ సుధారానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అన్ని ఉద్యోగ సంఘాల నాయకులూ పల్లవి కాబ్డే, పుష్పా చక్రపాణి, మాధురి, చంద్రకళ, పి వెంకట రమణ, భోజు శ్రీనివాస్, బానోత్ ధర్మ, వెంకటేశ్వర్లు, ఎల్వీకే రెడ్డి, కృష్ణా రెడ్డి, ఎస్‌సి వేణుగోపాల్, నారాయణ రావు, జి మహేశ్వర్ గౌడ్, ఎండి హబీబుద్దీన్, కాంతం ప్రేమ్ కుమార్, యాకేష్ దైద, రజనీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నెలజీతం విరాళం

- సీఎం రేవంత్‌కు చెక్కు అందించిన ఎమ్మెల్యే కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరద బాధితుల సహాయార్థం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నెలజీతం విరాళంగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఆయన కలిసి నెలజీతానికి సంబంధించిన చెక్కును అందజేశారు.